ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
16
శుక్రవారం 5 జనవరి 2018



నమో నీలకంఠాయ!



అశేష భక్తజనం నడుమ వైభవంగా రథోత్సవం

చేనేత పురి ఎమ్మిగనూరు శివనామస్మరణతో మారుమోగింది. జాతర మూడో రోజు గురువారం వేలాది మంది భక్తుల నడుమ నీలకంఠేశ్వరుడి రథోత్సవం కమనీయంగా సాగింది. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. 'హరోం హర.. శంభో శంకర.. నీలకంఠాయ' అంటూ వేలాది మంది భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎంపీ బుట్టా రేణుక తదితరులు నీలకంఠేశ్వరుడికి పూజలు చేశారు.

16

← ఎమ్మిగనూరు తేరుబజారులో నీలకంఠేశ్వరుడి రథోత్సవం

శుభ్రత మరిచారు



9 చిప్పగిరి మండలం నేమకల్లులో శుభ్రం చేయని మినీ ట్యాంక్.. పరిసరాల్లో అపరిశుభ్రత

క్లోరినేషన్‌ను విస్మరించిన యంత్రాంగం.. ప్రతి 15 రోజులకోసారి శుభ్రత ఒట్టిమాటే

పథకాల నిర్వహణపై కొరవడిన పర్యవేక్షణ.. కలుషిత నీటితో వ్యాధుల ముప్పు

ప్రతి పదిహేను రోజులకోసారి పంచాయతీల్లో మంచినీటి ట్యాంకులను విధిగా శుభ్రం చేయాలి. క్లోరినేషన్, క్లోరోస్కోప్ కిట్లకు ఏటా రూ.కోట్లు వెచ్చిస్తున్నాం. శుభ్రం చేయకపోతే 1100కు ఫోన్ చేస్తే వెంటనే సమస్య పరిష్కరిస్తాం. అప్పటికీ స్పందించకపోతే సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం.

గత వారం జరిగిన గ్రామీణ నీటి సరఫరా విభాగం సమీక్షలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి లోకేష్

జిల్లాలోని 963 గ్రామపంచాయతీల పరిధిలోని మంచినీటి పథకాల నిర్వహణ గాలికొదిలేశారు. ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాల్సి ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. క్లోరిన్‌తో పాటు పారామెడికల్ సిబ్బందికి క్లోరోస్కోప్ కిట్లు కూడా ఇచ్చినా వాటిని ఎక్కడా వినియోగించినట్లు లేదు. ట్యాంకులను శుభ్రం చేయకపోవంతో లోపల నాచు వంటి పదార్థం పట్టి బ్యాక్టీరియా వృద్ధి చెందుతోంది. ఆ నీరు తాగిన ప్రజలు వ్యాధులబారిన పడుతున్నారు. అధికారులు మాత్రం ప్రకటనలకే పరిమితం అవుతున్నారు.



సీఎం పర్యటన ఐదు గంటలు

7 7న చంద్రబాబు రాక


'సిద్ధాపురం' ప్రారంభం



11న నారా లోకేష్ పర్యటన!

14 జన్మభూమికి హాజరు కానున్న మంత్రి

కథనం 3లో..



వారు చెబితేనే..!

పోలీసుల విధుల్లో నాయకుల జోక్యం.. వారి కనుసన్నల్లోనే కేసుల నమోదు!

పోలీసుస్టేషన్‌కు బాధితులు వెళ్తే.. ఆ సమాచారం వెంటనే నాయకులకు తెలుస్తుంది. వారు చెబితేనే కేసులు నమోదవుతాయి. బాధితులు గగ్గోలు పెట్టినా పట్టించుకునే వారుండరు. ఉన్నతాధికారులను ఆశ్రయించినా ఫలితం ఉండదు. నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలోని కొన్ని పోలీసుస్టేషన్లలో జరుగుతున్న తంతు ఇది. నాయకుల జోక్యంతో కొందరు పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సివిల్ పంచాయితీలు చేస్తూ.. బాధితులకు అన్యాయం చేస్తూ జేబులు నింపుకుంటున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పట్టపగలే అసాంఘిక శక్తులు పేట్రేగిపోతున్నాయి.



సేంద్రియ విజయం

- పూలు, పండ్ల మొక్కల సాగులో మేటి
- మంచి దిగుబడులు సాధిస్తున్న గౌరీశంకర్

ఆదోని, జనవరి,4: ఇష్టంతో చేసే పని ఏదైనా కష్టం అనిపించదు. చాలా మంది చెప్పే ఈ మాటలు గౌరీశంకర్‌ను చూస్తే నిజమే అనిపిస్తుంది. ఈయనకు మొక్కలంటే ఇష్టం. అదికూడా పూలు, పండ్ల మొక్కలంటే మహా ఇష్టం. వాటిమీద ఉన్న ఆ ఇష్టమే ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టింది. జిల్లా స్థాయిలో ఉత్తమ రైతు అవార్డును తెచ్చిపెట్టింది. ఆస్పరి మండలంలోని కారుమంచి గ్రామానికి చెందిన గౌరీ శంకర్ వృత్తిరీత్యా గ్రామ సేవకుడు. అయినా కుటుంబ వారసత్వంగా వచ్చిన సేద్యాన్ని వదులుకోలేదు. పూలు, పండ్ల మొక్కలను సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నాడు. ఉద్యానవన శాఖ సహకారంతో ఎనిమిదేళ్లుగా మూడెకరాలలో వివిధ రకాల పూల మొక్కలు, ఆరె కరాలలో గ్రీన్ యాపిల్ (యాపిల్ బేర్) పండ్ల తోటను సాగు చేస్తున్నాడు. సేంద్రియ ఎరువుల వాడకంతో నాణ్యమైన దిగుబడులు సాధిస్తున్నాడు.

పాలేకర్ స్ఫూర్తిగా..

ప్రకృతి వ్యవసాయంలో సుభాష్ పాలేకర్ తనకు స్ఫూర్తి అని అంటున్నారు. నైట్రోజన్, పాస్పరస్, పొటాషియం సహజ సిద్ధంగా లభించే సేంద్రియ ఎరువులను తానే తయారు చేసుకొని వినియోగిస్తున్నాడు. వేప, ఆవుపేడ, ఆవుమూత్రం, సీతాఫలం, ఉమ్మెత్త, వావిలి, పలవరేని ఆకులు, పుట్టమన్ను, ఒట్టి మిరప, ఉల్లిపాయలు, ఇసుక తదితర విశ్రమాలతో ఎరువులు, పిచికారి మందులు సొంతంగా తయారు చేసుకుంటున్నాడు. 12 రకాల వెరైటీ పూల మొక్కలను సాగు చేస్తున్నాడు. పేపర్ వైట్, పేపర్ ఎల్లో, సుగంధ వైట్, సుగంధ ఎల్లో, మేరీగోల్డ్, సెంట్ ఎల్లో, స్టార్, సరస్వతి, రెడ్, పెద్ద రెడ్, చిన్న రెడ్, రాజా, వైలెట్ తదితర రకాల పూల సాగులో ఆదర్శంగా నిలుస్తున్నాడు. మరోవైపు మొక్కల పెంపకం కోసం నర్సరీ కూడా ఏర్పాటు చేసుకున్నాడు. అంటు మొక్కలను ఇతర రైతులకు విక్రయిస్తున్నాడు. వర్షాకాలం ప్రారంభంలో జూన్, జూలై నెలల్లో వీటిని ఎక్కువగా విక్రయిస్తుంటాడు.


వాయిలెట్ పూల రకం


పేపర్ వైట్ పూల రకం


దిగుబడిని చూపిస్తున్న రైతు

గ్రీన్ యాపిల్‌తో లాభాల బాట..

నీటి వనరులు లేని థాయిలాండ్ వంటి దేశాలలో పండే గ్రీన్ యాపిల్‌పైన గౌరీ శంకర్ దృష్టి పెట్టాడు. ఎన్నో ఔషధ గుణాలు ఉన్న గ్రీన్ యాపిల్‌ను ఆరెకరాల్లో సాగు చేశాడు. పూర్తిగా సేంద్రియ ఎరువులతో మంచి దిగుబడులు సాధిస్తున్నాడు. గ్రీన్ యాపిల్ మొక్క నాటిన ఏడాదికే పంట దిగుబడులు ప్రారంభమవుతున్నాయి. దీంతో ఇతర రైతులూ ఆ పంటవైపు ఆకర్షితులవుతున్నారు. ఒక్కో మొక్క 5 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తున్నాయని రైతులు గౌరీశంకర్, నరసింహులు, తిరుమలనాయుడు పేర్కొంటున్నారు. కిలో రూ.15 చొప్పున మార్కెట్‌లో ధర పలుకుతోంది.

గిట్టుబాటు ధర కావాలి..



మొదట్లో మార్కెట్లో బాగా డిమాండ్ ఉండేది. రానురాను ఎక్కువ ప్రాంతాల్లో గ్రీన్ యాపిల్ పండించడం, వెరైటీలు పెరగడంతో ధర తగ్గుతూ వస్తోంది. పూల వెరైటీలు కిలో రూ.40, గ్రీన్ యాపిల్ కిలో రూ.15 చొప్పున ఎమ్మిగనూరు, ఆదోని మార్కెట్లో వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. వినియోగదారులు అలవాటు పడేంతవరకు ధరలు అంతే అని వ్యాపారులు అంటున్నారు. సేంద్రీయ ఎరువులతో పండిన పంటలు ఆరోగ్యకరం. వీటికి గిట్టుబాటు ధర కల్పించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

-గౌరీ శంకర్, రైతు, కారుమంచి



ఆదాయం అభివృద్ధి

- గొర్రెల పెంపకం శ్రేయస్కరం
- నాణ్యమైన రకాలు ఎంచుకోవాలి
- వైద్యుల సూచనలు పాటించాలి
- రాష్ట్రంలో జిల్లాది మూడో స్థానం

కర్నూలు(అగ్రికల్చర్) జనవరి,4: రైతులు వ్యవసాయంతోపాటు అనుబంధ రంగాలను ఎంచుకుంటేనే ఆర్థికంగా గట్టెక్కగలుగుతారు. సేద్యంలో ఒడిదుడుకులు ఎదురైనా.. అనుబంధ రంగాలు ఆదుకుంటాయి. వీటిలో గొర్రెల పెంపకం శ్రేయస్కరమని జిల్లా గొర్రెల సంరక్షణాధికారి చంద్రశేఖర్ పేర్కొంటున్నారు. నాణ్యమైన గొర్రెల పెంపకం చేపడితే లాభాలు ఖచ్చితంగా వస్తాయని చెబుతున్నారు.

రాష్ట్రంలో మూడో స్థానం..

జిల్లాలో 15 లక్షల గొర్రెలు, 5.06 లక్షల మేకలు ఉన్నాయి. మొత్తం 420 సంఘాలకు చెందిన 25 వేల కుటుంబాలు గొర్రెలు, మేకల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నాయి. శుభ కార్యాలు జరిగినపుడు నల్లటి గొర్రెల ఉన్నితో తయారు చేసిన గొంగళిని ఇంట్లో నేలపై పరిచి వేడుకను ప్రారంభించడం సంప్రదాయం. ఈ కంబళ్లను డెక్కని జాతి గొర్రెల నుంచి తయారు చేస్తారు. జిల్లాలో రెండు దశాబ్దాల కిందట ఈ జాతి గొర్రెల పెంపకం ఎక్కువగా సాగేది. ఈ గొర్రెల నుంచి తీసిన ఉన్నితో కంబళ్లను తయారు చేసేందుకు 1995లో కల్లూరు మండలం పర్ల గ్రామంలో రూ.2.7 కోట్లతో కంబళ్ల తయారీ కేంద్రం, శిక్షణా కేంద్రం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఇది మూతపడింది. కంబళ్లకు గిరాకీ తగ్గడమే దానికి కారణమని అధికారులు చెబుతున్నారు. ఎన్ని ఒడుదుడుకులు ఎదురైనా జిల్లా రైతులు వ్యవసాయంతో పాటు గొర్రెలు, మేకల పెంపకాన్ని కొనసాగిస్తున్నారు.

కనుమరుగైన బళ్ళారి జాతి



నలుపు రంగులో ఉండే బళ్లారి జాతి గొర్రెలు కర్నూలు, అనం తపురం జిల్లాలు, కర్ణాటక రాష్ట్రంలో ఎక్కువగా ఉండేవి. ప్రస్తుతం ఈ జాతి గొర్రెలు కనుమరుగయ్యాయి. జిల్లాలో నెల్లూరు జాతికి చెందిన నెల్లూరు బ్రౌన్, నెల్లూరు జుడిపి, నెల్లూరు పల్లాజాతి గొర్రెలను రైతులు ఎక్కువగా పెంచుతున్నారు. ఈ జాతులు మాంసోత్పత్తికి ప్రసిద్ధి. పొట్టేళ్లు సగటున 50 కిలోలు, గొర్రెలు 46 కిలోల బరువు ఉంటాయి. దేశంలోని అన్ని జాతుల గొర్రెల కన్నా ఇవి పరిమాణంలో పెద్దవి.

పునరుత్పత్తి లాభదాయకం..

దేశవాలీ డెక్కని, బళ్లారి జాతులను రాంబోలెట్ గొర్రెలతో సంకరపర్చడం ద్వారా అత్యధిక మాంసం, ఉన్ని అందించే విలువైన జాతిని ఉత్పత్తి చేయొచ్చు. పునరుత్పత్తిలో ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.

- సంకరానికి ఎంపిక చేసుకున్న పొట్టేలు, గొర్రెలు ఉత్తమ జాతికి చెందినవై ఉండాలి.
- వాటి శరీర నిర్మాణం, జాతి లక్షణాలు అత్యంత గుణాత్మకంగా ఉండాలి.
- ఎంపిక చేసుకున్న గొర్రె త్వరగా ఎదిగి ఎదకు వచ్చేలా ఉండాలి.
- మంచి సంతాన లక్షణాలు ఉండాలి.
- ఎంపిక చేసుకున్న పొట్టేళ్ల ఉత్తమ జాతి లక్షణాలు కలిగి ఉండాలి. ఇవి విశాలమైన చాతి భాగం, బలమైన కాళ్లు కలిగి చురుగ్గా ఉండాలి.
- ఎటువంటి వ్యాధులూ ఉండరాదు.
- పొట్టేలు వృషణాలు బయటవైపుకు కనిపిస్తూ మృదువుగా ఉండాలి.
- బ్రీడింగ్ కోసం వదిలినప్పుడు అవి నీరసంగా ఉండరాదు.

గొర్రెల్లో సంతానోత్పత్తి



- సాధారణంగా గొర్రెలు 9-13 మాసాల్లో ఎదకు వస్తాయి. సరిపడినంత శరీర బరువు వచ్చేదాకా గొర్రెలను సంకర పరచరాదు.
- పొట్టేలు నుంచి కృత్రిమ పద్ధతుల్లో వీర్యం సేకరించి సంకరం చేయవచ్చు. లేదా ఎంపిక చేసిన పొట్టేలును గొర్రెల మందలో వదలిపెట్టాలి.
- 30-40 గొర్రెల మందలో ఒక పొట్టేలును వదలాలి.
- గొర్రెల్లో గర్భధారణకు 145 నుంచి 150 రోజులు పడుతుంది.
- పిల్లల్ని ఈనిన అనంతరం తొలి ఎద లక్షణాలు కనిపించినప్పుడే దాటించడం(సంకరం చేయించడం) మంచిది.
- గొర్రెలు మార్చి, ఏప్రిల్, జూలై, ఆగస్టు నెలల్లో ఎదకు వస్తాయి.
- రెండేళ్ల కాలంలో మూడు గొర్రె పిల్లల ఉత్పత్తి జరుగుతుంది. రెండింటిని మాత్రమే ఆశించాలి.

గొర్రెపిల్లల సంరక్షణ



- గొర్రెలు ఈనే ప్రదేశం దుమ్మూ, ధూళి, బురద లేకుండా ఉండాలి.
- పిల్లలు పుట్టగానే పొడిగుడ్డతో శుభ్రం చేయాలి.
- బొడ్డును 2, 3 అంగుళాలు వదలి దారంతో గట్టిగా కట్టి బ్లేడుతో కోసి టించర్ అయోడిన్ 5, 6 రోజులు రుద్దాలి.
- పిల్లలు పుట్టిన వెంటనే తల్లి పొదుగును గోరువెచ్చని నీటితో బాగా కడిగి 2, 3 రోజులు జున్ను పాలు తప్పక తాగించాలి. ఈ పాలు రోగ నిరోధక శక్తిని పెంచుతాయి.
- తల్లికి పిల్లల్ని కొన్ని రోజులు దూరంగా ఉంచాలి.
- మగ పిల్లలకు మూడు నెలల వయస్సులో విత్తులు కొడితే ఎదుగుదల బాగా ఉంటుంది. గొర్రెలను విస్తృత విధానం, సెమీ ఇంటెన్సివ్, కొట్టంలోనే ఉంచి మేపాలి.

వ్యాధులు - జాగ్రత్తలు

పీపీఆర్ వ్యాధి, చిటుకు రోగం, కాలిపుండు, గాలికుంటు వ్యాధులు వస్తాయి. వీటిని సకాలంలో గుర్తించి సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు తీసుకెళ్లాలి. పశువైద్యుడి సలహా మేరకు మందులు వాడాలి. పరాన్న జీవులు, బాహ్య పరాన్న జీవులను గుర్తించి వాటి నిర్మూళనకు చర్యలు తీసుకోవాలి. గొర్రెల ఆరోగ్య రక్షణకు డాక్టర్లు రూపొందించిన ఆరోగ్య పంచాంగాన్ని పాటించాలి.

వ్యాధులను ముందే గుర్తించాలి..

గొర్రెలు, మేకల్లో అనారోగ్య సూచనలను పెంపకందారులు ముందుగానే గుర్తించాలి. వెంటనే సమీప పశు వ్యాధి నివారణ కేంద్రాలకు తీసుకెళ్లి వైద్యునికి చూపించి చికిత్స అందించాలి. మేలుజాతి గొర్రెల ఉత్పత్తికి పెంపకందారులు పశువైద్యుల సలహాలు తీసుకోవాలి. ప్రస్తుతం గొర్రెలు, మేకల పోషణకు అవసరమైన పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. వాటిని సద్వినియోగం చేసుకోవాలి.

- ఏడీ చంద్రశేఖర్

వారు చెబితేనే కేసు!

▸ పోలీసుల విధుల్లో నాయకుల జోక్యం ▸ వారి కనుసన్నల్లోనే కేసుల నమోదు! ▸ లబోదిబోమంటున్న బాధితులు

నంద్యాల(నూనెపల్లె), జనవరి 4: నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో పోలీసు విధుల్లో నాయకుల జోక్యం మితిమీరిపోతోంది. కొన్ని పోలీసుస్టేషన్లలో వారు చెప్పిందే వేదంగా తయారైంది. న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించే బాధితులకు చుక్కెదురవుతోంది. చిన్నపాటి సమస్యల పరిష్కారంలో కూడా నాయకులు కల్పించుకుంటున్నారు. పోలీసులు ఒక వర్గానికి న్యాయం చేస్తూ మరో వర్గానికి అన్యాయం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. బాధితులు ప్రశ్నిస్తే బెదిరింపులు, వేధింపులకు గురి చేస్తున్నట్లు సమాచారం. కేసులు నమోదు చేయాలన్నా.. కేసు నుంచి తప్పించాలన్నా నాయకులు జోక్యంతోనే జరిగిపోతున్నాయి. దీంతో కొన్ని పోలీస్‌స్టేషన్లలో సెటిల్‌మెంట్లు, భూ కబ్జా పంచాయితీలు మితిమీరి పోయాయి. కొందరు సీఐలు, ఎస్‌ఐల అండ చూసుకుని కింది స్థాయి సిబ్బంది రెచ్చిపోతున్నారు.



● ఇటీవల ఓ పోలీస్ స్టేషన్‌లో భూ కబ్జా పంచాయితీ, మరో స్టేషన్‌లో ఓ పార్టీ కార్యకర్తపై దాడికి సంబంధించి కేసులు నమోదు చేయకుండా వదిలేశారన్న విమర్శలు ఉన్నాయి.

● ఖాళీగా ఉన్న ఓ వ్యక్తి స్థలాన్ని ఇద్దరు బ్రోకర్లు కబ్జా చేశారు. వారికి ఓ పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ అండదండలు అందిస్తున్నారు. దీంతో బ్రోకర్లు ఆ స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు పుట్టించి అమ్మకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఫిర్యాదు వస్తే నాయకులకు ఫోన్!

పట్టణంలో కొందరు పోలీసుల తీరు విమర్శ లు తావిస్తోంది. రాజకీయ జోక్యంతో ఒక వర్గానికి కొమ్ముకాస్తూ మరో వర్గంపై కక్ష సాధింపునకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొందరు అధికారులు ముందుగానే ఉన్నతాధికారులకు, అధికార పార్టీ నాయకుల దృష్టికి తీసుకెళ్ళడం, పంచాయితీల్లో ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడంతో పాటు భారీగా సొమ్ము నొక్కుతున్నారని తెలిసింది. అలాగే చేయి తడిపితే ఎలాంటి కేసు అయినా సెటిల్ చేస్తారన్న ఆరోపణలున్నాయి. మరో వర్గానికి అన్యాయం జరిగిందని తెలిసినా డబ్బుకు దాసోహం అవుతున్నట్టు తెలుస్తోంది. ఓ మండలంలో భూతగాదా విషయంలో తమపై దాడి జరిగిందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఆవలి పక్షం నాయకుడిని ఆశ్రయించగా.. ఆయన నుంచి పోలీసులకు ఫోన్ వచ్చింది. దీంతో బాధితులపైనే కేసు నమోదు చేశారు.

● పట్టణంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్‌కు తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రాజకీయ అండదండలు ఉన్న వారు హాజరు కావడం లేదు. అయినా పోలీసులు పట్టించుకోవడం లేదు.

● ఓ పోలీసుస్టేషన్ పరిధిలో మూడు నెలల క్రితం పేకాట ఆడుతుండగా 20 మందిని పోలీసులు పట్టుకున్నారు. నాయకుల నుంచి ఫోన్ రాగానే ఆరుగురిని వదిలేశారు. మిగతా వారిపై కేసు నమోదు చేశారు.

కొరవడిన నిఘా

కొందరు పోలీసుల నిర్లక్ష్యంతో నేరగాళ్లకు అడ్డే లేకుండా పోతోంది. రౌడీషీటర్లకు నామమాత్రపు కౌన్సెలింగ్ ఇస్తూ వదిలేస్తున్నారు. పగలు, రాత్రి గస్తీలు మరిచారు. దీంతో పట్టపగలే చోరీలు, దాడులు జరుగుతున్నాయి.

● ఇటీవల జగజ్జననీనగర్‌లో దొంగలు దోపిడీయత్నం చేయడం కలకలం రేపింది.

● జ్ఞానాపురంలో రెండు వారాల క్రితం పట్టపగలే రూ.3 లక్షల నగదు, బంగారు ఆభరణాలు చోరీ జరిగింది.

● మూడు వారాల క్రితం నంద్యాల భూమానగర్‌లో వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు.

● ప్రజలు పగలే ఇల్లు వదిలి వెళ్లాలన్నా, మహిళలు బయట తిరగాలన్నా భయాందోళన చెందుతున్నారు.

సమన్వయ లోపం

సబ్ డివిజన్‌లోని పోలీస్ అధికారుల నడుమ సమన్వయ లోపం కనిపిస్తోంది. డివిజన్ అధికారి నుంచి స్టేషన్ అధికారి వరకు ఒకరికొకరికి సరిపోవటం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల ఓ పోలీస్ స్టేషన్ అధికారి మరో స్టేషన్ పరిధిలోకి వచ్చి గుట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు. తన స్టేషన్‌లోనే ఆ కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. దీంతో తన పరిధిలోకి వచ్చి ఎలా దాడులు చేస్తారని, తనని డమ్మీ చేయడం చేశారని మరో స్టేషన్ అధికారి చిందులేశారు.

ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరి

కిందిస్థాయి పోలీసుల అధికారుల తీరుపై డివిజన్‌స్థాయి అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రాజకీయ నాయకుల ప్రసన్నం చేసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం నంద్యాల సబ్ డివిజన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

కాలువలో పడి రైతు మృతి



కృష్ణగౌడు (ఫైల్)

నందికొట్కూరు రూరల్, జనవరి 4: మండల పరిధిలోని మల్యాల హంద్రీనీవా మొదటి ఎత్తిపోతల వద్ద అప్రోచ్ కాల్వలో కృష్ణగౌడు(45) అనే రైతు ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. మల్యాల గ్రామానికి చెందిన కృష్ణగౌడు మంగళవారం మొక్కజొన్న పంటకు నీరు పెట్టేందుకు వెళ్లాడు. రాత్రి తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు అప్రోచ్ కాల్వలో పడి గల్లంతయ్యాడు. కృష్ణగౌడు కోసం కుటుంబ సభ్యులు, బంధువులు కోసం గాలించారు. గురువారం ఉదయం అప్రోచ్ కాల్వలో మృతదేహం కన్పించింది.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

కర్నూలు, జనవరి 4: జిల్లాలో గత నాలుగు రోజులుగా రహదారులు రక్తమోడుతున్నాయి. కొత్త ఏడాదిలో 4వ రోజు కూడా రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ రెండు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.

బాలరాజు(60) జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసి రిటైర్డ్ అయ్యారు. కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామ పరిధిలో గోరంట్ల అసోసియేట్ వెంచర్ వద్ద ఈయనకు 10 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి సర్వేకోసం గురువారం తన మిత్రుడు శివారెడ్డితో కలిసి పొలానికి బైక్‌పై బయలుదేరాడు. రింగ్‌రోడ్డులో వెళ్తుండగా శివారెడ్డి వాహనాన్ని వెనక నుంచి చరణ్‌సాయి తన బైక్‌తో ఢీ కొట్టాడు. దీంతో ముగ్గురూ కిందపడ్డారు. బాలరాజు తల కు బలమైన గాయం తగలి అక్కడికక్కడే మృ తి చెందాడు. శివారెడ్డి, చరణ్‌సాయి తలలకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘట నా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలరాజుకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

తల్లి చెబుతున్నా హెల్మెట్ పెట్టుకోలేదు

చరణ్‌సాయి స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడు. రోజూ కళాశాలకు మోటారు సైకిల్‌పై వెళ్తుంటాడు. గురువారం కూడా వెళ్తుండగా తల్లి హెల్మెట్ పెట్టుకోమని చెప్పింది. తనకు పాత హెల్మెట్ వద్దని, కొత్తది కొనిస్తే పెట్టుకుంటానని చెప్పి వెళ్లాడు. కొద్దిసేపటికి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలిసి ఆసుపత్రికి వచ్చి కన్నీటి పెట్టుకుంది. హెల్మెట్ పెట్టుకోమని చెబుతున్నా వినిపించుకోవడం విలపించింది.



మృతిచెందిన బాలరాజు

రోడ్డు దాటుతుండగా..

డోన్ రహదారిలో మానస డాబా వద్ద కారు ఢీ కొని రామాంజనేయులు(48) దుర్మరణం చెందాడు. ఉరువకొండ మండలం రాకెట్ల గ్రామానికి చెందిన రామాంజనేయులు తండ్రి మారెప్పకు కడుపునొప్పి రావడంతో ఐదు రోజుల క్రితం కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకవచ్చారు. బుధవారం రాత్రి మారెప్ప దగ్గర బంధువులను ఉంచి ఊరికి వెళ్లొస్తానని చెప్పి ఆటోలో కార్బైడ్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న మానస ఢాబా దగ్గరకు చేరుకున్నాడు. లారీ ఎక్కేందుకు రోడ్డు దాటుతుండగా కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రామాంజనేయులు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. రామాంజనేయులుకు భార్య ఓబులమ్మ ఉంది.

చర్చిగోడ కూలి మహిళ మృతి



కూలిన చర్చి గోడ



హుసేనమ్మ (ఫైల్)

ఆలూరు రూరల్, జనవరి 4: మండల పరిధిలోని అరికెర గ్రామంలో చర్చి గోడ కూలి ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. హాలహర్వి మండలం విరుపాపురానికి చెందిన తిక్కయ్య, హుసేనమ్మ(48) దంపతులకు ఆరుగురు కూతుర్లు, నలుగురు కుమారులు. మూడో కూతురు మల్లమ్మను చూసేందుకు హుసేనమ్మ బుధవారం అరికెర గ్రామానికి వచ్చింది. కూతురు ఇంటి సమీపంలో చర్చి నిర్మిస్తున్నారు. అక్క దీనమ్మతో కలిసి హుసేనమ్మ చర్చిని చూసేందుకు వెళ్లింది. తిరిగి వస్తుండగా హుసేనమ్మపై చర్చి ముందుభాగం గోడ కూలి ఆమెపై పడడంతో అక్కడిక్కడే చనిపోయింది. అక్క దీనమ్మ త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఘటనా స్థలాన్ని ఆలూరు తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్ పరిశీలించారు.

నంద్యాల టౌన్

మందకృష్ణ అరెస్టుకు నిరసనగా ధర్నా

నంద్యాల టౌన్, జనవరి 4: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం జరుగుతున్న పోరాడుతున్న మందకృష్ణను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకుడు సుబ్బన్న పేర్కొన్నారు. మందకృష్ణ అరెస్టుకు నిరసనగా నంద్యాల-కర్నూలు జాతీయ రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం కేసీఆర్ అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకొని వెళ్లి ఎస్సీ వర్గీకరణ కోసం చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేమ్స్, బ్రహ్మయ్య, నరసింహులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నంద్యాల పెద్ద మార్కెట్‌లో కూరగాయల ధరలు (కిలో. రూ.)

బంగాళాదుంప	-	20
క్యాబేజీ	-	30
క్యారెట్	-	50
పచ్చిమిర్చి	-	20
బీన్స్	-	35
కాకరకాయలు	-	25
బెండకాయలు	-	30
బీట్రూట్	-	45
వంకాయలు	-	25
టమోటాలు	-	05
దొండకాయలు	-	10
మట్టికాయలు	-	25
చిక్కుడుకాయలు	-	30
బీరకాయలు	-	30
ముల్లంగి	-	40
ఉల్లిగడ్డలు	-	50

నంద్యాలలో సినిమాలు

ప్రతాప్	:	హలో
మినీ ప్రతాప్	:	ది లాస్ట్ హర్రర్
సంగీత్	:	2 కంట్రీస్
రామనాథ్	:	ఎంసీఏ
అభిరామ్	:	ఎంసీఏ
నిధి	:	సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
ఖలీల్	:	టైగర్ జిందాహై
రాజ్	:	గరుడవేగ

'ప్రభుత్వ అధికారులను పార్టీ కార్యకర్తల్లా వాడుకుంటున్నారు'

గడివేముల, జనవరి 4: ప్రభుత్వ అధికారులను తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వాడుకుంటున్నారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దామోదరం నాగశేషుడు అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ చంద్రబాబు చేస్తున్న పాలన ఆ పార్టీ కార్యకర్తలకే తెలియడం లేదన్నారు. జన్మభూమి కార్యక్రమంలో అధికారులు దేని గురించి మాట్లాడాలో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ష్యూరిటీ లేకుండా లోన్ మంజూరు చేయాల్సి ఉన్నా బ్యాంక్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు.

'ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి'

నంద్యాల రూరల్, జనవరి 4: రాజమండ్రిలో ఈ నెల 26,27,28 తేదీల్లో జరిగే ఏబీవీపీ 36వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నాగేష్ అన్నారు. గురువారం ఏబీవీపీ ఆధ్వర్యంలో 36వ రాష్ట్ర మహాసభల బ్రోచర్లను రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ ఎనలేని కృషి చేస్తుందన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ నాగేష్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలలో విద్యార్థుల సమస్యలు, భవిషత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి తీర్మానిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులు, మేధావులు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివకోటయ్య, సాయి, రఫీ, మనోజ్, రాజు, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

సమస్యల చెంతకే ప్రభుత్వం: ఫరూక్


ప్రసంగిస్తున్న 'మండలి' చైర్మన్ ఫరూక్, చిత్రంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

నంద్యాల టౌన్, జనవరి 4: సమస్యల చెంతకే రాష్ట్ర ప్రభుత్వం అధికారులను పంపించి పరిష్కరిస్తున్నదని ఏపీ శాసన మండలి చైర్మన్ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. పట్టణంలోని 9,10,11,12,13,14 వార్డుల్లో జన్మభూమి గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ జన్మభూమిలో ప్రజల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పనులు శరవేగంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణలో నష్టపోయిన బాధితులకు పరిహారం ఇస్తామని పేర్కొన్నారు. కుట్టు మిషన్లలో అనుభవం కలిగిన వారికి శిక్షణ ఇచ్చి బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందన్నారు. రోడ్డు వైండింగ్‌లో నష్టపోయిన బాధితులకు డిప్ సిస్టమ్ ద్వారా షాపులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ, వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'అంధుల స్ఫూర్తి ప్రదాత లూయిస్'


లూయిస్ చిత్రపటానికి నివాళి దృశ్యం

నంద్యాల టౌన్, జనవరి 4: అంధుల స్ఫూర్తి ప్రదాత లూయిస్ బ్రెయిలీ అని ప్రముఖ వైద్యుడు ఉదయశంకర్ అన్నారు. స్థానిక సుభాష్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. లూయిస్ బ్రెయిలీ చిత్రటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉదయశంకర్ మాట్లాడుతూ లూయిస్ చిన్న వయసులో చూపు పోగొట్టుకున్నాడని, దీంతో అంధుల కోసం లిపిని సృష్టించాడని పేర్కొన్నారు. దీంతో అంధులకు అరాధ్య దైవంగా మారాడన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌యూత్ అధ్యక్షుడు మస్తాన్ వలి, మదర్‌యూత్ అధ్యక్షుడు మురళి, సుబ్బరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

'బహిరంగ మలవిసర్జన అసాంఘిక చర్య'


చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

గడివేముల, జనవరి 4: బహిరంగ మల విసర్జన అసాంఘిక చర్య అని గడివేముల మండల ప్రత్యేక అధికారి అంజద్ ఆలీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని చిందుకూరు గ్రామంలో ఎంపీడీవో శ్రీనివాసులు, సర్పంచ్ వెంకటకృష్ణారెడ్డి, గడివేములలో సర్పంచ్ జమాల్ బాషా ఆధ్వర్యంలో చెంబు శవయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెంబు తీసుకొని బయటికి వెళ్లే పద్ధతిని విడనాడాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. బహిరంగ మల విసర్జన వల్ల వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తి గత మరుగుదొడ్లను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నటరాజు, గోపాల్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు విజయసాధన విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న రామకృష్ణారెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 4: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక విజయసాధన కోచింగ్ సెంటర్ విద్యార్థులు ఎంపికైనట్లు సంస్థ కోచ్ డీపీ సుబ్బరాయుడు తెలిపారు. డిసెంబర్ 28,29,30 తేదీల్లో ప్రకాశం జిల్లా ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విజయసాధన విద్యార్థులు ప్రతిభ కనబర్చి జిల్లాకు ఓవరాల్ చాంఫియన్‌షిప్‌తో పాటు వ్యక్తిగత చాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారని తెలిపారు. సంస్థ విద్యార్థి మనోజ్‌కుమార్ 800 మీటర్లు, 1500 మీటర్లు పరుగు పందెంలో రెండు బంగారు పతకాలు సాధించారన్నారు. పవన్‌కుమార్ 400 మీటర్లు, 1500 మీటర్ల పరుగులో రెండు వెండి పతకాలు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అభినందన సభకు రామకృష్ణా విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కేరళలోని తిరువనంతపురంలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటారని సుబ్బరాయుడు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను డాక్టర్ రామకృష్ణారెడ్డి, సుబ్బరాయుడు అభినందించారు.

నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా రమణారెడ్డి

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జి.రమణారెడ్డిని నంద్యాల మున్సిపాలిటీకి కమిషనర్‌గా నియమిస్తూ మున్సిపల్‌శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

'అబాకస్‌తో మేధస్సు'



అబాకస్ పోటీలో విద్యార్థులు

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 4: అబాకస్‌తో మేధస్సు పెంపొంది ఆలోచన, తార్కిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని శాంతినికేతన్ విద్యాసంస్థల గౌరవ సలహాదారుడు సుధాకర్ తెలిపారు. గురువారం స్థానిక సంకల్ప్ ఐఐటీ ఫౌండేషన్ పాఠశాలలో పీఎల్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో అబాకస్ అండ్ వేదిక్ ఒలింపియాడ్ ఇంటర్ స్కూల్స్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఎల్ఎస్ సంస్థ టెరిటరీ మేనేజర్ కిరణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ వేదగణితం ద్వారా గణిత సమస్యలను త్వరితగతిన సాధించవచ్చని అన్నారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు, 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు వేదిక గణితం పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ముగింపు కార్యక్రమంలో అందజేస్తామని సంస్థ మేనేజర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ రమ్యారెడ్డి, పీఎల్ఎస్ సంస్థ రిసోర్స్ కో-ఆర్డినేటర్స్ అరుణ్‌కుమార్, నవీన్‌కుమార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'ఆరోగ్యంతోనే ఆనందం'


సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ పావని

బండిఆత్మకూరు, జనవరి 4: ఆరోగ్యం గా ఉంటేనే ఆనందంగా ఉంటామని ఆయుర్వేద వైద్యురాలు పావని, ప్రిన్సిపాల్ సుంకన్న అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఆరోగ్యం- ఆనందంపై జన్మభూమిలో భాగంగా అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రత ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా హోమియో మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

'సీపీఎస్‌ను రద్దు చేసేంత వరకు పోరాటాలు ఆగవు'



మాట్లాడుతున్న ఉసేన్‌రెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్), జనవరి 4: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసేంత వరకు పోరాటాలు ఆగవని ఏపీ ఎన్‌జీవో నంద్యాల శాఖ ప్రధాన కార్యదర్శి ఉసేన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఏపీ ఎన్‌జీవో హోమ్‌లో ఉద్యోగ, ఉపాధ్యా య, కార్మికులతో సమావేశాన్ని నిర్వహించారు. ఏపీ ఎన్‌జీవో నంద్యాల శాఖ చైర్మన్ టి మణిశేఖర్‌రెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉసేన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యో గుల పదవీ విమరణ అనంతరం పెన్షన్ లేకపోవడంతో వారి కుటుంబానికి భరోసా, ఆదరణ కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని అనేక పోరాటాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు బీజే మాణిక్యంరాజు, సోమేసుల చంద్రశేఖర్, కృష్ణారావు, కోలా ప్రసాద్, జాకీర్, సీపీఎస్ సంఘం నాయకులు శ్రీధర్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగదీశ్వరప్ప, ఏపీఎన్‌జీవో సభ్యులు ప్రసాద్, సుబ్బారెడ్డి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ సాధన సమితి కమిటీ ఎన్నిక

మణిశేఖర్‌రెడ్డి (ఏపీఎన్‌జీవో నంద్యాల శాఖ చైర్మన్), ఉసేన్‌రెడ్డి (ఏపీఎన్‌జీవో సభ్యుడు), మాణిక్యంరాజు (ఏపీటీఎఫ్), చంద్రశేఖర్ (ఎస్టీయూ), కృష్ణారావు (పీఆర్‌టీయూ), జాకీర్ (యూటీఎఫ్), ప్రసాద్ (ఎస్సీ, ఎస్టీ), రామచంద్రారెడ్డి (ఏపీటీఎఫ్), శ్రీధర్‌కుమార్‌రెడ్డి (కోర్టు సీపీఎస్), బాలమద్దయ్య (సీపీఎస్), ఇర్ఫాన్ (పీఎస్‌సీపీఎస్), కిషోర్(టీజీపీ సీపీఎస్)లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

నంద్యాల

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు గుడ్‌షెప్పర్డ్ విద్యార్థిని



నంద్యాల (ఎడ్యు కేషన్), జనవరి 4: జాతీయ స్థాయి ఫెన్సింగ్ స్కూల్ గేమ్స్ పోటీలకు నంద్యాల గుడ్‌షెప్పర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని జీవన సరస్వతీరెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జెస్సీపాల్ తెలిపారు. గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన అండర్-14 రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీల్లో సరస్వతీరెడ్డి ఈపీ విభాగంలో ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైందన్నారు. జనవరి 9 నుంచి 13 వరకు నల్గొండలో జరిగే 63వ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటుందన్నారు.

స్వచ్ఛతపై జన్మభూమి

- గ్రామ గ్రామాన అవగాహన ర్యాలీలు
- స్వచ్ఛతపై చైతన్య కార్యక్రమాలు







నంద్యాల మండలం అయ్యలూరులో గ్రామ సభ, గడివేముల మండలం కొర్రపోలూరులో రేషన్ కార్డుల పంపిణీ, గోస్పాడు మండలం యాళ్లూరు సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

నంద్యాల రూరల్,టౌన్, జనవరి 4: జన్మభూమి -మాఊరు సందర్భంగా గ్రామాల్లో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గురువారం మండలంలోని మునగాల గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అయ్యలూరు, చాబోలు గ్రామాల్లో తహసీల్దార్ జయరామిరెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఈవోఆర్డీ దౌలా బృందాలు జన్మభూమి సభలను నిర్వహించారు. మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ అనే అంశంపై చంద్రబాబు ప్రసంగాన్ని చదివి వినిపించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించాయి. మునగాల, పోలూరు, పుసులూరు, చాపిరేవుల గ్రామాలలో విద్యార్థులచే స్వచ్ఛ భారత్ ర్యాలీని ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, జూపల్లె వాణి, స్థానిక నాయకులు, కార్యదర్శులు అక్బర్, నరేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. జన్మభూమి-మాఊరు భాగంగా యు.బొల్లవరంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో స్వచ్ఛతపై విద్యార్థులు, గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, తిమ్మాపురం ఆరోగ్యకేంద్రం వైద్యుడు చంద్రశేఖర్, ఎంఈవో రామ సుబ్బయ్య, హౌసింగ్ ఏఈ షఫీవుల్లా, గ్రామస్థులు పాల్గొన్నారు.

గడివేములలో..

గడివేముల మండల ప్రత్యేక అధికారి అంజద్ ఆలీ గురువారం కె. బొల్లవరం, కొర్రపోలూరు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ రెండు గ్రామాల్లో 20 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేష్ నాయక్, ఏపీవో హరికృష్ణ, సర్పంచ్‌లు సుభద్రమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడులో..

గ్రామాల్లోని సమస్యలకు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పరిష్కారం లభిస్తుందని మండల నోడల్ అధికారి నాగరాజు అన్నారు. గురువారం యాళ్లూరు గ్రామంలో సర్పంచ్ వరలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గర్భిణులకు సీమంతం చేశారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో అబ్దుల్ కరీం, ఏఈలు అశోక్‌కుమార్, సుగాలన్న, భాస్కర్, ఏవో సుధాకర్, ఏపీఎం ఎల్లయ్య, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పాణ్యంలో..

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి కార్యక్రమమని పాణ్యం తహసీల్దార్ అనురాధ అన్నారు. ఐదో విడత జన్మభూమి మండలంలోని గగ్గటూరు, సుబ్బరాయుని కొత్తూరు గ్రామాల్లో గురువారం జరిగాయి. గగ్గటూరులోని గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా నేరుగా ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చిందన్నారు. కొత్తూరులో గ్రామసభలో ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి కుటుంబం నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్, సర్పంచ్‌లు శిరీష, ఈవోఆర్డీ రమణ, వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

గ్రామాల్లో ప్రజలు బహిరంగ మలవిసర్జన వెంటనే మానుకోవాలని జన్మభూమి-మాఊరు శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు, డీఐజీ గోపాలరావు సూచించారు. గురువారం 5వ విడత జన్మభూమి మండలంలోని పెద్దదేవళాపురం, భోజనం గ్రామాల్లో సర్పంచ్‌లు శంకరమ్మ, మల్లేశ్వరరెడ్డి అధ్యక్షతన జన్మభూమి సభలను అధికారులు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా స్కాలర్‌షిప్, వడ్డీ లేని రుణ మంజూరు పత్రాలు, స్ప్రేయర్లు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బమ్మ, తహసీల్దార్ సుధాకర్, ఏఈలు వాసుదేవుడు, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, ఏవో నాగేశ్వరరెడ్డి, ఎంఈవో వెంకటరమణ, డాక్టర్లు రూపేంద్రనాథ్ రెడ్డి, యశోధర, ఏపీఎం సుందరం, ఏపీవో శ్రీకళ, ఏఈ జ్ఞానసూర్యుడు, దేవాదాయఅధికారి స్వర్ణముఖి, కార్యదర్శి మొహిద్దీన్, వీఆర్వో ఏసుపాదం పాల్గొన్నారు.





మహానంది మండలం బొల్లవరంలో అధికారుల ర్యాలీ, బండిఆత్మకూరు మండలం పెద్దదేవళాపురంలో గర్భిణులకు సీమంతం చేస్తున్న డీఐజీ గోపాలరావు

అంధులకు ఆరాధ్యుడు బ్రెయిలీ: ఎమ్మెల్యే

నంద్యాల రూరల్, జనవరి 4: అంధులకు ఆరాధ్యుడు లూయిస్ బ్రెయిలీ అని నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం స్థానిక సెయింట్ లూయిస్ అంధుల పాఠశాలలో జరిగిన బ్రెయిలీ 209వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు స్వతంత్రంగా జీవనం సాగిస్తున్నారంటే లూయిస్ బ్రెయిలీ చేసిన కృషితోనే అని అన్నారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలైన అంధ విద్యార్థులకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్, హాస్టల్ ఇన్‌చార్జి చర్చిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుగాలిమెట్టలో..

సుగాలిమెట్టలోని చైతన్య వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీని స్మరించుకోవడం మహాభాగ్యమని అన్నారు. అంధ, మూగ పిల్లల కోసం కంప్యూటర్ శిక్షణ కోసం కంప్యూటర్లను ఆయన అందజేశారు.

సంఘమిత్రలో..

అంధులకు లిపి సృష్టించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని సంఘమిత్ర ఆశ్రమ నిర్వాహకుడు డాక్టర్ ఉదయ శంకర్ అన్నారు. ఈ ఆశ్రమ పాఠశాలకు ప్రభుత్వం, ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



కేక్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

వేధింపుల కేసు నమోదు

గడివేముల, జనవరి 4: ఆళ్లగడ్డ మండలం బాచేపల్లె గ్రామానికి చెందిన కోటేనాయక్, అతని తల్లి, సోదరిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. గడివేముల మండలం ఎల్‌కే తండా గ్రామానికి చెందిన రుక్మిణి బాయి కోటేనాయక్‌కు పెద్దల సమక్షంలో వివాహమైంది. ప్రస్తుతం రూ.లక్ష అదనపు కట్నం తెమ్మని రుక్మిణి బాయిని మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారన్న బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఏ కోడూరులో ఉచిత వినికిడి వైద్య శిబిరం



విద్యార్థులకు వినికిడి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

బండిఆత్మకూరు, జనవరి 4: మండలంలోని ఏ కోడూరు గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ లో శాంతిరామ్ జనరల్ ఆసుపత్రి ఆధ్వ ర్యంలో ఉచిత వినికిడి పరీక్షల వైద్య శిబిరం జరిగింది. గురువారం నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డెఫ్‌నెస్ వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు సౌమ్య, రవిబాబులు 65 మంది విద్యార్థులకు వినికిడి పరీక్షలు జరపగా ఇందులో నలుగురికి వినికిడి సమస్య ఉన్నట్లు గుర్తించి వినికిడి యంత్రాలు అందజేశారు. హెచ్‌ఎం విజయభాస్కర్, నరసయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జన్మభూమిపై విద్యార్థినుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

నంద్యాల (కల్చరల్), జనవరి 4: నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు విఫలం

» ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం
» సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ఆస్పరి(ఆదోని), జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రం ఆస్పరిలో ఆలూరు నియోజకవర్గ సీపీఐ 10వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నుంచి బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ అవినీతిపరులు, ధనికుల సంక్షేమం కోసం పని చేస్తున్నారని ధ్వజమెత్తారు. వేల కోట్లు అవినీతి కేసులో పాల్పడిన విజయమాల్యా, రాజా లాంటి వ్యక్తులతో లాలూచీ పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో చంద్రబాబు అబద్ధాల పాలన సాగిస్తున్నారని, రాజధాని నిర్మాణం, పోలవరం పేర్లతో ప్రపంచబ్యాంకు నుంచి అప్పులు తెచ్చి పాలిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు భీమలింగప్ప, సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి గిడ్డయ్య పాల్గొన్నారు.

ప్రయోగాత్మక ఆవిష్కరణలు

» విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం ఈ పరికరాలు
» జిల్లా స్థాయి టెక్నికల్ ఫెస్ట్‌లో అద్భుత పరికరాలు



జిల్లా స్థాయి టెక్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న కళాశాల వైస్ ఛైర్మన్ జి.వంశీధర్

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 4: జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జిల్లా స్థాయి టెక్నికల్ ఫెస్ట్ ప్రారంభం అయింది. దీనికి జిల్లాలోని 12 ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 174 నమూనాలు వచ్చాయి. అందులో ఈ కింది అద్భుత ప్రయోగాత్మక పరికరాల గురించి తెలుసుకుందాం.

రోడ్డు ప్రమాదాలను అరికట్టే ప్రివెన్షన్ ఆఫ్ యాక్సిడెంట్ బై బ్లింకింగ్ డిటెక్షన్ విధానం

ప్రివెన్షన్ ఆఫ్ యాక్సిడెంట్ బై బ్లింకింగ్ డిటెక్షన్ విధానం రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహన డ్రైవర్‌ను అప్రమత్తం చేస్తుంది. ఈ ప్రాజెక్టును నంద్యాల ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం విద్యార్థులు తయారు చేశారు. ఇది వాహనం నడిపే డ్రైవర్ నిద్రపోకుండా అప్రమత్తం చేస్తుంది. ఇందులో సర్క్యూట్ బ్రేకర్స్‌ను వాహనం ఇంజన్‌కు, డ్రైవర్ సీట్లకు అమర్చుతారు. డ్రైవర్ నిద్రపోకుండా అలర్ట్ చేస్తుంది. అప్పటికీ డ్రైవర్ మేల్కొకపోతే వాహనం ఇంజన్ స్లో అయి ఆగిపోతుంది. వెనుక నుంచి వచ్చే వాహనాలు దీనిని ఢీ కొట్టకుండా టేక్ కేర్ అని డిస్‌ప్లే అవుతుంది. ఇలా ఈ విధానంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని ఈఈఈ విభాగం విద్యార్థులు ఏ.సునీల్‌కుమార్‌రెడ్డి, శశికుమార్‌రెడ్డి వివరించారు.

సూర్యరశ్మితో పరిగెత్తే సైకిల్

కర్నూలు బృందావన్ కళాశాల విద్యార్థులు తయారు చేసిన సోలార్ సైకిల్ మోటర్ సైకిల్‌లాగే శరవేగంగా వెళ్తుంది. పెట్రోల్, డీజిల్ లేకుండానే సూర్యకాంతితో ఈ సైకిల్ పెడల్ తొక్కకుండానే నడుస్తుంది. కళాశాల అధ్యాపకులు మాసూం బాషా పర్యవేక్షణ ఈఈఈ విభాగం నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ సోలార్ సైకిల్‌ను తయారు చేశారు. సైకిల్ పైనే సోలార్ ప్యానెల్ ఉంచి బ్యాటరీకి కనెక్షన్ ఇచ్చారు. బ్యాటరీ ఎనర్జీని నిల్వ చేస్తుంది. దీనికి 250 వ్యాట్స్ సామర్థ్యం గల మోటార్‌ను బిగించారు. అవసరమైనప్పుడు విద్యుత్ నుంచి చార్జి తీసుకొని వినియోగించుకునే ఏర్పాటు చేశారు. ఈ ప్రాజెక్టుకు రూ.7 వేలు వ్యయం చేశారు. భవిష్యత్‌లో ఎదురయ్యే పెట్రోల్, డీజిల్ సమస్యను అధిగమించడానికి ఈ సూర్యరశ్మి వాహనం బాగా ఉపయోగపడుతుంది. దీని వల్ల పర్యావరణ సమస్యను కూడా అధిగమించవచ్చని విద్యార్థులు సూర్య, ఆంజనేయులు, మాలిక్‌బాషా, మల్లేష్, ఫణీంద్ర వివరించారు.



సోలార్ సైకిల్‌ను ప్రదర్శిస్తున్న బిట్స్ విద్యార్థులు

హోం ఆటో మోషన్‌తో విద్యుత్ ఆదా

జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల సీఎస్‌ఈ గ్రూపు 3వ సంవత్సరం విద్యార్థులు సైఫ్ అహమ్మద్, శేషశర్మ హోం ఆటో మోషన్‌తో విద్యుత్ ఆదా చేసే పరికరం కనుగొన్నారు. స్మార్ట్‌ఫోన్‌తో ఇంట్లోని ఎలక్ట్రికల్ డివైజెస్‌ను కంట్రోల్‌కి తెచ్చేదే ఈ హోం ఆటోమోషన్ పరికరం. సుమన్‌గౌడు పర్యవేక్షణలో విద్యార్థులు ఈ పరికరం రూపొందించారు. ఇంట్లో ఉండడే లైట్స్, ఫ్యాన్లను స్మార్ట్‌ఫోన్ సహాయంతో స్విచ్‌బోర్డు వద్దకు వెళ్లకుండానే స్మార్ట్ ఫోన్‌తో స్విచ్‌ఆఫ్ ఆన్ చేయవచ్చును. వీధిలైట్లలో కూడా ఈ విధానాన్ని ఉపయోగించి విద్యుత్‌ను ఆదా చేయవచ్చునని విద్యార్థులు వివరించారు. దీన్ని అతి తక్కువ ఖర్చుతో తయారు చేశారు.

అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి

ఎమ్మిగనూరు, జనవరి 4: ఎమ్మిగనూరులో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నారని, వారంతా అంతర్జాతీయ స్థాయికి ఎదిగి కీర్తిప్రతిష్ఠలు సంపాదించుకోవాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం బీవీ స్మారక అంతర్ రాష్ట్ర ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తన తండ్రి దివంగత బీవీ.మోహన్‌రెడ్డి క్రీడాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. క్రీడాకారుల కోసం పట్టణంలో ఇండోర్ స్టేడియాన్ని రూ. కోట్లుతో నిర్మించారన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మండలానికి ఒక స్టేడియాన్ని నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే పట్టణంలో స్టేడియం నిర్మించామని అన్నారు. క్రీడాకారుల ఉన్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో దేశంలోని ఇతర రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొనడమే గాక మొట్టమొదటిసారిగా సౌతాఫ్రికా చెందిన క్రీడాకారులు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. అంతకుముందు ఫుట్‌బాల్ కోచ్ మాబు, పలువురు పీఈటీలను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. అలాగే గుడేకల్లుకు చెందిన ఇద్దరు క్రీడాకారులకు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు ఎంపీపీ శంకరయ్య, కౌన్సిలర్ రామకృష్ణ, కృష్ణ, వైస్ ఛైర్మన్ కొండయ్య, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ వేలూరు సంజన్న, నాయకులు రాందాస్‌గౌడు, నరసింహులు, పీఈటీలు రఘు, రాజులతో పాటు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

» ఎమ్మిగనూరు క్రీడాకారులతో ఎమ్మెల్యే బీవీ



ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ఒకే ఈతలో మూడు గొర్రె పిల్లలు

కల్లూరు, జనవరి 4: సాధారణంగా మేకలు మాత్రమే ఒకే ఈతలో రెండు నుంచి ఐదు పిల్లలకు జన్మనిస్తుంటాయి. గొర్రెలు ఒక ఈతలో ఒకటి లేదా రెండు పిల్లలను మాత్రమే కంటాయి. కాని ఒక గొర్రె ఒకే ఈతలో మూడు పిల్లలను కనింది. పాత కల్లూరులోని దర్గావీధికి చెందిన కురువ రామమద్దికి 100 గొర్రెల వరకు ఉంటాయి. వీటిలో ఒకటి గురువారం ఒకే ఈతలో మూడు పిల్లలకు జన్మనిచ్చింది. మూడూ ఆరోగ్యంగా ఉన్నాయి. దీంతో రామమద్ది ఆనందం వ్యక్తం చేశాడు. దీన్ని అరుదైన విషయంగా చుట్టుపక్కల వారు అంటున్నారు.



గొర్రె పిల్లలతో యజమాని రామమద్ది

అదనపు బస్సులు

» సంక్రాంతికి రద్దీకి అనుగుణంగా 450 సర్వీసులు
» 50 శాతం చార్జీ అదనం
» 9 నుంచి బస్సులు తిప్పనున్న అధికారులు

కర్నూలు(రూరల్), జనవరి 4: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సంక్రాంతి పండుగకు అదనపు బస్సులు తిప్పనుంది. సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో వుంచుకొని గత ఏడాది కంటే ఈసారి 20 సర్వీసులను అదనంగా కేటాయించారు. కర్నూలు రీజనల్ మేనేజర్ చంద్రశేఖర్ శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అన్ని డిపోల మేనేజర్లు, గ్యారేజీ ఇన్‌చార్జిలతో సంక్రాంతి సర్వీసుల కేటాయింపుపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఇప్పటికే కర్నూలు జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు 450 బస్సులను అదనంగా తిప్పేందుకు ప్రణాళికను రూపొందించారు. గత ఏడాది సంక్రాంతికి 430 సర్వీసులను తిప్పగా, ఈసారి 20 బస్సులను పెంచి 450 కేటాయించి రాబడి పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా జిల్లా నుంచి హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడ, చెన్నై, నెల్లూరు, తిరుపతి, అనంతపురం వంటి సుదూర ప్రాంతాలకు సర్వీసులను తిప్పనున్నారు. సంక్రాంతి, విద్యార్థులకు 12 నుంచి సెలవుల దృష్ట్యా ఈ నెల 9 నుంచి అదనపు సర్వీసులను తిప్పనున్నట్లు ఆర్‌ఎం చంద్రశేఖర్ గురువారం తెలిపారు.

అదనపు వసూలు

గత ఏడాదిలాగే ఈసారి కూడా ప్రయాణికులకు అదనపు చార్జీల భారం పడనుంది. ఆర్టీసీలో ప్రత్యేక సర్వీసులకు మాత్రమే నిర్ణయించిన టికెట్ ధరలో 50 శాతం అదనంగా చార్జి వసూలు చేస్తున్నట్లు ఆర్‌ఎం చెప్పారు.

ఫైబర్ గ్రిడ్‌తో ఇంటర్నెట్

- రూ.300 కోట్లతో 78చెరువులకు హంద్రీ నీవా జలాలు
- డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి



జన్మభూమిలో ప్రతిజ్ఞ చేస్తున్న డిప్యూటీ సీఎం

పత్తికొండటౌన్, జనవరి4: ఏపీలో ఫైబర్ గ్రిడ్ పథకం ద్వారా త్వరలోనే పల్లెల్లోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి తెలిపారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఫైబర్‌గ్రిడ్ పథకానికి ఈ మధ్యనే రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిందని, త్వరలోనే ఈ విధానం అందుబాటులోకి వస్తుందని అన్నారు. దీని వల్ల మారుమూర గ్రామాలకు సైతం సాంకేతిక పరిజ్ఞానం చేరువ కానుందన్నారు. చంద్ర బాబుకు ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని, అయినా ఆయన మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతున్నారని అన్నారు. అలాంటి నేత క్యాబినెట్‌లో తాను పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ఎలాంటి అడ్డంకులు ఉన్నా 106చెరువులకు హంద్రీనీవా నీరు నింపుతామని తెలిపారు. మొదటి దశ కింద రూ.300కోట్ల వ్యయంతో 78చెరువులకు నీరు నింపడానికి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. క్రిష్ణగిరి వద్ద ఏర్పాటు చేసే లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు అందుతుందని తెలిపారు. నలకదొడ్డి గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక నిధులు వెచ్చిస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. నల్లవాగు బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.80కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. గ్రామ సర్పంచ్ లోక్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, జెడ్పీటీసీ సుకన్య, ఎంపీపీ రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, ఆర్డీవో ఓబులేసు, తహసీల్దార్ రమణారావు పాల్గొన్నారు.

పురసేవ యాప్ వచ్చేసింది

- పుర పరిపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి
- స్వచ్ఛ కర్నూలుగా తీర్చిదిద్దండి: కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు(కార్పొరేషన్) జనవరి,4:
సమస్యల పరిష్కారానికి ప్రజలు అధికారుల చుట్టూ తిరగ నవసరం లేకుండా పురసేవ యాప్ వినియోగించుకోవాలని రాష్ట్ర పురపరిపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి తెలియజేశారు. జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని 7, 8, 9 వార్డుల పరిధిలోని నిమిషాంబ దేవాలయం, పెద్దపడఖానా, చిన్న మార్కెట్ ప్రాంతాల్లో నగరపా లక సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. తొలుత స్వచ్ఛత కార్యక్రమంపై కింగ్ మార్కెట్ నుంచి చిన్న మార్కెట్ వ రకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పురపరిపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి, కలెక్టర్ సత్యనారాయణ, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి పాల్గొ న్నారు. అనంతరం జరిగిన జన్మభూమి సభలో జాయింట్ డైరెక్ట ర్ రమణి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం పురసేవ యాప్ ఇన్‌స్టాల్ చేసుకొని, దాని ద్వారా సమస్యల ఫొటో తీసి అప్‌లోడ్ చేస్తే అధికారులు పరిష్కరిస్తారని వివరించారు. కలె



మాట్లాడుతున్న పుర పరిపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి

క్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని స్వచ్ఛ కర్నూలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. 5వ విడత జన్మభూమిలో భాగంగా గ్రామ, మండల కేంద్రాలు, మున్సిపాలిటీల్లో స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహిస్తున్నా మన్నారు. ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర ప్రదేశ్, స్వచ్ఛాభారత్‌లో భాగంగా వివిధ పాఠశాలల్లో రూ. 1.50 కోట్ల అంచనా వ్యయంతో మరుగుదొడ్లు మంజూరు చేశామన్నారు. అర్హులైన వారందరికీ పక్కాఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు అంది స్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నగరంలో ఇళ్లులేని పేదలు ఉండరాదన్నదే తమ ఉద్దేశమన్నారు. నిత్యం రద్దీగా ఉండే చిన్న మార్కెట్ ప్రాంతంలో రోడ్ల విస్తరణ పనులకు ప్రజలు సహకారం అందించాలని ఎమ్మెల్యే ఎస్వీ కోరారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా కార్డులు అందజేశారు. గర్భి ణిలకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఐజీ ఇక్బాల్, మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి, అదనపు కమిష నర్ రమణారెడ్డి, మెప్మా పీడీ రామాంజనేయులు, ఎస్ఈ శివరా మిరెడ్డి, ఎంఈలు రాజశేఖర్, రమణమూర్తి, టీడీపీ నగర అధ్యక్షులు ఎస్ఏ షరీఫ్ పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం కృషి

- అమ్మ ఆశయాన్ని నేరవేరుస్తా
- పేదలందరికి సంక్షేమ ఫలాలు: మంత్రి అఖిలప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 4: రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా లెక్క చేయకుండా అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అఖిలప్రియ అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని అమ్మవా రిశాలలో జరిగిన గ్రామ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గ్రామాల్లోని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని తెచ్చారని అన్నారు. గ్రామాల్లోని నిరుపేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా వంటి వాటిని అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో అర్హులైన నిరుపేదలు రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయిస్తానన్నారు. రానున్న వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా గండ్లేరు రిజర్వాయరు నుంచి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పైపులైన్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు దాదాపు 3వేల రేషన్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని, అలాగే 2వేల పింఛన్లు మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. వీటిని ఈ జన్మభూమిలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తు న్నారన్నారు. మన కోసం కష్టించి పని చేస్తున్న సీఎంకు అండగా ఉందామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అఖిలప్రియ

పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మార్చాలని తన తల్లి శోభానాగిరెడ్డి ఆశయమని, ఇందుకు అనుగుణంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాసులుతో మాట్లాడి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. ఈ మేరకు త్వరలో పనులు ప్రారంభం అవుతాయన్నారు. అలాగే ముచకల వాగును అభివృద్ధి చేసేందుకు పురపాలక శాఖ మంత్రి నారాయణ రూ. 3 కోట్లు మంజూరు చేశారని, ఈ పనులు కూడా త్వరలో ప్రారంభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ బీవీ రామిరెడ్డి, పుట్లాలమ్మ క్షేత్ర చైర్మన్ అంబటి మహేశ్వరరెడ్డి, కమిషనర్ వెంకటరామిరెడ్డి, చైర్ పర్సన్ ఉషారాణి, డిప్యూటీ తహసీల్దార్ సత్య శ్రీనివాసులు, ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్, మండల టీడీపీ అధ్యక్షుడు బాచ్చాపురం శేఖరరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

పట్టణంలో రూ. 23 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంత్రి అఖిలప్రియ శంకుస్థాపన చేశారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం నుంచి రూ. 17లక్షలతో నిర్మించనున్న మురికి కాలువ, తహసీల్దార్ కార్యాలయం నుంచి నిర్మించనున్న మంచి నీటి పైపు లైన్లకు, పెద్దన్న, అమ్మవారిశాల వీధి వెనుక వీధిలో రూ.6 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు.

30,683 వినతులు

- 7న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు
- రూ.176 కోట్లతో ఆత్మకూరు అర్బన్ హౌసింగ్ స్కీంకు శంకుస్థాపన
- కలెక్టర్ ఎస్. సత్యనారాయణ



కర్నూలు(కలెక్టరేట్), జనవరి 4: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో మూడో రోజు జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 30,683 అర్జీలు వచ్చాయని కలెక్టర్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. గురువారం కలెక్టర్ నివాసంలో విలేఖరులతో మాట్లాడు తూ మూడో రోజు 100 గ్రామాలు, 28 వార్డుల్లో గ్రామ సభలు నిర్వహిం చామన్నారు. ఇద్దరు మంత్రులు, 6 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు, జిల్లాపరిషత్ చైర్మన్, మార్కెటింగ్ చైర్మన్, ఎస్సీ కార్పొరేషన్, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్, 15 మంది ప్రత్యేక అధికారులు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. మూడో రోజు 378 వైద్య క్యాంపులు ఏర్పాటు చేసి 25,123 మందికి వైద్య సేవలు అందించామని, 24,919 మందికి మందులను అందజేశామన్నారు. 672 అత్యవసర కేసులను ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీకి రెఫర్ చేశామన్నారు. 288 పశువైద్య శిబిరాల ద్వారా 22,956 పశువులకు, 36,886 గొర్రెలు, మేకలకు వైద్యం అందించా మన్నారు. జిల్లాలో ఈ జన్మభూమిలో 30,263 రేషన్ కార్డులు, 5019 ఇళ్ల స్థలాలు పంపిణీ చేయను న్నామన్నారు. ఈనెల 7 ముఖ్యమంత్రి 12.00 గంటలకు సిద్ధాపురం చెరువు వద్దకు చేరుకుని చెరువు కట్ట నుంచే స్విచ్ ఆన్ చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తారన్నారు. అనంతరం సిద్ధాపురం, బైర్లూటి, నాగలూటి, సంజీవరెడ్డి తండాల ఆదివాసులతో గ్రామ సభ నిర్వహిస్తారన్నారు. ఇక్కడ రైతులతో ముఖాముఖి నిర్వహి స్తారన్నారు. ఆత్మకూరు అర్బన్ పరిధిలో రూ.176 కోట్లతో 4,700 ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాలకు, ఆత్మకూరులో ఒక రైతు బజార్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని కలెక్టర్ వివరించారు.

[redacted] సంక్షిప్త వార్తలు

సీఎం పర్యటన ఇలా

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 4:
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 7న జిల్లాలో జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఇలా ఉంది.

- ఉదయం 10.45 గంటలకు ముఖ్యమంత్రి నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు మండలం సిద్ధాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ సైట్‌లో దిగుతారు.
- 12 గంటలకు సీఎం రోడ్డు మార్గంలో 12.15 గంటలకు సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ డెలివరి పాయింట్ వద్దకు చేరుకుంటారు.
- 12.15 - 12.30 గంటల మధ్య సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ప్రారంభం, జలహారతి కార్యక్రమాల్లో పాల్గొంటారు.
- 12.30-12.45 గంటల వరకు సిద్ధాపురంలో జరిగే గ్రామసభలో పాల్గొంటారు.
- మధ్యాహ్నం 12.45-1.45 గంటల మధ్య అక్కడ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను, స్టాళ్లను పరిశీలిస్తారు. మైనారిటీస్ వెల్ఫేర్ శాఖ మల్టీ సెక్టోరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆత్మకూరు అర్బన్ హౌసింగ్ స్కీమ్‌తోపాటు రైతుబజారుకు శంకుస్థాపన చేస్తారు.
- మధ్యాహ్నం 2.00-4.30 గంటల వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారు.
- 4.45 గంటలకు హెలికాప్టర్‌లో తిరిగి బయలుదేరి వెళ్తారు.

లాడ్జీల్లో తనిఖీలు.. వ్యభిచారుల అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వెంకటాద్రి

కర్నూలు, జనవరి 4: కొత్తబస్టాండ్ సమీపంలో ఉన్న లాడ్జీల్లో షీటీమ్ బృందాలు గురువారం తనిఖీలు నిర్వహించాయి. మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ వెంకటాద్రి ఆదేశాల మేరకు షీ టీమ్ ఎస్సై విజయలక్ష్మి, పీరయ్యయాదవ్, చంద్ర సిబ్బందితో కలిసి ముమ్మరం తనిఖీలు చేశారు. మారుతి లాడ్జిలో విటుడు జగదీష్‌గౌడుతో పాటు ఒంగోలుకు చెందిన ఓ మహిళ పట్టుబడింది. వీరితో పాటు అక్బర్‌బాషా, రమేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. బాలాజీ విలా స్‌లోని ఓ ఫ్లాట్‌లో తనిఖీలు నిర్వహించి వ్యభిచారం నిర్వహిస్తున్న మహేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మిని అదుపులోకి తీసుకున్నారు. వీరితో పాటు అనితాసింగ్, భాను, ఒక బాలిక పట్టుబడ్డారు. స్వాతి అనే మహిళ పరారైంది. ఐటీసీ కంపెనీ వెనుక వున్న రాఘవేంద్ర నగర్‌లో ఓ వ్యభిచార గృహంలో తనిఖీలు నిర్వహిం చారు. శారద, సికిందర్, సుజాతలనే నిర్వాహకులు, విటులు హర్షవర్ధన్‌రెడ్డి, రాఘవేంద్రకుమార్, అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ముగ్గురు యువతులను అదుపులోకి తీసుకున్నారు. వ్యభిచార గృహాల నిర్వాహకులపై కేసులు నమోదు చేసి స్టేషన్‌కు తరలించినట్లు డీఎస్పీ వెల్లడించారు.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above

19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
   1) విశ్లేషణ 2) సంశ్లేషణ
   3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
   1) జ్ఞానం 2) వినియోగం
   3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
   1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
   1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
   3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
   1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
   2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
   3) సాపేక్ష సిద్ధాంతం
   4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు' అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
   1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
   2) తక్షణ పునశ్చరణ సూత్రం
   3) స్వీయగమన సూత్రం
   4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
   1) లక్ష్యాత్మక పరిశీలన
   2) తరగతి కాలం
   3) పాఠ్యాంశ నిడివి
   4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
   1) సింహావలోకనం 2) ప్రదర్శన
   3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
   1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
   2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
   3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ

ప్రత్యేకం



   4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం
19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
   1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
   3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
   1) పోస్టర్ 2) డయేరియా
   3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
   1) చార్ట్ 2) చిత్రం
   3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
   1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
   3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
   1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
   3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
   1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
   3) అయస్కాంత ధృవాల నియమం
   4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
   1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
   3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
   1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
   3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
   1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
   3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
   1) యురేకా 2) శాస్త్ర కేరళం
   3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
   1) రూపన 2) సంకలన
   3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
   1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
   2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
   4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
   1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
   3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
   1) బయోగ్యాస్---------శక్తి వనరు
   2) ------------తరగని శక్తి వనరు
   3) ----------గ్యాస్------శక్తి------
   4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
   1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
   2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
   3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
   4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
   1) గ్రీసు 2) ఈజిప్టు
   3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
   1) నైతిక 2) బౌద్ధిక
   3) సాంస్కృతిక
   4) వృత్తిపరమైన




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
   1) సాకెట్ 2) జాక్సన్
   3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
   1) సాధారణీకరించును
   2) సరైన ప్రయోగ విధానం సూచించును
   3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
   1) అధ్యయన 2) అన్వేషణ
   3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
   1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
   1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
   3) బహుమానం
   4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
   1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
   3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

ఆళ్లగడ్డ టౌన్

మట్కా బీటర్‌కు 10 రోజులు జైలు శిక్ష

దొర్నిపాడు, జనవరి 4: మండలంలోని దొర్నిపాడు గ్రామానికి చెందిన సముద్రాల సురేష్‌కు 10 రోజులు జైలు శిక్ష, రూ.300 జరిమానా విధించినట్లు ఎస్‌ఐ రాంమోహన్‌రెడ్డి తెలిపారు. డిసెంబర్ 18వ తేదీన దొర్నిపాడు గ్రామ సచివాలయ ఆవరణలో మట్కా రాస్తుండగా రూ. 16,500 నగదు, మట్కా చీటిలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. గురువారం కోవెలకుంట్ల జడ్జి బాబు నిందితుడికి 10 రోజులు జైలు శిక్ష, రూ. 300 జరిమానా విధించినట్లు తెలిపారు. మట్కాబీటర్‌ను కానిస్టేబుల్ ఉసేని, బాల దస్తగిరి ఆళ్లగడ్డ సబ్‌జైలుకు తరలించారు.

‘ప్రకృతి వ్యవసాయం లాభదాయకం’

చాగలమర్రి, జనవరి 4: ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని వ్యవసాయాధికారి పవన్ తెలిపారు. గురువారం గ్రామంలో రైతులకు వ్యవసాయ భూసార పరీక్ష ఫలితాల పత్రాలను సర్పంచ్ సుబ్బలక్ష్మమ్మ, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి ఇచ్చే ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సంజీవరాజు, తహసీల్దార్ మాలకొండయ్య, ఎంపీడీవో రాణెమ్మ, ఎంఈవో అనూరాధ, వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి, హనుమంతరెడ్డి, ఏఈవోలు, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.

‘న్యాయవాదుల కోరిక ఫలించింది’

ఆళ్లగడ్డ, జనవరి 4: పట్టణంలోని కోర్టుకు ఐదో అదనపు జిల్లా కోర్టు మంజూరు కావటంతో గత కొన్నేళ్ల న్యాయవాదుల కోరిక నెరవేరిందని బార్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సూర్యనారాయణరెడ్డి, పడకండ్ల మల్లికార్జున్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది నీలకంఠం అన్నారు. జిల్లా కోర్టు కోసం గతంలోని బార్ అసోషియేషన్ అధ్యక్షుడు, కార్యవర్గం పోరాటం చేశారని వారు గుర్తు చేశారు. జిల్లా కోర్టు మంజూరుకు సహకరించిన బార్ అసోషియేషన్ మాజీ అధ్యక్షులకు, కార్యవర్గ సభ్యులకు, న్యాయవాదులకు, ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లి పరోక్షంగా సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్	: ఎంసీఏ (మిడిల్‌క్లాస్ అబ్బాయ్)
భవాని	: హలో!
శ్రీరామ మినీ	: ప్రొజెక్ట్ జెడ్
ఏవీ	: ఒక్క క్షణం
లక్ష్మీప్రసన్న	: తొలిపరిచయం
రామలక్ష్మి	: కంట్రీస్

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోటాలు	10
వంకాయలు	30
బంగాళాదుంప	20
మట్టికాయలు	40
బీన్స్	40
కాకరకాయలు	40
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	40
క్యారెట్	40
క్యాబేజి	30
ముల్లంగి	40
బీరకాయలు	30
దొండకాయలు	30
బీట్రూట్	30
పచ్చిమిర్చి	30
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
కొత్తిమీర కట్ట	10
అల్లం	85

పేదల సమస్యలు పరిష్కరిస్తాం

▸▸ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి సదస్సులు ▸▸ ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ

శిరివెళ్ల, జనవరి 4: రాష్ట్రంలోని పేదల సమస్యలు పరిష్కరించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. శిరివెళ్ల మండలం యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు సదస్సుకు మంత్రి అఖిలప్రియ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న మంత్రి అఖిలప్రియకు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. జన్మభూమి-మాఊరు సదస్సులో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, నివాస గృహాలు, వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు, విదేశీ విద్య మొదలైన వాటి ద్వారా పేదల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం పెద్ద పీట వేసిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్నారని అన్నారు. ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అనంతరం రైతులకు స్ప్రేయర్లు, పొదుపు మహిళలకు బ్యాంకు రుణాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, నూతనంగా మంజూరైన రేషన్ కార్డులు, ఉపకార వేతనాలను మంత్రి అఖిలప్రియ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గర్భిణిలకు సీమంతం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. యర్రగుంట్లలో షాదిఖానాను నిర్మించాలని ముస్లింలు మంత్రికి వినతి పత్రం అందించారు. గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి షాదిఖానాను నిర్మించేందుకు కృషి చేస్తామని మంత్రి అఖిల ప్రియ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి-మాఊరు నంద్యాల డివిజన్ పరిశీలకులు శివప్రసాద్, శిరివెళ్ల మండల నోడల్ అధికారి సాంబశివరావు, ఎంపీడీవో సద్గుణబాయి, తహసీల్దార్ ఇంద్రాణి, ఈవోపీఆర్డీ సాల్మన్, ఎంఈవో మహబూబ్‌బాషా, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి, పుట్టాలమ్మ ఆలయ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ సద్దాంహుసేన్, ఎంపీపీ బాలజోజమ్మ, టీడీపీ నాయకులు కమతం పుల్లారెడ్డి, జయరామిరెడ్డి, లక్ష్మీరెడ్డి, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పొదుపు మహిళలకు రుణాలు పంపిణీ చేస్తున్న మంత్రి అఖిలప్రియ

ఆళ్లగడ్డలో..

నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా గురువారం ఆళ్లగడ్డ మండలంలోని పేరాయిపల్లె, గోపాలపురం గ్రామంలో నోడల్ అధికారి వెంకటరమణ శర్మ ఆధ్వర్యంలో గ్రామ సభలు జరిగాయి. గ్రామ సభల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాముడు, తహసీల్దార్ లక్ష్మీదేవి, ఈవోపీఆర్డీ మధుసూదనరెడ్డి, ఏవో ప్రవీన్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుద్రవరంలో..

రుద్రవరం మండలంలోని పెద్దకంబలూరు, చిన్నకంబలూరు, గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామసభల్లో సీఎం సందేశాన్ని నోడల్ ఆఫీసర్ సోమశివారెడ్డి చదివి వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. పెద్దకంబలూరు గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకలను తహసీల్దార్ శివరాముడు, సర్పంచ్ ఎర్రం ప్రతాపరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. చిన్నకంబలూరు గ్రామంలో 50 రేషన్‌కార్డులు దరఖాస్తు చేసుకోగా ఆన్‌లైన్‌లో అన్ని డిలిట్ అయ్యాయని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. అనంతరం రెండు గ్రామాల్లో రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు, పింఛన్లు, పక్కా గృహాలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పెద్దకంబలూరు గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఇంటి స్థలాలు కొనుగోలు చేసి అలాగే ఉంచారని, వాటిని పంపిణీ చేయాలని సభ దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో నీరజ, సర్పంచ్ రామక్క, ఎంపీటీసీ నాగవేణి, డిప్యూటీ తహసీల్దార్ జార్జి, ఏఈలు రాజారఘువర్మ, రామకృష్ణ నాయక్, చంద్రశేఖర్, మదనమోహన్, ఈవోపీఆర్డీ రామకృష్ణవేణి, ఏపీఎం నాగమ్మ, ఏపీవో వెంకటేశ్వర్లు, ఈసీ అబ్దుల్ రజాక్, వీఆర్వోలు జోజిబాబు, మల్లేశప్ప, నారాయణ, కార్యదర్శులు ప్రభాకర్, సునిత తదితరులు ఉన్నారు.

ఉయ్యాలవాడలో..

ప్రతి కుటుంబానికి నెలకు రూ. 10 వేలు ఆదాయం సమకూర్చుకోవటమే జన్మభూమి-మాఊరు ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో మహేష్ కుమార్ అన్నారు. గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా సుద్దమల్ల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుటుంబ వికాసానికి పది సూత్రాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి కుటుంబానికి రూ.10 వేలు ఆదాయం వచ్చే వనరులను సమకూరుస్తున్నామని అన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు వారి వారి నివేదికలను చదివి వినిపించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కూడాల నాగలక్ష్మమ్మ, టీడీపీ నాయకులు బాబుల్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిరివెళ్లలో..

బహిరంగ మలవిసర్జన ద్వారా అంటు వ్యాధులు ప్రబలుతాయని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు వెంకటాపురం గ్రామంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామన్ ఆధ్వర్యంలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, స్త్రీ విద్య, దోమల నివారణ, స్వచ్ఛ భారత్ అంశాలపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో వైస్ ప్రిన్సిపాల్ ప్రసాదరావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి నాగేశ్వరరావు, గోవిందస్వామినాయక్ పాల్గొన్నారు.

దొర్నిపాడులో..

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ గ్రామాల్లో అభివృద్ధి కోసం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేక అధికారి వరప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామంలో తహసీల్దార్ తిరుపతిసాయి, ఎంపీడీవో సుజాతమ్మ, సర్పంచ్ జహీరాబి ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రెడ్డి యాదవ్, ఎంఈవో మనోహర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ రామాంజనేయరెడ్డి, పీఆర్‌ఏఈ కృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హరీష్, విద్యుత్ సబ్ ఇంజనీర్ ప్రసాద్‌రెడ్డి, గుండుపాపల పశువైద్యాధికారి కిషోర్ కుమార్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సాలమ్మ, ఏపీవో రాముడు, ఏపీఎం తిప్పన్న, వర్క్‌ఇన్‌స్పెక్టర్ వీరయ్య, మండల కో-ఆర్డినేటర్ జర్మియా, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

చాగలమర్రిలో..

ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని నోడల్ అధికారి సంజీవరాజు తెలిపారు. గురువారం శెట్టివీడు, చింతలచెరువు గ్రామాల్లో సర్పంచ్‌లు నరసింహారెడ్డి, సుబ్బలక్ష్మమ్మ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, పెట్టుబడినిధి పత్రాలు, రైతులకు వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాలకొండయ్య, ఎంపీడీవో రాణెమ్మ, ఎంఈవో అనూరాధ, ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి, ఏపీఎం రాజశేఖర్‌రెడ్డి, ఏఈలు సిద్ధారెడ్డి, కొండారెడ్డి, సత్యనారాయణమూర్తి, ఏసీడీపీవో సావిత్రి, సూపర్‌వైజర్లు పద్మావతి, హసనమ్మ, ఏపీవో రామసుబ్బయ్య, పశువైద్యాధికారులు బాలవెంకట్, పుల్లయ్య, ఎంపీటీసీ రామలక్ష్మమ్మ, ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేషధారణలతో ఆకట్టుకున్న చిన్నారులు

రుద్రవరం, జనవరి 4: మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో అంగన్‌వాడీ శాఖ ఆధ్వర్యంలో గురువారం చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. చిన్నారులు తెలుగుతల్లి, కృష్ణుడు తదితర వేషాలు ధరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుశీల, కార్యకర్త రాజ్యలక్ష్మి ఉన్నారు.



వివిధ వేషధారణల్లో చిన్నారులు

నేడు క్రిష్టిపాడుకు మంత్రి రాక

దొర్నిపాడు, జనవరి 4: మండలంలోని క్రిష్టిపాడు గ్రామానికి శుక్రవారం పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ వస్తున్నట్లు ఎంపీడీవో సుజాతమ్మ తెలిపారు. గ్రామంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి మంత్రి పాల్గొంటారని ఆమె తెలిపారు. ఆయా శాఖల అధికారులు అందరూ పూర్తి సమాచారంతో హాజరుకావాలని తెలిపారు.

నేడు ఎస్‌పీఎఫ్ రక్షణ దళం సైకిల్ ర్యాలీ

చాగలమర్రి, జనవరి 4: మండలంలోని టోల్ ప్లాజా నుంచి కడప జిల్లా ఎస్‌పీఎఫ్ రక్షణ దళం శుక్రవారం సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ మోహన్‌రెడ్డి తెలిపారు. ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు ఈ ర్యాలీలో పాల్గొంటారని అన్నారు. ఉదయం 6 గంటలకు టోల్ ప్లాజా నుంచి సైకిల్ ర్యాలీ ప్రారంభమవుతుందని అన్నారు. యువకులు, ఉత్సాహవంతులు ర్యాలీలో పాల్గొనాలని ఎస్‌ఐ కోరారు.

ఆళ్లగడ్డ

నేడు హరివరం గ్రామానికి మంత్రి అఖిల ప్రియ రాక

ఉయ్యాలవాడ, జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హరివరం గ్రామంలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి భూమా అఖిల ప్రియ హాజరవుతారని మండల టీడీపీ అధ్యక్షుడు కూడాల నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు హరివరం గ్రామానికి మంత్రి చేరుకుంటారని ఆయన తెలిపారు. గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

'వ్యక్తిగత పరిశుభ్రతే లక్ష్యం'

ఆళ్లగడ్డ, జనవరి 4: విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతే లక్ష్యంగా పెట్టుకోవాలని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ పిలుపునిచ్చారు. పట్టణంలో గురువారం విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా పాల్గొన్నారు.

రుద్రవరంలో..

రుద్రవరంలో పారిశుధ్యంపై అవగాహన ర్యాలీని నోడల్ ఆఫీసర్ సోమశివారెడ్డి గురువారం ప్రారంభించారు. విద్యార్థులు, అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు రుద్రవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. 'చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం మిగిలింది' అంటూ నినాదాలు చేశారు. పెద్దకంబలూరు గ్రామంలో అధికారులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. 'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుందాం - బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలుకుదాం' అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రామకృష్ణవేణమ్మ, వీఆర్వోలు సంజీవరెడ్డి, జోజిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో దోమలపై దాడి అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఎంపీడీవో నీరజ మాట్లాడుతూ మురుగునీటి నిల్వలపై వేస్టు ఆయిల్ చల్లించాలని సూచించారు. పారిశుధ్యం లోపించకుండా చూసే బాధ్యత సర్పంచు, కార్యర్శులపై ఉందని అన్నారు. అలాగే చందలూరు గ్రామ పురవీధుల్లో సర్పంచ్ నరసింహుడు, కార్యదర్శి ప్రభాకర్ పారిశుధ్యం పనులు చేపట్టారు..

ఉయ్యాలవాడలో..

మండల కేంద్రంలోని ఉయ్యాలవాడలో గురువారం చెంబుపై శవయాత్ర ర్యాలీ నిర్వహించారు. పాడె కట్టి చెంబును శ్మశానవాటికకు తీసుకెళ్లారు. బహిరంగ మలవిసర్జనకు వెళ్లటం వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి పుల్లయ్య, కార్యదర్శి శ్రీనివాసులు, వైద్యాధికారిణి భారతి పాల్గొన్నారు.



ఉయ్యాలవాడలో పాడెపై చెంబును తీసుకెళ్తున్న అధికారులు

చాగలమర్రిలో..

మండల కేంద్రంలో వాసవీ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధికారులు గురువారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకొని స్వచ్ఛ భారత్‌కు తోడ్పడాలని కళాశాల విద్యార్థులు పిలుపునిచ్చారు. తోడెండ్లపల్లె గ్రామంలో హెచ్‌ఎం నరసింహుడు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ సుబ్బారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఈవో వెంకటేశ్వర్లు, సీఆర్పీ అమీర్‌ఖాన్, కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలం'

రుద్రవరం, జనవరి 4: పౌష్టికాహారంతో ఆరోగ్యం పదిలమని తహసీల్దార్ శివరాముడు అన్నారు. గురువారం మండలంలోని మందలూరు గ్రామంలో ఆరోగ్యవంతంగా ఉన్న ఉసేని అనే వృద్ధుడిని అధికారులు పూలమాలలు, శాలువలతో సన్మానించారు. వృద్ధుడు మాట్లాడుతూ చిన్నతనం నుంచి జొన్న రొట్టె, సంకటి, ఆరికల అన్నం తినేవాడినని తెలిపారు. 80 ఏళ్ల వయస్సులో కూడా తాను ఆరోగ్యంగానే ఉన్నానని వివరించారు. కార్యక్రమంలో స్థానికులు, అధికారులు పాల్గొన్నారు.

'ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు'

రుద్రవరం, జనవరి 4: ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదని వైద్యురాలు జ్యోత్న్న స్వర్ణలత అన్నారు. గురువారం మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంగా ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడిని సంప్రదించాలని సూచించారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని అన్నారు. శిబిరంలో పీహెచ్‌ఎన్ ఈశ్వరమ్మ, శాంతి, వెంకటేశ్వరి, మంజునాథ్, బాలస్వామి తదితరులు ఉన్నారు.

టీడీపీ పాలన భేష్: మంత్రి అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, జనవరి 4: రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు పాలన బాగుందని అనేక మంది టీడీపీలో చేరుతున్నారని మంత్రి అఖిల ప్రియ అన్నారు. గురువారం ఆమె స్వగృహంలో ఆళ్లగడ్డ మండలంలోని నందింపల్లె గ్రామానికి చెందిన మధుసూదన్ చౌదరి, హరికిషోర్ చౌదరి, తలారి సుబ్బరాయుడు, తలారి రాంబాబు, తలారి రమణయ్య, శేఖర్, రమణయ్యయాదవ్ టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చేపట్టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను విన్నవించుకుంటున్నారని, వాటి పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ బీవీ రామిరెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ అంబటి మహేశ్వర్‌రెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ బాచ్చాపురం శేఖర్‌రెడ్డి ఉన్నారు.

'సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిద్దాం'

రుద్రవరం, జనవరి 4: పదండి.. పదండి పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిద్దామని మండల నోడల్ అధికారి సోమశివారెడ్డి అన్నారు. గురువారం జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహణలో రుద్రవరం జిల్లాలో చివరి స్థానంలో ఉందని సీఎం కాన్ఫరెన్స్‌లో చెప్పారని ఆయన తెలిపారు. మండలంలోని ప్రతి అధికారి విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జన్మభూమి-మాఊరు గ్రామసభలను విజయవంతం చేయాలని అన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు.

'సామూహిక సీమంతం, అన్నప్రాసనం'

చాగలమర్రి, జనవరి 4: మండలంలోని శెట్టివీడు, చింతలచెరువు గ్రామాల్లో సామూహిక సీమంతం, అన్నప్రాసన కార్యక్రమాలను ఏసీడీపీవో సావిత్రి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. గర్భిణిలకు పసుపు, కుంకుమ, గాజులు, రవిక, పండ్లు అందించి పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మావతి, హసనమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

రూ.35 లక్షలతో అంగన్‌వాడీ భవన పనులు

చాగలమర్రి, జనవరి 4: మండలంలో రూ.35 లక్షలతో అంగన్‌వాడీ భవనాల పనులు చేపడుతున్నట్లు పీఆర్‌ఏఈ కొండారెడ్డి తెలిపారు. గురువారం శెట్టివీడు గ్రామంలో రూ.7 లక్షలతో చేపట్టిన భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానాపురం, చిన్నబోదనం, పెద్దబోదనం, కదిరిపురం, శెట్టివీడు గ్రామాల్లో భవన పనులు చేపట్టామని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనంలో కొనసాగిస్తున్నామని, వాటి స్థానంలో కొత్తగా ప్రభుత్వ భవనాలు నిర్మించి చిన్నారులకు సౌకర్యంగా ఉండేలా భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు.

'కాలువ మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం'

ఉయ్యాలవాడ, జనవరి 4: మండల పరిధిలోని రూపనగుడి గ్రామ పరిధిలోని చెరువు ఆయకట్టు కాలువకు మరమ్మతు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపుతామని మైనర్ ఇరిగేషన్ జేఈ బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం చెరువు ప్రధాన కాలువను ఆయన పరిశీలించారు. చెరువు అలుగు నుంచి ప్రధాన కాలువ చివరి వరకు దాదాపుగా 3 కి.మీ మేర మరమ్మతులు చేయటానికి రూ.కోటి అవసరం అవుతుందని ఆయన తెలిపారు.

'దేవాలయ భూములపై విచారణ'

చాగలమర్రి, జనవరి 4: నంద్యాల డివిజన్ పరిధిలో 750 ఎకరాల దేవాలయ భూములు ఉన్నట్లు నంద్యాల కాళికామ్మ దేవాలయ ఈవో చంద్రుడు తెలిపారు. గురువారం శెట్టివీడు గ్రామ పరిధిలో చెన్నకేశవస్వామి దేవాలయానికి సంబంధించిన 25.5 ఎకరాల భూములను సర్పంచ్ నరసింహారెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. ఇటీవల అన్యాక్రాంతమైన భూములను పరిశీలించి చెన్నకేశవ ఆలయానికి స్వాధీన పర్చాలని సర్పంచ్, కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయటంతో విచారించేందుకు వచ్చినట్లు ఈవో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 56 గ్రూపు దేవస్థానాలు ఉన్నాయని అన్నారు. శెట్టివీడు గ్రామంలో 796 సర్వే నెంబర్‌లో దేవాలయ భూములను విచారణ చేసి వేలం పాట నిర్వహించి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని అన్నారు. గొడిగనూరు గ్రామంలో గోపాలస్వామి ఆలయానికి చెందిన 60 ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు తెలిపారు. ఈ భూములను గతంలో ఆలయ పూజారులు విక్రయించి రిజిస్టర్ చేయించారని అన్నారు. ముత్యాలపాడు గ్రామంలోని మూర్తి నరసింహస్వామి, శరభేశ్వర, అంకాలమ్మ, చౌడేశ్వరిదేవి, గణాధిపతి ఆలయ భూములను కూడా విక్రయించారని తెలిపారు. అన్యాక్రాంతమైన భూములపై సర్వే జరిపి కలెక్టర్‌కు నివేదిస్తామని అన్నారు. కార్యక్రమంలో చెన్నకేశవ ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

'15,500 కార్డులకు చంద్రన్న సంక్రాంతి కానుక'

చాగలమర్రి, జనవరి 4: మండలంలో 15,500 కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు మంజూరైనట్లు డీటీ జయంతి తెలిపారు. 18 గ్రామ పంచాయతీలోని కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేస్తామని ఆమె గురువారం తెలిపారు. డీలర్లు చంద్రన్న సరుకులను కార్డుదారులందరికీ సక్రమంగా పంపిణీ చేయాలని అన్నారు. అధికారులు అవకతవకలకు పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్తగా 350 రేషన్ కార్డులు మంజూరయ్యాయని, జన్మభూమిలో ఈ కార్డులు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. మరో 150 కార్డులు మంజూరవుతాయని అన్నారు. వాటిని కూడా జన్మభూమి అనంతరం పంపిణీకి చర్యలు తీసుకుంటామని అన్నారు.

వెలివేత అమానుషం: సీపీఐ

రుద్రవరం, జనవరి 4: దళితులను వెలివేయడం అమానుషం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. గురువారం రుద్రవరం మండలం నక్కలదిన్నె గ్రామాన్ని ఆయన సందర్శించి దళితులను పరామర్శించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ పోలీసులు చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసిన దళితులను పనులకు పిలవకుండా వివక్ష చూపుతున్నారని అన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తానని అన్నారు. ఈనెల 6న విజయవాడలో దళిత సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని అన్నారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షుడు భీమ లింగప్ప, బాబా పక్రుద్దీన్, గురుదాస్, ప్రసాద్, నాగరాజు, బాల నరసింహుడు, ధనుంజయ, భాస్కర్, ప్రజా సంఘాల నాయకులు గుర్రప్ప, రామాంజనేయులు, మారెన్న, తులసీరామయ్య, వేణుగోపాల్ పాల్గొన్నారు.

చంద్రన్న వైద్య శిబిరాలు

చాగలమర్రి, జనవరి 4: మండలంలోని శెట్టివీడు, చింతలచెరువు గ్రామాల్లో చంద్రన్న వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలలో వైద్యాధికారి భార్గవి ప్రజలకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లింగారెడ్డి, రమణమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఉయ్యాలవాడ, జనవరి 4: మండల పరిధిలోని మాయలూరు-జమ్మలమడుగు జాతీయ రహదారిపై రైల్వే బ్రిడ్జి వద్ద అధిక లోడుతో వెళ్తున్న 9 ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్లకు లైసెన్స్‌లు, ఆర్సీలు, ఇన్సూరెన్స్ తదితర పత్రాలు లేని వారికి రూ. 25,280 జరిమానా విధించామని ఎస్‌ఐ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు పాటించకుంటే వాహనాలు సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు.

చౌక దుకాణం ప్రారంభం

చాగలమర్రి, జనవరి 4: మండలంలోని పెద్దవంగలి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన 33వ చౌకదుకాణాన్ని జడ్పీటీసీ నాగమ్మ గురు వారం ప్రారంభించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను కార్డుదారులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రామగురివిరెడ్డి, పుల్లయ్య, పాల షరీఫ్, ఖాదర్‌బాషా, నరసింహుడు, మాజీ ఎంపీటీసీ సుబ్బలక్ష్మమ్మ, నరసింహుడు, డీలర్ మహాలక్ష్మి పాల్గొన్నారు.

కేసుల కొట్టివేత

ఆళ్లగడ్డ, జనవరి 4: పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి దివాకర్ రెండు కేసులను కొట్టి వేశారు. 2009లో శిరివెళ్ల మండలం మహదేవపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రసాద్ ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారన్న ఫిర్యాదు మేరకు శిరివెళ్ల పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ కేసులను విచారించిన జడ్జి సాక్ష్యాధారాలు రుజువు కాకపోవటంతో కొట్టివేస్తూ తీర్పు చెప్పారని కోర్టు వర్గాలు తెలిపాయి.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

11న బనగానపల్లెకు లోకేష్

బనగానపల్లె, జనవరి 4: రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 11వ తేదీ బనగానపల్లెకు రానున్నట్లు టీడీపీ వర్గాలు గురువారం తెలిపారు. జన్మభూమి గ్రామ సభలో ఆయన పాల్గొంటారని, ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని పార్టీ నాయకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావడ సేవ

▸▸ నైవేద్యాలతో వేంకటేశ్వర స్వామి రూపం



నైవేద్యాలతో చేసిన వేంకటేశ్వర స్వామి

కర్నూలు (కల్చరల్), జనవరి 4: పెద్దరంగరాజ వీధిలోని మాలే బాలయ్య సత్రం (వేంకటేశ్వర స్వామి దేవస్థానం)లో గోదా విష్ణు సహస్ర నామ మండలి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధనుర్మాస పూజలు, తిరుప్పావై పాశురాల పఠన కార్యక్రమాల్లో భాగంగా గురువారం తిరుప్పావడ సేవ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజ గుప్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ పూజల్లో భాగంగా వేంకటేశ్వర స్వామి రూపాన్ని నైవేద్యాలతో రూపొందించి విశేష పూజలు నిర్వహించారు. టీటీడీ వేద పండితులు ఎస్. అనంతకుమార్, శ్రీనివాసాచార్యులు, దేవాలయ అర్చకుడు సురేశ్‌శర్మ శాస్త్రోక్తంగా ఈ పూజలు చేపట్టారు. గురువారం వేకువజాము నుంచి ఆరంభమైన ఈ పూజలు మధ్యాహ్నం వరకు కొనసాగాయి. తిరుప్పావై సేవలో భాగంగా విష్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనధారణ చేశారు. ఏటా తిరుమలలో స్వామివారికి చేపట్టే నిత్యోత్సవం, పక్షోత్సవం, మాసోత్సవం, సంవత్సరోత్సవాల్లో జరిగేలా స్వామివారికి నివేదన, ప్రసాదలోప ప్రాయశ్చిత్తం కోసం తిరుప్పావడ సేవ నిర్వహించారు. స్వామివారి సేవల్లో లింగం రవికుమార్, పెరుమాళ్ల సుబ్రహ్మణ్యం,పెట్నికోట వేణుగోపాల్ కుటుంబ సభ్యులు, మండలి ప్రతినిధులు వేమల జనార్దన్, పాలాది సుబ్రహ్మణ్యం, కే చంద్రశేఖర్, తల్లం సురేష్, ఆనంద్, మహేశ్వర రెడ్డి, జయశేఖర్, మాజీ కార్పొరేటర్ విఠల్ శెట్టి పాల్గొన్నారు.

7 నుంచి ధార్మిక ఉపన్యాసాలు

కర్నూలు (కల్చరల్), జనవరి 4: ఉద్యోగ నగర్‌లోని వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం, కృష్ణ నగర్‌లోని తెలుగు పద్య కళాస్రవంతి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి ధనుర్మాస ధార్మిక ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ, పద్య కళాస్రవంతి ప్రతనిధులు తెలిపారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 10 వరకు కొనసాగుతాయని, ప్రతిరోజూ సాయంత్రం 6.15 గంటల నుంచి రాత్రి 7.45 గంటల వరకు దేవస్థాన ధ్యాన మందిరంలో ఉంటాయని తెలిపారు. 7న సాయంత్రం ధనుర్మాస వైశిష్ట్యం- ఆముక్తమాల్యద అనే అంశంపై జీ బాలన్న కవి ప్రసంగిస్తారని తెలిపారు. 8న సాయంత్రం భాగవతం-ప్రహ్లాద చరిత్ర అనే అంశంపై సిల్వర్ జూబ్లీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ దండెబోయిన పార్వతీ దేవి ప్రసంగిస్తారని, 9న భాగవతం-గజేంద్రమోక్షంపై ఆర్‌యూ తెలుగు శాఖ ఆచార్యులు పురోహితం శ్రీనివాసులు, 10న భాగవతం-వామన చరిత్ర అనే అంశంపై రాచర్ల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ సురేష్ కుమార్ ప్రసంగిస్తారని తెలిపారు. భక్తులు, సాహితీ అభిమానులు కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

పంట	వచ్చింది	కనిష్ఠం	గరిష్ఠం
వేరుశనగ	180	2052	4100
ఆముదం	195	3700	3976
ఉల్లి	76	1050	3660
ఎండుమిర్చి	18	1960	8406
శనగ	5	2890	4180
కందులు	47	4230	4392
మొక్కజొన్న	15	1205	1235

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	10709	3600	5296
వేరుశనగ	1038	2111	3970
ఆముదం	201	3339	3918
పొద్దుతిరుగుడు	28	2771	2861

'సీపీఎస్ రద్దుకు ఐక్యంగా పోరాడాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎస్ సాధన సమితి జిల్లా కన్వీనర్ వెంగళ్‌రెడ్డి

కర్నూలు(కలెక్టరేట్) జనవరి 4: సీపీఎస్ విధానం రద్దుకు ఐక్యంగా పోరాడాలని సీపీఎస్ సాధన సమితి కన్వీనర్ వెంగళ్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్‌లోని పశు సంవర్ధకశాఖ సమావేశ భవనంలో ఏపీజేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఉద్యోగులకు పెన్షన్ భద్రత ఉండాలంటే సీపీఎస్ విధానం రద్దు తప్పనిసరి అని పేర్కొన్నారు. 2004 తర్వాత ఉద్యోగాలు పొందిన వారికి మాత్రమే కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బట్టి ఓపీఎస్‌లకు పెన్షన్ విధానాన్ని రద్దు చేసే అవకాశం ఉందని జీవోలో పొందుపరిచారని గుర్తు చేశారు. అనంతరం జిల్లాలో సీపీఎస్ సాధన సమితిని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ఏపీజేఏసీ జిల్లా అధ్యక్షుడు వెంగళ్‌రెడ్డి, పశుసంవర్ధకశాఖ, వ్యవసాయశాఖ, పంచాయతీరాజ్, యుటీఎఫ్, పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్, ఎస్‌టీయూ, డీటీఎఫ్, ప్రభుత్వంచే గుర్తింపు పొందిన 10 ఉపాధ్యాయ సంఘాలతో పాటు మరో ఐదు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈ సమితిలో సభ్యులుగా ఉన్నారు. 9వ తేదీన జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయిలో ధర్నాలు నిర్వహించాలని, జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని బహిష్కరించి ఉద్యోగులంతా ధర్నాలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో ఏపీజేఏసీ జిల్లా కార్యదర్శి జవహర్, ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ సంఘం జిల్లా అధ్యక్షుడు వై.నాగేశ్వరరావు, నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

21 మంది డిప్యూటీ సర్వేయర్ల నియామకం

కర్నూలు(కలెక్టరేట్), జనవరి 4: సర్వే భూ రికార్డుల కార్యాలయశాఖ ఏడీ కె. చిన్నయ్య గురువారం 21 మంది డిప్యూటీ సర్వేయర్లకు నియామక పత్రాలు అందజేశారు. వీరికి మంగళవారం సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి కావడంతో, గురువారం జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు ఏడీ నియామక పత్రాలను అందజేశారు. సర్వే శాఖ సూపరింటెండెంట్, సర్వేయర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి నియామకపత్రాలు అందజేసిన వారిలో ఉన్నారు.



డిప్యూటీ సర్వేయర్లకు నియామకపత్రాలు అందజేస్తున్న సర్వే ఏడీ కె.చిన్నయ్య

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత: ఆర్‌యూ వీసీ



ర్యాలీలో మాట్లాడుతున్న ఆర్‌యూ వీసీ నరసింహులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 4: మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ వై.నరసింహులు పేర్కొన్నారు. ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం విశ్వవిద్యాలయంలో మన చెట్లు - మన యూనివర్సిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్సిటీలోని చెట్లకు చెదలు పట్టకుండా సున్నం వేస్తామని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేంద్ర తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అమర్‌నాథ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్యామల, అధ్యాపకులు, పాల్గొన్నారు.

కర్నూలు సినిమా గైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: జవాన్, హలో, ఖాకీ, టైగర్, ఎంసీఎ, **శ్రీరామ:** హలో, **రాజ్:** ఎంసీఎ, **వెంకటేష్ కాంప్లెక్స్:** రాజుగారి గది 2, మహానుభావుడు, జై లవకుశ, **భరత్ కాంప్లెక్స్:** మళ్లీ రావా, హలో, టెన్ **విక్టరీ:** రాజా ది గ్రేట్

సేవలేని కేంద్రాలు



కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 4: వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఏపీఎస్‌పీడీసీఎల్) విద్యుత్ సేవలను మీసేవా కేంద్రాలకు అప్పగించింది. దీని కోసం అప్పటి దాకా జిల్లాలోని 18 విద్యుత్ వినియోగదారుల సేవా కేంద్రాలను (సీఎస్‌సీ సెంటర్లను) మూసి వేసింది. మీసేవా కేంద్రాల ద్వారానే వినియోగదారులకు సంస్థ సేవలు అందించాలనుకుంది. అంతేకాకుండా మీసేవా కేంద్రాలు గ్రామ గ్రామాల్లో ఉండటం వలన సేవల్లో వేగం పెరుగుతుందని సంస్థ యాజమాన్యం తలచింది. విద్యుత్ సేవలందించడంలో ఎలాంటి అనుభ వం లేని మీసేవా కేంద్రాలకు అప్పగించడంతో వినియోగదారు లకు మేలు జరగకపోగా అంతులేని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటిని నివారించలేక మీసేవా కేంద్రాల నిర్వాహకులు, విద్యుత్ అధికారులు తలపట్టుకొని కూర్చుంటున్నారు. ఎటు తిరిగినా తమపై పని భారం పడుతోందని అంటున్నారు. మీసేవా కేంద్రాల నిర్వాహకులకు సెక్షన్ అధికారులు ముందస్తు శిక్షణ ఇచ్చి ఉంటేనే బాగుండేదని పలువురు అంటున్నారు. మీసేవా కేంద్రాల ద్వారా అంచనా అవసరం లేని గృహ, వాణిజ్య, సాధారణ, ప్రార్థనాలయాలు, అంచనా విలువలతో వాణిజ్య, పారిశ్రామిక, కుటీర పరిశ్రమలు, వ్యవసాయ, వీధి దీపాలు, పీడబ్ల్యూఎస్ అండ్ ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్‌టీఆర్ జలసిరి, తాత్కాలిక సరఫరా వంటి వాటికి నూతన కనెక్షన్లు మంజూరు చేయడం సేవలందించాలి. అదే విధంగా అదనపు లోడు, లోడు తగ్గింపు, బిల్లులో తప్పుడు వివరాలు, బిల్లు చెల్లింపుల్లో తప్పుడు నమోదు, ఎస్‌డీ/ఎస్‌సీ/బీబీ/బకాయిల వివాదాలు, మీటరు కాలిపోవడం, మీటరు వేగంగా తిరగడం, మీటరు ఆగిపోవడం, నెట్ మీటరింగ్, మీటరు నిదానంగా తిరగడం, మీటరు దెబ్బతినడం, సీలు లేక పోవడం/ సీలు తెగిపోవడం వంటి సమస్యలను మీసేవాలోనే నమోదు చేసుకోవాలి. అంతేకాకుండా క్యాటగిరి మార్పిడి, పేరు బదలాయింపు, ఒకే ప్రాంగణంలో సర్వీసు బదలాయింపు, విద్యుత్ స్తంభం మార్పిడి, విద్యుత్ లైన్ మార్పిడి, సర్వీసు తొలగింపు/శాశ్వత తొలగింపు, చిరునామాల సవరణ, అదనపు స్తంభాల అవసరం, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి, వేరే ప్రాంగణానికి సర్వీసు మార్పిడి, 24 గంటల సరఫరా, సర్వీసు ఏకీకరణ వంటి 44 రకాల సేవలను మీసేవా కేంద్రాల ద్వారా వినియోగదారులకు అందించాలి. ప్రతి సేవకు కాలపరిమితి కూడా నిర్ణయించి మీసేవాకు అప్పగించారు.

అందించాల్సిన సేవలు

- మీసేవా నిర్వాహకుల అనుభవరాహిత్యమే కారణం
- సీఎస్‌సీ సెంటర్ల మూసివేత.. ఈసేవా కేంద్రాలకు విద్యుత్ సేవల అప్పగింత
- ఇబ్బందుల్లో విద్యుత్ వినియోగదారులు

ఇబ్బందులు - అదనపు భారం

- మీసేవా నిర్వాహకులకు 44 రకాల సేవలపై ఏ మాత్రం అవగాహన, శిక్షణ లేదు.
- బిల్లుల ఎస్టిమేషన్ ఎలా వేయాలి, ఎంత వేయాలి అనేవి తెలియదు. ఇష్టానుసారంగా ఫీజులు వేస్తున్నారు.
- గతంలో కేవలం రిజిస్ట్రేషన్‌కు రూ. 5 నుంచి రూ. 25 మాత్రమే ఫీజు ఉండేది. అయితే ప్రస్తుతం సర్వీసు చార్జ్ రూ. 35లు, మీసేవా కేంద్రాల నుంచి సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు సంస్థకు పంపడానికి కొరియర్ చార్జి రూ. 50 వినియోగదారులు చెల్లించాలి. అంతేకాకుండా ఆన్‌లైన్ డాక్యుమెంట్లు స్కాన్ చేసి పెట్టడానికి స్కానింగ్‌కు మళ్లీ స్కానింగ్ చార్జీలు వినియోగదారులకు అదనపు భారం పడుతుంది. దీనిపై మీసేవా కేంద్రాలు ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి.
- ఇక పోతే డాక్యుమెంట్ల ఒరిజినలా, తప్పుడు సర్టిఫికెట్లా అనేవి తెలియడం లేదు. ఒక వేళ కనెక్షన్ ఇచ్చిన తర్వాత తప్పుడు డాక్యుమెంట్లు సమర్పిస్తే, ప్రతివాదులు కోర్టుకెళ్లే అవకాశం ఉందని విద్యుత్ అధికారులే చెబుతున్నారు.
- బిల్లుల చెల్లింపులు మీసేవా ద్వారా చెల్లించాలి. అయితే లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాలకు, పరిశ్రమలకు చెందిన వాటిని చెల్లించాలంటే మీసేవా కేంద్రాల వారు బ్యాంకు అకౌంట్లలో మినిమమ్ బ్యాలెన్స్ లక్షల్లో ఉండేటట్లు చూసుకోవాలి. అంతేగాక బిల్లు చెల్లింపునకు ఆధార్ తప్పని సరి. ప్రభుత్వ బిల్లులు చెల్లింపు ఆధార్‌కార్డు ఉండదు. ఎలా చెల్లించాలనే సందిగ్ధం అందరికి ఉంటుంది. ఇన్ని సమస్యల మధ్య మీసేవా కేంద్రాలకు విద్యుత్ సేవలు అప్పగించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా విద్యుత్ వినియోగదారులపైనే అధిక భారం పడుతుందని పలువురు చెబుతున్నారు.

శిక్షణ ఇచ్చి ఉంటే బాగుండేది



విద్యుత్ సంస్థ దాదాపు 46 రకాల సేవలను మీసేవా కేంద్రాలకు అప్పగించింది. అయితే వీటి గురించి చాలా మంది నిర్వాహకులకు అవగాహన లేదు. వినియోగదారులు అడిగే సందేహాలకు జవాబివ్వలేకపోతున్నారు.

- పృథ్వీరాజ్, మీసేవా నిర్వహకుడు

శిక్షణ ఇస్తాం



వినియోగదారుల సౌకర్యం కోసం సేవలను మీసేవా కేంద్రాలకు అప్పగించారు. ఇప్పటికే మీసేవా కేంద్రాల నిర్వహకులకు శిక్షణ తరగతులు నిర్వహించాం. మరోసారి అవగాహన తరగతులు నిర్వహిస్తాం. వినియోగదారులకు ఎదురయ్యే సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

- భార్గవరాముడు, విద్యుత్ ఎస్ఈ

సున్నా మిస్సయింది



- టెండర్ దరఖాస్తులో జై బాలాజీ ఏజెన్సీ మాయలు
- ఆరు నెలలుగా అందని జీతాలు
- పెద్దాసుపత్రి సెక్యూరిటీ గార్డుల దుస్థితి

కర్నూలు(హాస్పిటల్), జనవరి 4: 180 మంది సెక్యూరిటీ గార్డుల జీతాలు రూ.1.80 లక్షలు. అంటే ఒక్కో ఉద్యోగి జీతం వెయ్యి రూపాయలు. ఇదేం లెక్క? ఒక్క క్షణం బుర్రపెడితే తెలుస్తుంది. కానీ అధికారులకు అంత తీరిక లేనట్లుంది. ఓపిక అసలే లేనట్లుంది. కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీ గార్డులకు దర్జ్ పార్టీ వేసిన టెండర్ ఇది. అప్పటి ఆసుపత్రి అధికారులు ఆలోచించకుండా తక్కువ కోట్ చేసిన ఆ ఏజెన్సీకి కాంట్రాక్టును కట్టబెట్టారు. జైబాలాజీ సెక్యూరిటీ సర్వీసు ఏజెన్సీ మోసం, అధికారుల లెక్కలేనితనం వెలసి ఆరునెలలుగా సెక్యూరిటీ గార్డులు ఆకలికేకలు పెడుతున్నారు.

రూ.1.80 లక్షలకు బిడ్

180 మంది సెక్యూరిటీ గార్డులకు కలిపి రూ.18 లక్షలకు వేయాల్సిన టెండర్ రూ.1.80 లక్షలకు వేసి తిరుపతికి చెందిన జైబాలాజీ సెక్యూరిటీ ఏజెన్సీ బిడ్‌ను దక్కించుకుంది. అంటే ఒక్కొక్కరికి నెలకు జీతం రూ.1000. ఆసుపత్రిలో 67 మంది సెక్యూరిటీ గార్డులుండగా, ఈ సంఖ్యను కొత్త ఏజెన్సీ సంస్థ అయిన జై బాలాజీ సెక్యూరిటీ సంస్థ 180కి పెంచింది. ఇందులో 10 మంది మహిళ సెక్యూరిటీ గార్డులు, మేనేజర్లు, సెక్యూరిటీ గార్డులు ఉన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ కలిపి రూ.10వేలు జీతం ఏజెన్సీ ఇస్తామన్నారు. పదివేల జీతాల ప్రకారం 180 మందికి 18 లక్షలవుతుంది. జై బాలాజీ సెక్యూ రిటీ సంస్థ రూ.1.80 లక్షలని రాసేస్తే అధికారులు ఆమోదం తెలిపారు.

ఆరు నెలలుగా జీతాలు లేవు



ఆరు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదు. పిల్లలను చదివించుకోవడం కష్టమైపో యింది. ఇల్లు గడవడం కష్టమై పోయింది.

- వెంకటరాముడు, సెక్యూరిటీ గార్డు, కల్లూరు

పిల్లలకు ఇంటికి పంపించారు



స్కూల్ ఫీజు కట్టకపోవడంతో పిల్లలను ఇంటికి పంపించారు. అప్పులు చెల్లించాలని ఒత్తిడి పెరిగింది. అప్పులు తీర్చేందుకు వేరే పనులకు వెళుతున్నాం.

- భాస్కర్, సెక్యూరిటీ గార్డు

జీతాలు త్వరలో వస్తాయి



టెక్నికల్ సమస్య వల్ల జీతాలు ఆలస్య మవుతున్నాయి. త్వరలో సెక్యూరిటీ గార్డులకు జీతాలు వచ్చే అవకాశం ఉంది. వీరి జీతాల గురించి, డీఎంఈకి ఫిర్యాదు చేశాం. కనీసం సంక్రాంతి పండుగకైనా జీతాలు వేయాలని ఏజెన్సీ వారిని కోరాం.

- డాక్టర్ పి.చంద్రశేఖర్, సూపరింటెండెంట్, ప్రభుత్వాసుపత్రి, కర్నూలు

శుభ్రత మరిచారు!



ఈ చిత్రంలో కనిపిస్తున్నది పెద్దహోతూరు గ్రామంలోనిది. 4 వేల మందికి పైగా జనాభా ఉంది. ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మించినా మంచినీటి సరఫరా కావడం లేదు. దీంతో 15 ఏళ్ల క్రితం నిర్మించిన చిన్న ట్యాంక్ ద్వారే గ్రామానికి నీరందిస్తున్నారు. అయితే ట్యాంక్ నెలకోసారి శుభ్రం చేస్తుండడంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. నీటిలో ఒండ్రుమట్టి వస్తోందని గ్రామస్థులు ఉచ్చీరమ్మ, లక్ష్మి, ఈరమ్మ వాపోయారు. నిరుపయోగంగా ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ ద్వారా గ్రామంలో నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. గ్రామాల్లో అధికారుల సమావేశాలు ఉన్నప్పుడే నీరు వస్తుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆదోని న్యూస్‌నెట్‌వర్క్, జనవరి 4: జీవజలం.. కలుషితమవుతోంది. సరఫరాలో నిబంధనల్ని పూర్తిగా విస్మరిస్తున్నారు. చాలా పంచాయతీల్లో నీటి ట్యాంకుల శుభ్రతను గాలికొదిలేశారు. పదిహేను రోజులకోసారి శుభ్రత అన్న మాటను మర్చిపోయారు. కొన్ని చోట్ల నీటి ట్యాంకుల మెట్లు శిథిలావస్థలో ఉన్నాయి. ఏ రోజు శుభ్రం చేశామో తేదీతో సహా రాయాల్సి ఉన్నా ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడలేదు. కొన్ని పంచాయతీల్లో అసలు క్లోరోస్కోప్ కిట్లు కూడా లేని పరిస్థితి. ఆయా పంచాయతీల్లో కార్యదర్శులను అడిగితే ఈ మధ్యనే శుభ్రం చేశామని చెబుతున్నా.. అదే గ్రామంలో ట్యాంకు పక్క ఇంట్లో అడిగితే ఎక్కడానికి మెట్లే బాగాలేవని, శుభ్రం ఎప్పుడు చేస్తారని అన్న ప్రశ్నలు వస్తున్నాయి.

- క్లోరినేషన్‌ను విస్మరించిన యంత్రాంగం
- ప్రతి 15 రోజులకోసారి శుభ్రత ఒట్టిమాటే
- పథకాల నిర్వహణపై కొరవడిన పర్యవేక్షణ
- కలుషిత నీటితో వ్యాధులు ప్రబలే ప్రమాదం

బాధ్యత మరుస్తున్న పంచాయతీ సిబ్బంది

ప్రజల ఆరోగ్యంపై బాధ్యత వహించాల్సిన అధికారులు, పాలకులు.. పరిస్థితి చేయిదాటిపోతే అది తన బాధ్యత కాదంటూ తప్పుకుంటున్నారు. వీరిలో కార్యదర్శులు, సర్పంచులు, పారామెడికల్ సిబ్బంది కూడా ఉన్నారు. క్లోరినేషన్ ఇటీవలే చేశామంటూ వారు, క్లోరోస్కోప్ కిట్లు ఉంటే చేసేవారమని వీరు చెప్పుకుంటూ వస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని చేసే బ్యాక్టీరియాను నశింపజేయడానికి తాగునీటిలో వాడేది క్లోరినేషన్. ఏటా దీని కోసం ప్రభుత్వం కోట్లు వెచ్చించినా ఫలితం లేకుండా పోతోంది. అనారోగ్య సమస్యలు నీటి ద్వారానే తలెత్తుతున్నాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అసలేం చేయాలి..?

- నీటిలో బ్యాక్టీరియాను నశించడానికి రోజూ ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసి తీరాలి. 10 వేల లీటర్లకు 25 గ్రామాల బ్లీచింగ్ కలపాలి.
- గ్రామాల్లో పైపులైన్ ద్వారా గృహాలకు నీరు సరఫరా చేసేటప్పుడు మార్గమధ్యలో కలుషితమయ్యే ఆస్కారం ఉటుందని క్లోరోస్కోప్ యంత్రాలతో కొళాయిల వద్ద తాగునీటి పరీక్షలు చేయించాలి.
- ఓవర్‌హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాలి. ఇది అందరికీ తెలిసే విధంగా క్లోరినేషన్ ఎప్పుడు చేశారో.. మళ్లీ ఎప్పుడు చేస్తారో.. స్పష్టంగా రాయాలి.
- నీటి పరిశుభ్రత కమిటీలను ఏర్పాటు చేయాలి. కమిటీల్లో సర్పంచు, కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, యువతను భాగస్వామ్యం చేయాలి.



● ఈ ఫొటోలో కనిపిస్తున్నది ఆదోని మండలం ఇస్వీ గ్రామానికి చెందిన ఓవర్ హెడ్ ట్యాంక్. ఈ ట్యాంక్ నుంచి 400 కుటుంబాలకు పైగా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ట్యాంక్ శుభ్రత మాత్రం మరిచారు. వారంలోపు శుభ్రం చేయకపోతే ట్యాంక్ నుంచి సరఫరా అయ్యే తాగునీటిలో పురుగులు వస్తాయని ఎస్సీ కాలనీకి చెందిన కొంత మంది పేర్కొంటున్నారు. అధికారులకు విన్నవించినా పట్టించుకోరని ఆరోపించారు. ఎప్పుడూ శుభ్రం చేసిన దాఖలాలు లేవు. పురుగులు వచ్చినప్పుడు మాత్రం నెలకో, రెండు నెలలకో ట్యాంక్‌లోకి 20 గ్రాములు బ్లీచింగ్ పౌడర్ చల్లేసి వదిలేస్తున్నారు. పూర్తిగా కడిగి, ఆ నీటిని పూర్తిగా ట్యాంక్ నుంచి కిందికి పోనించాక మరోసారి ట్యాంక్‌కు నీటిని నింపి కాలనీలకు సరఫరా చేయాల్సి ఉంది. శుభ్రం చేసినట్లు తేదీలు సైతం రాయడం లేదు.




● ఈ చిత్రంలో కనిపిస్తున్న ట్యాంక్ ఆలూరు పట్టణంలోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలోనిది. ఈ ట్యాంక్ ద్వారా కోయనగర్, ఉపాధ్యాయనగర్, ఎన్జీవోస్ కాలనీల్లోని 500 కుటుంబాలకు నీరు సరఫరా అవుతుంది. లక్ష లీటర్ల సామర్థ్యం కలిగి ఉన్న ఈ ట్యాంక్‌ను ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించారు. అధికారుల లెక్కల ప్రకారం 15 రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేయాలి. పైకి ఎక్కేందుకు ఉన్న ఇనుప మెట్లు విరిగిపోవడంతో ట్యాంక్‌ను శుభ్రం చేసే పరిస్థితి లేదు. ట్యాంక్ వద్ద ఎప్పుడు శుభ్రం చేయాలన్న తేదీలను కూడా రాయాలి. అక్కడ చూస్తే నెలన్నర క్రితం శుభ్రం చేసినట్లు తేదీలు కనిపిస్తున్నాయి. మెట్లు విరిగిపోయినా తాడుతో పైకిఎక్కి 15 రోజులకోసారి శుభ్రం చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.



ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో శుభ్రపరచిన తేదీలు పాత తేదీలు ఉన్న దృశ్యం

హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో 2,500 జనాభా ఉంది. ఇక్కడ ప్రజలకు శుద్ధి చేసిన నీటి విడుదలకు ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించారు. అది నిరుపయోగంగా మారింది. శుభ్రపరచిన దాఖలాలుకానీ, ఆ ట్యాంక్ ద్వారా నీటిని మళ్లించిన రోజులుగానీ లేవని గ్రామస్థులు చెబుతున్నారు. చింతకుంట జలాశయం నుంచి శుద్ధి చేయకుండా ట్యాంక్‌ను శుభ్రపరచకుండా నీటిని సరఫరా చేయడంతో రోగాలపాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాలహర్వి మండలంలోని ఏ గ్రామంలోనూ ట్యాంకులను శుభ్రపరచడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.



హాలహర్వి మండలం చింతకుంట గ్రామంలో నిరుపయోగంగా ఓవర్‌హెడ్ ట్యాంక్



నేమకల్లులో శుభ్రం చేయని ట్యాంక్

చిప్పగిరి మండలం నేమకల్లులో దాదాపు 6 నెలలుగా ఓవర్‌హెడ్ ట్యాంక్‌కు, మినీ ట్యాంక్ శుభ్రానికి నోచుకోలేదని గ్రామానికి చెందిన వీరభద్ర, బి.సుంకన్న, తిప్పేస్వామి ఆరోపించారు. నేమకల్లు గ్రామంలో 400 కుటుంబాలకు గాను 1600 మంది నివసిస్తున్నారు. గ్రామానికి చింతకుంట రిజర్వాయర్ నుంచి 20 రోజులైనా నీటి సరఫరా జరగడం లేదని, ట్యాంక్ పాచుపట్టడంతో కలుషిత నీటిని తాగుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామసభ పెట్టినప్పుడు మాత్రమే నీరు ఇస్తున్నారని, గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఉండడంతో చింతకుంట రిజర్వాయర్ నీరు ఇచ్చారని వారు తెలిపారు.



ఆస్పరి మండలం హలిగేర గ్రామంలోని ఓహెచ్ ఎస్ఆర్ ట్యాంక్ ఇది. రెండు నెలలుగా ఈ ట్యాంక్‌ను శుభ్రం చేయకపోవడంతో నీరు కలుషితమయ్యాయి. ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంక్‌ను 15 రోజులకోసారి శుభ్రం చేయాల్సి ఉండగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ట్యాంక్‌పై శుభ్రం చేసిన తేదీ.. శుభ్రం చేయాల్సిన తేదీలు ఎక్కడా లేవు. ఒక్క హలిగేర గ్రామంలోనే కాదు మండలంలోని అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. శుభ్రం చేయని తాగునీటిని తాగుతుండడంతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు.

శివదీక్ష.. మహోన్నతం

- నియమబద్ధ జీవితమే శివారాధన
- 4వ తేదీ నుంచి ప్రారంభమైన మండల దీక్షలు
- నేటి నుంచి అర్ధ మండల దీక్షలు



శివదీక్ష స్వీకరిస్తున్న దృశ్యం


గోనెగండ్ల, జనవరి 4: దీక్షలలో శివ దీక్ష అత్యుత్తం. అతి ప్రాచీనం. శివారాధన గురించి వేదాల్లో, పురాణాల్లో గొప్పగా చెప్పారు. బాదామి చాళుక్యరాజు మొదటి విక్రమాదిత్యుడు సుమారు క్రీ.శ.660లో మండల శివదీక్షను స్వీకరించినట్లు ఆధారాలు ఉన్నాయి. ఈ వివరాలుగల రాగి శాసనం అలంపూర్ ఆది శంకరచార్యులు, సిద్ధ నాగార్జునడు మొదలైన వారెందరో పూజించిన జ్యోతిర్లింగాల్లో ఒకటి మల్లికార్జున మహా లింగం. మల్లన్న సన్నిధిలో శివదీక్ష తీసుకోవడం ఆనవాయితీ. సంస్కృత గ్రంథాల్లోనగాక తెలుగు, కన్నడ, తమిళ గ్రంథాల్లో కూడా శివదీక్ష గురించి చాలా వివరాలు ఉన్నాయి.

దీక్షా కాలం

శివదీక్షకు మండల కాలం (40రోజులు) ఉత్తమమైనదని, అర్ధమండలం (21రోజులు) మధ్యమమైనదని అంటారు. ఏ దీక్ష అయినా శివరాత్రి నాడే విరమణ చేయాలి. అదీ జ్యోతిర్లింగస్థానమైన శ్రీశైల మహాక్షేత్రంలో మహా శివరాత్రి నాటి లింగోద్భవ కాలం తరువాత స్వామివారి పాదదర్శనం చేసుకొని దీక్ష విరమించాలి. మండల దీక్ష ఈ నెల 4వ తేదీనాడు మొదలయ్యాయి. అర్ధ మండల దీక్షలు ఈనెల 24 నుంచి ఆరంభమవుతాయి.

ఇరుముడి

జ్యోతిర్మయుడైన స్వామి సన్నిధికి బయల్దేరే వారు స్థానిక శివాలయంలో గురుస్వామి చేత, అర్చకుల చేత ఇరుముడి కట్టించుకొని శిరస్సున దాన్ని ధరించాలి. గోధుమవర్ణం గల సంచిలో తేనె, నెయ్యి, చక్కెర, గంధం, విభూతి, కుంకుమ, బియ్యం, మూడు టెంకాయలు, అగరుబత్తి, బిల్వాదళాలు, 11 రూపాయి నాణేలు ఇరుముడిలో ధరించాలి. శ్రీశైల క్షేత్రాన్ని చేరుకున్నాక ఆ పూజ ద్రవ్యాలను స్వామి వారికి సమర్పించాలి.



1937లో లభించిన రాగి శాసనం

శివదీక్ష నియమాలు

1. మొదటిసారిగా శివదీక్ష స్వీకరించిన వారు గోధుమ రంగు గల వస్త్రాలు ధరించాలి. గురుస్వాములుగా వ్యవహరించే వారు నీలిరంగు వస్త్రములు ధరించవలెను.
2. సూర్యోదయం, మధ్యాహ్నం, సాయంకాలంలో పూజ చేయాలి.
3. కామోద్రేకాలను, వినోద కార్యక్రమాలను వదిలిపెట్టి వీలైనంత మౌనం పాటించాలి.
4. అష్టోత్తర శతనామ పూజలు చేయడం వీలుకాని వారు బిల్వాష్టకంతో పూజించి శివ పంచాక్షరిని కనీసం 108సార్లు జపించాలి.
5. ఒక్క పూట భోజనం, నేలపై పడుకోవడం నియమం.
6. సూర్యోదయ, సూర్యాస్తమయాలకు పూర్వమే చన్నీటి స్నానం చేయాలి.
7. మగవారు వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ దీక్షను పాటించవచ్చు.
8. నిర్మలమైన మనస్సుతో పూజ చేసి రుద్రాక్ష మాల, విభూతి, కుంకుమ ధరించవలెను.
9. ధూమపానం, మద్యపానం, మాంసాహారం వగైరా విడిచిపెట్టాలి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్న తనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.

పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



పులకరించిన చేనేతపురి

- వైభవంగా నీలకంఠేశ్వరుడి రథోత్సవం
- తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- హాజరైన డిప్యూటీ సీఎం, ప్రముఖులు


రథం ముందు హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

ఎమ్మిగనూరు, జనవరి 4: ఎమ్మిగనూరులో నీలంఠేశ్వరుడి రథోత్సవం గురువారం కమనీయంగా సాగింది. మహారథోత్సవానికి పట్టణంలోని రెండు ప్రధాన కుటుంబాల నుంచి పార్వతీపరమేశ్వరుల విగ్రహాలతో పూర్ణకుంభాలను ఊరేగింపుగా తీసుకుని వచ్చారు. అలాగే స్వామివారిని ఆలయం నుంచి పల్లకిలో ఊరేగింపుగా తేరుబజారు ప్రాంతానికి తరలించారు. రథం ముందు వేదపండితులు హోమం నిర్వహించి ఉత్సవమూర్తులను రథంపై ఆశీనులను చేశారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రథాన్ని ముందుకు లాగి సాగనంపారు. భక్తులు గొలుసులు పట్టుకుని రథశాల నుంచి మార్కండేయ స్వామి ఆలయం వరకు, అక్కడి నుంచి యథాస్థానానికి రథాన్ని లాగి మొక్కులు తీర్చుకున్నారు. మహారథోత్సవానికి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి కూడా భారీగా హాజరయ్యారు. ఈవో రామాంజినేయులు, ధర్మకర్తలు నీలకంరప్ప నాగరాజు ఆధ్వర్యంలో రథోత్సవం సాగింది.

రథోత్సవానికి హాజరైన ప్రముఖులు

డిప్యూటీసీఎం కేఈ కృష్ణమూర్తి, కర్నూలు ఎంపీ బుట్టారేణుక, కేంద్ర మాజీమంత్రి కోట్లజయసూర్యప్రకాశ్‌రెడ్డి, వాల్మీకి/బోయ ఫెడరేషన్ ఛైర్మన్ బీటీ నాయుడు, కర్నూలు ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మల్లికార్జున రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు రథోత్సవంలో పాల్గొన్నారు.



రథోత్సవానికి హాజరైన డిప్యూటీ సీఎం కేఈ, ఎంపీ బుట్టారేణుక, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, మాజీ కేంద్రమంత్రి కోట్ల



అశేష జనవాహినితో నిండిన తేరుబజారు, గొరవయ్యల నృత్యం

కర్నూలు సిటీ

2,324 కొత్త రేషన్ కార్డులు

కర్నూలు(కలెక్టరేట్) జనవరి 4: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా రెండో దఫాలో 2,324 కొత్త రేషన్ కార్డులు జిల్లాకు మంజూరయ్యాయి. మొదటి దఫాలో 2979 కార్డులు మంజూరు కాగా... రెండో దఫాలో గురువారం 2324 కొత్తరేషన్ కార్డులు మంజూరయ్యాయి. ఇందులో నందికొట్కూరు 804, పెద్దకడ బూరు 218, ఆదోని 193, నందవరం 149, కర్నూలు 103 అధికంగా మంజూరయ్యాయి

సంక్షిప్తం

'ఉద్యోగం ఇవ్వండి'

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 4: నందవరం గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఒక ఎకరా పొలం ఇచ్చామని, అందుకు తమ పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలంటూ నందవరం గ్రామానికి చెందిన వెంకటరాముడు అనే రైతు విద్యుత్ శాఖకు విన్నవించాడు. విద్యుత్ భవన్‌లో ఎస్‌ఈ భార్గవరాముడిని ఆయన గురువారం కలిశారు. పదేళ్ల క్రితం విద్యుత్ సంస్థ పేరున ఉచితంగా తన పొలాన్ని రిజిస్టర్ చేసి ఇచ్చానన్నారు. అప్పుడు తమ పిల్లలు చిన్నగా ఉన్నారని, ప్రస్తుతం డిగ్రీ చదివిన తన కుమారునికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని ఎస్‌ఈ హామీ ఇచ్చారు.

బకాయిలు వసూలు చేయండి: ఎస్‌ఈ

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 4: ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యుత్ బకాయిలను వసూలు చేయాలని ఎస్‌ఈ భార్గవరాముడు అధికారులను ఆదేశించారు. విద్యుత్ భవన్‌లోని తన చాంబర్‌లో డీఈఈలు, ఏడీఈలతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఆదోని, కర్నూలు, నంద్యాల, డోన్ డీఈఈలను బకాయిల వసూలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీ సేవల్లో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ చౌర్యం నివారించాలని, విద్యుత్ నష్టాలు, విద్యుత్ అంతరాయాలు అరికట్టాలని అన్నారు. విద్యుత్ కనెక్షన్ మంజూరులో సిటిజన్ చార్టర్‌కు అనుగుణంగా నిర్దేశించిన సమయంలో విధులు చేయాలన్నారు. సమావేశంలో ఎస్ఏవో మాత్యనాయక్, డీఈఈలు సాదిక్, నాగప్ప, శ్రీనివాస్, తిరుపతిరావు, చెంచన్న, ఏడీఈలు రంగయ్య, ఖలీల్‌అహమ్మద్, ప్రసాద్, ఓబులేసు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ విడుదల చేస్తున్న నాయకులు

కర్నూలు(ఎక్రైజ్), జనవరి 4: అఖిల భారతీయ యాదవ మహాసభ క్యాలెండర్‌ను స్థానిక యాదవ సంఘం కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ యాదవులు ఐకమత్యంగా తమ హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలని అన్నారు. యాదవులకు ప్రభుత్వం ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. 50 సంవత్సరాలు వయసున్న గొర్రెల కాపరులకు ప్రభుత్వం రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోవు ఎన్నికల్లో రెండు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాజన్ చైర్మన్ శ్రీనివాసులు, సంఘం నాయకులు సదానందస్వామి, సీతారాం, ఓబులేసు, శేషఫణి అయ్యన్న, మద్దిలేటి, అయ్యస్వామి, మహేష్, వెంకట్రాద్రి, భాస్కర్, మధు పాల్గొన్నారు.

హైకోర్టు ఇస్తారా..? ఇవ్వరా..?

▸▸ రాయలసీమ విద్యార్థి పోరాట సమితి

కర్నూలు(న్యూసిటీ), జనవరి 04: శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేస్తారా లేదా అని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాయలసీమ అధ్యక్షుడు రవికుమార్ ప్రభుత్వాన్ని నిలదీశారు. సమితి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ పదవులు, రాజకీయాలు, ఓట్లు, సీట్లు కేంద్ర బిందువుగా పాలనలు జరుగుతున్నాయని, ఈ కారణంగా తరతరాలుగా రాయలసీమకు ప్రజాప్రతినిధులు అన్యాయం చేస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన రాయలసీమకు పరిశ్రమలు, మౌలిక వసతుల ఏర్పాటులో అన్ని ప్రభుత్వాలు మొండిచేయి చూపుతున్నాయని విమర్శించారు.



మాట్లాడుతున్న రవికుమార్

సీమపై వివక్ష చూపితే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రజా హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బీఎస్ నవీన్‌కుమార్, సమితి నాయకులు జంపాల రవికుమార్, బాలు, విద్యాసాగర్, చిన్న సురేష్, రమేష్, గౌడ తదితరులు పాల్గొన్నారు.

'ఎఫ్‌సీ లేటు ఫీజు రద్దు చేయాలి'



ధర్నా చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

కర్నూలు(ఎక్రైజ్), జనవరి 04: ఆటోల ఎఫ్‌సీ లేటు ఫీజు రూ.50 రద్దు చేయాలని ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్ల యూనియన్ నాయకుడు రాధాకృష్ణ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ఉన్న గాంధీ విగ్రహం వద్ద గురువారం ఆటో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ చలానా పేరుతో ఆటో డ్రైవర్లపై జరుపుతున్న దాడులు ఆపాలని అన్నారు. రాజ్యసభలో మోటార్ వెహికల్ యాక్టు బిల్లును ప్రవేశ పెట్టాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసు, ఆర్టీఏ వేధింపులు ఆపాలని అన్నారు. ఆటో వాలాలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. ప్రమాదాలకు ఆటో డ్రైవర్లే కారణమంటూ వేధించడం సబబు కాదన్నారు. ధర్నాలో యూనియన్ నాయకులు రామాంజనేయులు, మాలిక్, మహమూద్, సుధాకర్, వెంకటరాముడు, షంషేర్ పాల్గొన్నారు.

పదోన్నతుల్లో రిజర్వేషన్ రాజ్యాంగ హక్కు

▸▸ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం

కర్నూలు(రాజ్‌విహార్), జనవరి 4: దళితుల సాంఘిక, సామాజిక, ఆర్థిక అసమానతలను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం పదోన్నతుల్లో రిజర్వేషన్ కల్పించిందని ఎస్సీ, ఎస్టీ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్, ట్రాన్స్‌కో నాయకుడు శివకుమార్ అన్నారు. ట్రాన్స్‌కో కార్యాలయంలో గురువారం వారు మాట్లాడారు. రిజర్వేషన్లపై రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా కొందరు బహిరంగ విమర్శలు చేయడం మంచిదికాదని అన్నారు. సమాజంలో అసమానతలను గుర్తించాలని, మానవత్వంతో ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు చేస్తున్నారని, ఉద్యోగుల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదగకుండా మాటల దాడులు చేయడం దురదృష్టకరమని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాయాలనుకోవడం శోచనీయమన్నారు. సమావేశంలో నాయకులు బెగాల్ హుసేనీ, నాగేషులు, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 4: ప్రతి ఇంటికి తప్పని సరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని మున్సిపల్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి కోరారు. గురువారం బహిరంగ మలమూత్ర విసర్జన పూర్తిగా నిర్మూలించాలని కోరుతూ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది చెంబుకు శవయాత్ర నిర్వహించారు. చెంబు వచ్చింది. మరుగు దొడ్డి వచ్చింది అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, పుర పరిపాలక శాఖ జాయింట్ డైరెక్టర్ రమణి, అదనపు కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేషన్ మేనేజర్ చిన్నరాముడు పాల్గొన్నారు.



చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

జడ్పీ చైర్మన్‌కు అభినందన

కర్నూలు(న్యూసిటీ), జనవరి 4: ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడిగా నియమితులైన జడ్పీ చైర్మన్ మల్లెల రాజశేఖర్‌కు జడ్పీ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ చాంబర్‌లో సీఈవో ఈశ్వర్, డిప్యూటీ సీఈవో ప్రతాప్ రెడ్డి, ఏవో భాస్కర్ నాయుడు గురువారం పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అలంకరించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని సీఈవో ఈశ్వర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పీసీ అశ్వినికుమార్, దస్తగిరిబాబు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



అభినందిస్తున్న జడ్పీ సీఈఓ ఈశ్వర్, ఉద్యోగులు,

ఎడ్యుకేషనల్ కిట్స్ పంపిణీ



విద్యార్థినిలకు కిట్స్‌ను అందజేస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయినీ ఎస్.విజయమ్మ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 04: నగర శివారులోని మిలిటరీ కాలనీ జడ్పీ పాఠశాల విద్యార్థులకు అమెరికాకు చెందిన షిర్డిసాయి గగన మందిర్, సెరుడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 20 ఎడ్యుకేషనల్ కిట్స్‌ను అందజేశారు. పాఠశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.విజయమ్మ, సంస్థ ప్రతినిధులు గోర్ల మల్లికార్జున వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని విజయమ్మ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారం అందిపుచ్చుకుని విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. ప్రవాస భారతీయులు హర్ష, రోహిత్, దిర్‌సాలా సహకారం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు ఆపాలి: కేవీపీఎస్



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కేవీపీఎస్ నాయకులు

కర్నూలు(ఎక్రైజ్), జనవరి 4: దళితులపై దాడులకు అడ్డు కట్ట వేయాలని కులవివక్ష పోరాట సమితి నాయకుడు ఆనంద్‌బాబు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట గురువారం దళితులు ధర్నా చేశారు. మహారాష్ట్రలోని కోరేగావ్‌లో ఆధిపత్య వర్గాలు చేసిన దాడులను ఖండిస్తున్నామని అన్నారు. మన రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాల్లో కూడా ఇదే తరహాలో దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలే గుంటూరు, గుట్టపాడు, విశాఖపట్టణం, కర్నూలు జిల్లాల్లో దాడులు జరుగాయని తెలిపారు. గ్రామాల్లో దళితులు జీవించడమే కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు స్వేచ్ఛగా జీవించే హక్కును కోల్పోతున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఈ దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు టీపీ శీలన్న, విద్యార్థి సంఘం నాయకులు రామకృష్ణ, విజయ్, నాగరాజు, ఓబులేసు, బాలయ్య, సాయిబాబ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా సాయినాథుడి రథోత్సవం

కర్నూలు(న్యూసిటీ), జనవరి 04: సాయినాథుడి శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నగరంలోని దక్షిణ షిరిడీ ఆలయంలో గురువారం సాయినాథుడికి రథోత్సవం, పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. సాయి భక్తమండలి ఆధ్వర్యంలో 14వ గురువారం నిర్వహించిన రథోత్సవంలో వందలాదిగా భక్తులు పాల్గొని సాయినాథుడిని దర్శించు కున్నారు.

జాతీయ పోటీలకు నాగేంద్ర

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 4: ఈ నెల 7 నుంచి 17వ తేదీ వరకు మణిపూర్‌లో జరిగే 8వ జాతీయ స్థాయి సీనియర్ హాకీ పోటీలకు జిల్లా వాసి ఎం.నాగేంద్ర ఎంపికయ్యారు. ఎంపిక పట్ల ఏపీ హాకీ సంఘం కార్యదర్శి నిరంజన్‌రెడ్డికి జిల్లా హాకీ సంఘం కార్యదర్శి డి.సుధీర్ అభినందనలు తెలిపారు. ఇటీవల గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ప్రతిభ కనబర్చి ఎంపికయ్యారని కార్యదర్శి తెలిపారు.

అధికారులు వైఫల్యం: వ్యకాసం

కర్నూలు(సీ.క్యాంప్), జనవరి 4: వలసలు ఆపి ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు వైఫల్యం చెందారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ నారాయణ, కార్యదర్శి నాగేశ్వరరావు విమర్శించారు. కార్మిక కర్షక భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు వలస వెళుతున్నారని అన్నారు. వారికి ఉపాధి కల్పించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తు న్నారని అన్నారు. పనులు చేసి సంవత్సరమైనా బిల్లులు అందకపోవడంతో కూలీలు వలసలు వెళ్తున్నారని, ఇందుకు అధికార యంత్రాంగమే బాధ్యత వహించాలని అన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

- ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి
- టీడీపీలో చేరిన చిత్తారి వీధి యువత

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 4: అందరి సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్యే ఎస్వీ మోహ న్‌రెడ్డి తెలిపారు. గురువారం నగరంలోని 5వ వార్డు చిత్తారివీధికి చెందిన సుమారు 150 మంది యువకులు ఎమ్మెల్యే సమక్షంలో టీడీ పీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ యువత టీడీపీలో చేరడంతో నగరంలో పార్టీ బలం మరింత పెరిగిందన్నారు. నిరుద్యోగ యువకుల ఉపాధి కల్పన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా రన్నారు. ఏడాదిలోగా ఓర్వకల్లు వద్ద అనేక పరి శ్రమలు ఏర్పాటు కానున్నాయని, దీంతో యువ కులందరికీ ఉపాధి లభించనుందన్నారు. పార్టీ లో చేరిన వారిలో బాలకృష్ణ, రాము, రవి, వెంక టేష్, ఇక్బాల్‌హుసేన్, సాధిక్, కిషన్, కుమార్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు ఎస్ఏ షరీఫ్ పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఎస్వీ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన చిత్తారి వీధికి చెందిన యువకులు

సంక్షిప్తం

'బహిరంగ మలవిసర్జన రహితం కావాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 4: రాష్ట్రాన్ని బహిరంగ మల విసర్జన రహితంగా తీర్చి దిద్దడానికి అందరూ కృషి చేయాలని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ వై.నరసింహులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో గురువారం జొహరాపురంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్ శిబిరానికి రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్ చాన్స్‌లర్ వై.నరసిం హులు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన వివిధ కార్యక్రమంలో వలంటీర్లు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే.గాంధీ, అధ్యాపకులు సురేష్‌రెడ్డి, బీవీ మాధవరావు, బి.వరలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.విజయశేఖర్ పాల్గొన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో శ్రీ చైతన్య


ఒలింపియాడ్‌లో ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 4: ముంబై హెచ్‌బీసీఎస్ఈ (హోమీబాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్), ఐఏపీటీ (ఇండియన్ అసోసియేషన్ ఫిజిక్స్ టీచర్స్) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షలో కర్నూలు జోన్ నుంచి 13 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరు ఒక్క శ్రీ చైతన్య స్కూల్ నుంచే ఎంపికై విజయకేతనం ఎగురవేశారు. జనవరిలో జరగబోయే ఇండియన్ నేషనల్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ (ఐఎన్‌జేఎస్ఓ)లో వీరు పాల్గొంటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం జి.సురేష్, అకడమిక్ డైరెక్టర్ సీమ అభినందించారు.

'దురలవాట్లపై ప్రచారం చేయండి'

కర్నూలు(హాస్పిటల్), జనవరి 4: జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలు సంతృప్తికరంగా ఉన్నాయని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాట్లాడారు. మద్యపానం, ధూమ పానం, గుట్కా అలవాటుపై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యశాఖను ఆదేశించారు. జన్మభూమి నోడల్ ఆఫీసర్‌గా వైద్య విధాన పరిషత్ జాయింట్ కమిషనర్ డాక్టర్ విజయలక్ష్మి గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి వచ్చారు. అనంతరం జిల్లాలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిషనర్ వెంట డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వై.నరసింహులు సిబ్బంది ఉన్నారు.


జన్మభూమిలో పాల్గొన్న జాయింట్ కమిషనర్

ఎంసీఐ సభ్యురాలికి సన్మానం


సీమా మదన్‌కు సన్మానం చేస్తున్న సూపరింటెండెంట్

కర్నూలు(హాస్పిటల్), జనవరి 4: కర్నూలుకు వచ్చిన భారతీయ వైద్య మండలి సభ్యురాలు సీమ మదన్‌ను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ సన్మానించారు. గురువారం కార్డియాలజీ విభాగాన్ని ఆమె సందర్శించారు. రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో కార్డియోథొరాసిక్ విభాగపు హెచ్ఓడీ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, కార్డియాలజిస్టు డాక్టర్ మహమ్మద్ ఆలీ, పీజీలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో 'కట్టమంచి'

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 4: హైదరాబాద్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన సీబీఎస్ఈ ప్రాంతీయ వైజ్ఞానిక ప్రదర్శన పోటీలో కర్నూలు కట్టమంచి సెకండరీ స్కూల్ విద్యార్థుల నమూనా ఉత్తమ ప్రాజెక్టుగా నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. 8వ తరగతి విద్యార్థులు సాయిప్రణీత, హాజీరా ఆల్కాహాల్ డిటెక్షన్, ఆటోమేటిక్ వెహికల్ లాకింగ్ అనే నమూనాను తయారు చేశారు. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వి.జనార్దన్‌రెడ్డి, డైరెక్టర్ వి.హర్షవర్ధన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కౌసర్‌జహాన్ అభినందించారు.



ప్రాజెక్టులో విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ జనార్దన్‌రెడ్డి

సౌత్ జోన్ క్రికెట్ జట్టు ఇదే

కర్నూలు(స్పోర్ట్స్), జనవరి 4: విశాఖపట్నంలో ఈ నెల 6-12వ తేదీ వరకు జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు పాల్గొనే ఆర్‌యూ జట్టును గేమ్స్ కోఆర్డినేటర్ డా.శివకుమార్ ప్రకటించారు.

జట్టు సభ్యులు : అరుణ్‌సాయి, ఆంజనేయులు(ఎన్‌డీకే), వెంకటేశ్ (కోడు మూరు), కిరణ్ (పాణ్యం), వినయ్, హరి ప్రసాద్, పునీత్ (నంద్యాల), షేక్షావలి (ఉస్మానియా), గోవర్ధన్, ఉదయ్‌కుమార్ (సిల్వర్ జూబ్లీ కళాశాల), మహేంద్ర, సుబ్బరాజు (ఆర్‌యు), సుధాకర్ (పత్తికొండ), నాగరాజ్, వినోద్, వీరేష్ (ఆదోని) కోచ్ మేనేజర్‌గా ఆదోని పీడీ కంబిరెడ్డి వ్యవహరిస్తారు.


ఆర్‌యు క్రికెట్ జట్టుతో గేమ్స్ కోఆర్డినేటర్ శివకుమార్

'జరిమానా రద్దు చేయండి'

కర్నూలు(రూరల్), జనవరి 4: పోలీస్‌శాఖ విధిస్తున్న ఈ-చలానా జరిమానాను తక్షణమే రద్దు చేయాలని రక్షణ యూనియన్ నాయకులు సుంకన్న, మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు కర్నూలు ట్రాఫిక్ డీఎస్పీ గంగయ్యకు గురువారం ఆటో కార్మికులు వినతి పత్రం అందజేశారు. నగరంలో ఆటో కార్మికులపై ట్రాఫిక్ పోలీసులు ఈ-చలానా రూపంలో వేల రూపాయల జరిమానాలను విధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆటోలు నిలిపి ప్రయాణికులకు చిల్లర ఇస్తున్నప్పుడు కూడా పోలీసులు ఫొటోలు తీసి జరిమానా విధించి ఇంటికి పంపుతున్నారని అన్నారు. రోడ్లపై ఆటోలు నడపాలన్నా భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఆటో కార్మికులు కోరారు. డీఎస్పీని కలిసిన వారిలో ఆటో కార్మికులు శాలువయ్య, శేషు, నాగేశము, బాషా ఉన్నారు.


డీఎస్పీకి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

ప్రాచుర్యంగల అంశాలను గుర్తించాలి

- ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి
- కర్నూలు క్లబ్‌పై ప్రత్యేక పోస్టర్ విడుదల

కర్నూలు(న్యూసిటీ), జనవరి 4: ప్రాచుర్యం, ప్రాముఖ్యత కలిగిన అంశా లను తపాలా శాఖ ప్రత్యేక గుర్తింపునివ్వడం హర్షిం చదగ్గ విషయమని కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి అన్నారు. నగరంలో కర్నూలు క్లబ్ ఏర్పడి 121 సంవ త్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ క్లబ్ చిత్రాన్ని ముద్రిస్తూ తపాలా శాఖ ప్రత్యేక స్టాంపును రూపొం దించింది. గురువారం పోస్టాఫీసులో పోస్టల్ సూపరింటెండెంట్ కేవీ.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక కవర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఏఎస్పీ స్వాతి మధురిమ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి

సాయి చరితం ముక్తి మార్గం


పారాయణం చేస్తున్న ధార్మికవేత్త బీవీ రెడ్డి, పక్కన సుభాష్ పత్రీజీ.

కర్నూలు (కల్చరల్), జనవరి 4: షిరిడీ సాయినాథుడి దివ్య చరితం విన్నా, పారాయణం చేసినా, బోధించినా భక్తులకు ముక్తి కలుగుతుందని ప్రముఖ ధార్మికవేత్త బీవీ రెడ్డి అన్నారు. స్థానిక రామచం ద్రనగర్‌లోని రఘునాథ్ ఫంక్షన్ హాలులో సాయిబాబా పారాయణ సప్తాహం గురువారం భక్తిశ్రద్ధలతో ఆరంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సాయినాథుడికి కులమత, వర్ణవయో బేధాలు లేవని అన్నారు. సాయినాథుడి దివ్య చరితం ప్రతివారూ తెలుసుకోవాలని సూచించారు.

కర్నూలు సిటీ

ఈయూ ఆధ్వర్యంలో ధర్నా

కర్నూలు(రూరల్), జనవరి 4: కర్నూలు 1, 2 ఆర్టీసీ డిపోల ఎదుట ఈయూ ఆధ్వర్యంలో గురువారం కార్మికులు ధర్నా చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మద్దిలేటి, రీజినల్ కార్యదర్శి ఏవీ రెడ్డి హాజరై మాట్లాడారు. ఎమ్మిగనూరు, ఆదోని డిపోలలో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి మద్దతుగా మూడు రోజుల నుంచి ధర్నా చేస్తున్నట్లు తెలిపారు. బనగానపల్లె డిపోలో కొత్తగా చార్ట్‌ను వేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఈయూ నాయకులు మహేష్, ఆర్‌వీఎం రావు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు ప్రదర్శన ముగింపు



వస్త్రాలను పరిశీలిస్తున్న మహిళలు

కర్నూలు (కల్చరల్), జనవరి 4: కళాజ్యోతి హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సీ క్యాంపులోని టీటీడీ కల్యాణ మంటపంలో కొనసాగుతున్న హస్తకళ, వస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనలు, అమ్మకాలు శుక్రవారం ముగుస్తున్నట్లు సంస్థ నిర్వాహకుడు వెంకయ్య గురువారం తెలిపారు. తమ ప్రదర్శనల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన హస్తకళా వస్తువుల ఉత్పత్తిదారులు, చేనేత వస్త్రాల తయారీ దారులకు తమ ఉత్పత్తులను నేరుగా అమ్ము కునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. మహిళలు ఇష్టపడే పోచంపల్లి, టై అండ్ డై, నారాయణ పేట, గద్వాల, వెంకటగిరి, మంగళగిరి, గుంటూరు చీరెలు, బెంగాల్ కాటన్, జంబారా, గాగ్ర డ్రెస్సులు అందుబాటు ధరల్లో లభిస్తాయని తెలిపారు. వీటితోపాటు కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, షోకేసుల్లో అందంగా ఇమిడిపోయే గాజు, కొయ్యతో తయారైన కళాత్మక వస్తువులు, ఇత్తడి, రాగి లోహాలతో తయారైన దేవతా మూర్తుల విగ్రహాలు, బ్లాక్ మెటల్ వస్తువులు, రోజ్‌వుడ్, సారంగాపూర్ కర్ర వస్తువులు, వన్‌గ్రామ్ గోల్డ్ ఆభరణాలు, హైదరాబాదు మేలిమి ముత్యాలు, నారపీచుతో తయారైన మహిళల బ్యాగులు ప్రత్యేక తగ్గింపు ధరల్లో విక్రయిస్తున్నామని పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వస్త్ర ఉత్పత్తులపై 20 శాతం, హస్తకళా ఉత్పత్తులపై 10 శాతం తగ్గింపుతో అమ్ముతున్నామని ఆయన తెలిపారు.

విద్యార్థుల శ్రేయస్సుకి
గురూజీ కృషి: డీఎస్పీ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 4: విద్యార్థుల శ్రేయస్సుకోసం హిమాలయ గురుదేవులు పాటుపడుతున్నారని ఏపీఎస్పీ బెటాలియన్ డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. వెంకటరమణ కాలనీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్మారక ఉన్నత పాఠశాల విద్యార్థులకు శాంతి ఆశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో ఆల్ ఇన్ వన్ గైడ్లు, జామెంట్రీ బాక్సులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దేశానికి విద్యార్థులే మార్గదర్శకులని గురుదేవులు చెబుతుంటారని, ఆ లక్ష్యంతోనే విద్యార్థుల సంక్షేమానికి ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ సరోజమ్మ పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న బెటాలియన్ డీఎస్పీ

అంధుల సంక్షేమానికి కృషి

▸ బ్రెయిలీ జయంతి సభలో ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్

కర్నూలు(న్యూసిటీ/సీ క్యాంపు/కల్లూరు), జనవరి 04: అంధుల్లో అపారమైన ప్రతిభాపాఠవాలు ఉంటాయని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ అన్నారు. లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని పసుపల రోడ్డులోని అమ్మ అంధుల పాఠశాలలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచాన్ని చూడలేక పోతున్నారని నిరాశ పడకుండా అంధులు చదువులో రాణించి ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, పాఠశాల అధినేత శ్రీనివాసరావు, గోశాల మాజీ చైర్మన్ శ్రీకాంత్‌నాయుడు, శాంతి ఆశ్రమం ట్రస్టు సభ్యులు నాగేశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు..

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన బ్రెయిలీ లిపిని కనుగొన్న లూయీ బ్రెయిలీని చరిత్ర ఉన్నంత వరకు ఎవరూ మరిచిపోరని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాస్ అన్నారు. నైస్ కంప్యూటర్ కార్యాలయంలో లూయీ బ్రెయిలీ జన్మదినాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్షర ప్రదాత..

అంధుల అక్షర ప్రధాత లూయిస్ బ్రెయిలీ అని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెల పుల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ క్రిష్ణమూర్తి అన్నారు. నిర్మల్‌నగర్ ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని వహీదా బేగం అధ్యక్షతన బ్రెయిలీ 209వ జన్మదిన వేడుకలను గురువారం నిర్వహించారు. హెలెన్ కెల్లర్ అనే మహిళ మూగ, చెవుడు, అంధత్వం ఉన్నప్పటికీ ప్రపంచంలోనే గొప్ప విద్యావేత్తగా గుర్తింపు పొందారని, ఆమెను అంధులు స్ఫూర్తిగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని హెచ్‌ఎం సూచించారు. అనంతరం అంధ ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు మద్దిలేటి పాల్గొన్నారు.



బ్రెయిలీకి నివాళి అర్పిస్తున్న రాయపాటి, విద్యార్థులు



పలకలను అందజేస్తున్న కేఈ ప్రభాకర్



అంధ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న నాయకులు

'ప్రదర్శనలతో ప్రతిభకు మెరుగు'

కర్నూలు(ఎడ్యుకేషన్), జనవరి 4: కళాశాలల్లో ఏర్పాటు చేసే ప్రదర్శనలలో పాల్గొంటేనే ప్రతిభ పదునెక్కుతుందని, భాష, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు మెరుగుపడుతాయని రవీంద్ర విద్యాసంస్థల వైస్ చైర్మన్ జీ వంశీధర్ అన్నారు. జీ పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయి టెక్నికల్ ఫెస్ట్ గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మక శక్తి వెలికి తీసి తీర్చి దిద్దేందుకు ఇలాంటి ప్రదర్శనలు వేదిక అవుతాయని అన్నారు. జిల్లాలోని 12 ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 174 మోడల్స్ వచ్చాయని, ఇందులో 540 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతి కళాశాల నుంచి 20 నుంచి 30 వరకు ప్రాజెక్టు తీసుకువచ్చారన్నారు. సీఎస్‌ఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్, ఈఎస్‌ఈ, హెచ్‌ఎన్‌ఎస్ విభాగాల విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసుకొని తీసుకువచ్చారన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన ప్రాజెక్టులు ఆల్ ఇండియా యూనివర్సిటీ స్థాయి పోటీలకు వెళతాయని, ఈ పోటీలు అనంతపురం జేఎన్‌టీయూలో ఫిబ్రవరి నెలలో జరుగుతాయని అన్నారు. ప్రతి డిపార్టుమెంట్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలను ఎంపిక చేస్తారన్నారు. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి అనంతపురం జేఎన్‌టీయూ అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ ఆచార్య పీ చెన్నారెడ్డి హాజరై ప్రసంగించారు. అనతి కాలంలోనే ఈ టెక్ ఫెస్ట్‌కు అనూహ్య స్పందన రావడం మంచి పరిణామమని, ఇది విద్యార్థులలో ఆరోగ్యకరమైన పోటీని తెలియజేస్తోందని అన్నారు. ప్రదర్శనలో ప్రథమ, ద్వితీయ స్థానాలల్లో నిలిచినవారికి బహుమతులను అందజేశారు. టెక్నికల్ ఫెస్ట్ కన్వీనర్, కళాశాల డీన్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలపై అపారమైన నమ్మకంతో అప్పగించిన ఈ బృహత్కార్యాన్ని తాము విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిద కళాశాలల శాఖాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

7న వీఆర్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

కర్నూలు(హాస్పిటల్), జనవరి 4: ఈ నెల 7న వీఆర్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం కర్నూలులో నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్ చంద్రబోస్ వెల్లడించారు. నగరంలోని వీఆర్పీఎస్ కార్యాలయంలో గురువారం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీ జాబితా ఆమోదం కోసం ఢిల్లీ స్థాయిలో ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి నాయకులు తప్పక హాజరు కావాలని అన్నారు. ఏపీలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తిస్తూ పార్లమెంట్‌లో చట్టం చేసేందుకు వెంటనే తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కంబంపాటి హరిబాబు కేంద్ర గిరిజన మంత్రికి లేఖ రాయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా విశాఖపట్నం ఎంపీని కలిసి వినతి పత్రం ఇచ్చామని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడూరు గిడ్డయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కే.నాగేశ్వరి, ఉపాధ్యక్షురాలు కే.నాగమణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సుభాష్



రాజవిహార్ సెంటర్‌లో శవయాత్ర

అరెస్టుపై నిరసన

కర్నూలు(న్యూసిటీ), జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ అరెస్టుకు నిరసనగా నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ శవయాత్ర నిర్వహించారు. రాజ్‌విహార్ కూడలిలో సమితి జిల్లా కన్వీనర్ శ్యామ్‌మాదిగ అధ్యక్షతన గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి నాయకులు కళ్యాణ్, తాటికొండ నారాయణ, సూరి, కుమార్ మాదిగ, విజయ్ పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు

కర్నూలు(లీగల్), జనవరి 4: వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు తమ సంతానంపై హక్కులు ఉంటాయని జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి ఎంఏ సోమశేఖర్ తెలిపారు. నిర్మల్‌నగర్‌లోని మదర్‌థెరిస్సా వృద్ధాశ్రమంలో గురువారం జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన ప్రసంగించారు. పిల్లలు పెరిగి పెద్దవారై జీవితంలో స్థిరపడేదాకా వారిని సక్రమంగా చూసుకొనే బాధ్యత తల్లిదండ్రులపై ఉందనీ, అదే విధంగా పిల్లలు వృద్ధులైన తల్లిదండ్రులను సంరక్షించే బాధ్యత పిల్లలపై ఉంటుందని తెలిపారు. వృద్ధులకు న్యాయ సాయం అందించేందుకు వృద్ధాశ్రమ ప్యారాలీగల్ వలంటీరు, న్యాయవాది వెంకటేశ్వర్లును సంప్రదించాలని ఆయన సూచించారు. వృద్ధులకు పింఛన్ల మంజూరులో సహకరిస్తున్నానని, చేతికర్రలు, కళ్లద్దాలను దాతల నుంచి స్వీకరించి అందజేశానని న్యాయవాది వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆదినారాయణ రెడ్డి, వృద్ధాశ్రమ నిర్వహకులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న జడ్జి సోమశేఖర్

కార్పొరేటుకు ధీటుగా అభివృద్ధి: ఎమ్మెల్యే



ఏపీఎంటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

కర్నూలు(కార్పొరేషన్), జనవరి 4: కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మున్సిపల్ పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి తెలిపారు. ఎస్వీ కాంప్లెక్స్‌లోని ఎమ్మెల్యే చాంబర్‌లో ఏపీఎంటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పాఠశాలలకు ఇప్పటి వరకు రూ.10 కోట్లు మంజూరు చేయించామన్నారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి అభివృద్ధి పనులు పూర్తిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏపీఎంటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రాముడు, కోశాధికారి శ్రీధర్‌మూర్తి, ఎంటీఎఫ్ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఉమ్రా యాత్రికులకు శిక్షణ

కర్నూలు(న్యూసిటీ), జనవరి 4: అల్ ఫరా హజ్ ఉమ్రా టూర్ డైరెక్టర్ ఎం.జావీద్ ఆధ్వర్యంలో మాసా మసీదు సమీపంలోని ప్యాలెస్ ఫంక్షన్ హాలులో గురువారం ఉమ్రా యాత్రికులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఫ్తి హజ్ అబ్దుల్ రెహమాన్ సాహెబ్ యాత్రికులకు నియమనిబంధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫంక్షన్ హాల్ యజమాని హఫీజ్ ఫారూఖ్ సాహెబ్, వేర్‌హౌస్ గోడౌన్ అధినేత మహబూబ్ సాహెబ్, అల్‌మదీనా హజ్ కమిటీ అధ్యక్షుడు ఎంఆర్ ఫారుఖి, మహ్మద్ పాషా, అక్బర్ సాహెబ్, షేక్ అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న అబ్దుల్ రహిమాన్

వాహనాల తనిఖీ.. రూ.33,220 జరిమానా

ఓర్వకల్లు, జనవరి 4: కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి 40పై నన్నూరు గ్రామ సమీపాన జాతీయ రహదారిపై గురువారం రాత్రి ఎస్సై చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 52 వాహనాలకు రికార్డులు సరిగ్గా లేకపోవడంతో రూ.33,220లు జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు. అదే విధంగా రాంగ్‌రూట్‌లో ప్రయాణం, టాపుపై ప్రయాణించడంతో పది కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ తనిఖీలో ఏఎస్సై రామిరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీలోనే సంక్షేమం: ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్





సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్, చిత్రంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, అధికారులు, గూడూరు మండలంలో రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ, సి.బెళగల్ మండలంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి

ఓర్వకల్లు, జనవరి 4: దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోనే అమలు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని శకునాలలో తహసీల్దార్ రజనీకుమారి, బ్రాహ్మణపల్లె గ్రామంలో ఎంపీడీవో మాధవీలత ఆధ్వర్యంలో 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. శకునాలలో జరిగిన జన్మభూమికి ముఖ్య అతిథులుగా కేఈ ప్రభాకర్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర అధికారి సూర్యప్రకాశ్, నోడల్ ఆఫీసర్ తాహెరాసుల్తానా హాజరయ్యారు. అంతకుముందు సీపీఎం నాయకులు నాగన్న, చంద్రబాబునాయుడుతో పాటు బాధిత రైతులు సోలార్‌లో భూములు కోల్పోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని నినాదాలు చేస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. తహసీల్దార్ నోడల్ ఆఫీసర్ సోలార్ నష్టపరిహారం విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హామీనివ్వడంతో ఆందోళనకారులు నిరసనలు విరమించుకున్నారు. ఈ సందర్భంగా కేఈ ప్రభాకర్, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సాయం ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా అందిందన్నారు. సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ తిమ్మక్క, ఏవో మధుమతి, ఇంజనీర్లు చంద్రశేఖర్‌రెడ్డి, నాగభూషణరావు, ఏపీవో రామకృష్ణ, సర్పంచ్‌లు బద్దూనాయక్, శివమ్మ, ఎంపీటీసీలు పుల్లయ్య, బేబీ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యల పరిష్కాం: ఎమ్మెల్యే మణిగాంధీ

గూడూరు, జనవరి 4: జన్మభూమి మా ఊరు కార్యక్రమంతో ప్రజాసమస్యలు పరిష్కారం అవుతాయని కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ అన్నారు. గురువారం గూడూరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలోని పాఠశాల ఆవరణలో సర్పంచ్ పుల్లమ్మ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు 5వ విడత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మణిగాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాశ్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి మల్లికార్జున, జడ్పీటీసీ సభ్యురాలు బీకే నాగజ్యోతి, ఎంపీపీ ఈశ్వరమ్మ మాట్లాడారు. పేదలకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా కింద మంజూరైన వాటిని కోడుమూరు ఎమ్మెల్యే మణిగాంధీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కళ్యాణం, ఎన్‌ఆర్ ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సత్రం రామకృష్ణ, మండల టీడీపీ నాయకుడు దండుసుందరరాజు, తహసీల్దార్ శివశంకర్‌నాయక్, ఎంపీడీవో నాగేశ్వరరెడ్డి, సూపరింటెండెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, ఏవో మాధురి, ఏపీఎం శ్రీనివాసగౌడ్, పంచాయతీ రాజ్ ఏఈ రామ్మోహన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ, కో-ఆప్షన్ సభ్యుడు డాభా దస్తగిరి, పెంచికలపాడు సుబ్బయ్య, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లను సద్వినియోగం చేసుకోవాలి: ఆరోగ్య శాఖ డిప్యూటీ కమిషనర్

ప్రభుత్వం తల్లీబిడ్డ సంరక్షణ కోసం చేపట్టిన తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ కమిషనర్ విజయలక్ష్మి కోరారు. గురువారం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని పరిశీలించారు.

'పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలి'

సి.బెళగల్, జనవరి 4: ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందాలని కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పలుకుదొడ్డి గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ మునిస్వామి ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఆకెపోగు ప్రభాకర్ మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుగొండ గంగాధర్, ఎంపీటీసీ గోకారమ్మ, గ్రామ సర్పంచ్‌లు జడ్పీటీసీ చంద్రశేఖర్, ఎల్లెల్సీ వైస్ చైర్మన్ కొండయ్య, తెలుగు దేశం పార్టీ నాయకులు ఉన్నారు. సంఘాల గ్రామంలో ప్రజలు గత 4 సంవత్సరాల నుంచి పింఛన్లు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకున్న రావడం లేదని అధికారులను నిలదీశారు. సంఘాల గ్రామానికి చెందిన బుడ్డన్న, నాగన్న, రంగన్న అనే వ్యక్తులు గ్రామంలో జన్మభూమి జరగనీయకుండా అడ్డుకునే ప్రయత్నం చేశారు. స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు, సిబ్బంది చొరవ తీసుకొని సమస్యను సద్దుమణిగేలా చేశారు. తహసీల్దార్ అన్వర్‌హుసేన్, ఎంపీడీవో సిద్ధలింగమూర్తి, ఈవోఆర్డీ సుమిత్రమ్మ, డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, సర్వేయర్ శంకర్‌మాణిక్యం, పీఆర్ ఏఈ రవికుమార్, వ్యవసాయాధికారి సురేష్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ నాగేశ్వరరావు, వీఆర్వోలు ఉన్నారు.

జన్మభూమిలో కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన

గూడూరు, జనవరి 4: గూడూరు నగర పంచాయతీ పరిధిలో నాలుగో వార్డులో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చరణ్‌కుమార్, మధుసూదన్‌లతో పాటు కాలనీవాసులు నిరసన గళం వినిపించారు. గురువారం గూడూరు నగర పంచాయతీ పరిధిలోని పడమర బీసీ కాలనీ జేబీ పాఠశాల ఆవరణలో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు చరణ్‌కుమార్, మధుసూదన్‌లతో పాటు కాలనీవాసులు ప్లకార్డులు చేతపట్టి నిరసనకు దిగారు. తమ కాలనీకి సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. రేషన్‌కార్డులు ఇవ్వడం లేదని, కాలనీ అభివృద్ధికి నిధుల కేటాయింపులో అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీనిపై కమిషనర్ నయూమ్ అహమ్మద్ నిధులు కేటాయించి కాలనీని అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ పేదలందరికీ రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇవ్వడంతో సమస్య సద్దుమణిగింది.



కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన

'ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి'

కోడుమూరు(రూరల్), జనవరి 4: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని నోడల్ టీమ్ అధికారులు ప్రజలను కోరారు. మండలంలోని లద్దగిరిలో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆదయ్య, తహసీల్దార్ రామకృష్ణ, ఈవోఆర్డీ రామకృష్ణారావు వ్యక్తిగత మరుగుదొడ్ల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యవసాయాధికారి అక్బర్‌బాష వ్యవసాయ శాఖ పరిధిలో పథకాలపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతం జరిపించారు. రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి భాస్కర్‌రెడ్డి, ఏపీఎం వీరన్న, ఏపీవో గౌరీబాయి, సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, ఎంసీవో జయరాముడు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి: ఏరాసు

కల్లూరు, జనవరి 4: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్ని వర్గాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని పెద్దపాడు ఏ.గోకుల పాడు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఎం.లక్ష్మీవరదరెడ్డి, ఎంపీపీ మాధవి, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, డా.రమణయ్య, తహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీఓ అజాంఖాన్, కర్నూలు రూరల్ సీడీపీఓ విజయలక్ష్మి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరాసు మాట్లాడుతూ గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని ఉపయోగించుకోవాలన్నారు. రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఏరాసు, ఎంపీపీ, సీడీపీవో ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు.



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న ఏరాసు

మరుగుదొడ్లపై కళాశాల విద్యార్థుల ర్యాలీ

కోడుమూరు(రూరల్), జనవరి 4: మరుగుదొడ్డి వినియోగంపై జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. కళాశాల దగ్గర ర్యాలీ ప్రారంభించిన ప్రిన్సిపాల్ రఘురామశర్మ, కో-ఆర్డినేటర్ శంకర్ మాట్లాడుతూ మరుగుదొడ్డి వినియోగంతో ఆరోగ్యం బాగుంటుందని పరిసరాలు శుభ్రంగా ఉంటాయని తెలిపారు.

వర్కూరులో..

కోడుమూరు మండలం వర్కూరులో హైస్కూలు విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహసీల్దార్ రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ గిరికుమార్‌రెడ్డి, ఆర్ఐ మధుమతి, హెచ్‌ఎం సౌజన్యజేన్, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

సంక్షిప్తం

ఆర్‌యూ క్రికెట్ టీంకు విద్యార్థి ఎంపిక

కోడుమూరు, డిసెంబరు 4: స్థానిక శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలకు చెందిన ఎం.వెంకటేష్ రాయలసీమ యూనివర్సిటీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ తెలిపారు. కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో జరిగిన క్రికెట్ ఎంపిక పోటీల్లో తమ విద్యార్థి ఎంతో మెరుగైన ఆటను ప్రదర్శించారన్నారు. దీంతో రాయలసీమ యూనివర్సిటీ క్రికెట్ జట్టులో స్థానం సంపాధించాడని తెలిపారు. ఈ నెల 4 నుంచి 12 వరకు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొననున్నాడని కళాశాల యాజమాన్యం ఎం.రవిబాబు, గోట్ల శేఖర్, మస్తాన్‌బాషా చెప్పారు. ఎంపికైన విద్యార్థిని అధ్యాపక బృందం అభినందించారు.



ఎం. వెంకటేష్

'రైతు సంక్షేమమే టీడీపీ ధ్యేయం'

కోడుమూరు(రూరల్), జనవరి 4: రైతు సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పనిచేస్తోందని నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ పేర్కొన్నారు. రైతు రథం పేరుతో గురువారం కర్నూలులో నియోజకవర్గ లబ్ధిదారులకు ట్రాక్టర్లు పంపిణీ చేశారు. రైతు రథం ట్రాక్టర్లను టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి కృషితో దాదాపు 66 ట్రాక్టర్లు నియోజకవర్గానికి మంజూరు అయ్యాయనీ ఆకెపోగు ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం 1.50 లక్షలు సబ్సిడీ భరించి రైతులకు అందిస్తున్నందున లబ్దిదారులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్లు, జడ్పీటీసీ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'



రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కరుణాకర్‌రాజు, వైస్ చైర్మన్ రామాంజనేయులు

గూడూరు, జనవరి 4: చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని గూడూరు నగర వైస్ చైర్మన్ రామాంజనేయులు, టీడీపీ నాయకుడు కరుణాకర్ రాజు అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని పడమర బీసీ కాలనీలో జేబీ పాఠశాల ఆవరణలో జన్మభూమి కార్యక్రమం కౌన్సిలర్ సునందమ్మ అధ్యక్షతన నిర్వహించారు. అర్హులైన పేదలకు మంజూరైన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. కమిషనర్ నయూమ్ అహమ్మద్, జయన్న, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జనతో రోగాలు

మంత్రాలయం, జనవరి 4: బహిరంగ మలవిసర్జనతో రోగాలు కొనితెచ్చుకున్నట్లేనని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. గురువారం స్వచ్ఛతపై విద్యార్థులు మంత్రాలయంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సమస్యల పరిష్కారానికే జన్మభూమి

» నియోజకవర్గంలోని గ్రామాల్లో జన్మభూమి సభలు


కోసిగిలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి


మాట్లాడుతున్న టీడీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి


పెద్దకడుబూరులో రుణ మంజూరు పత్రాలు అందజేస్తూ..

పెద్దకడుబూరు/మంత్రాలయం రూరల్/కోసిగి రూరల్, జనవరి 4: సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. గురువారం గవిగట్టు, పీకలబెట్ట గ్రామాల్లో జన్మభూమిలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా, రేషన్‌కార్డులు, పింఛన్లు, రుణమాఫీ పథకాలు అందజేస్తుందన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పీకలబెట్టలో మధ్యాహ్నం నిర్వహించాల్సిన జన్మభూమిని గ్రామస్థులు అడ్డుకున్నారు. తమ గ్రామంలోకి వచ్చేందుకు రైల్వేగేటు ఏర్పాటు చేయాలని పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పర్కిరించని జన్మభూమి ఎందుకని నిలదీశారు. అధికారులు, నాయకులు విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్థులు శాంతించారు. అనంతరం యధావిధిగా జన్మభూమిని నిర్వహించారు. టీడీపీ జిల్లా కార్యదర్శి నరవ రమాకాంతరెడ్డి, మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న, సెట్కూర్ సీఈవో సుధాకర్‌రెడ్డి, ప్రత్యేక అధికారి రమేష్ రెడ్డి, ఎంపీడీవో వరప్రసాద్‌రావు, తహసీల్దార్ రమాదేవి పాల్గొన్నారు.

కౌతాళంలో

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కార్యదర్శి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం రౌడూరు, ఉప్పరహాల్ గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. రౌడూరు గ్రామాన్ని టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే రూ. 60లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. అర్హులందరికీ పింఛన్లు, రేషన్ కార్డులను, ఎన్టీఆర్ గృహాలను అందిస్తామన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు మరోసారి చంద్రబాబును ఆదరించాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ ఉలిగయ్య, మాజీ ట్రస్టు బోర్డు ఛైర్మన్ చెన్న బసప్ప, ఎంపీడీవో బంగారమ్మ, తహసీల్దార్ శ్రీనివాసరావు, తెలుగుయువత జిల్లా కార్య దర్శి సురేష్‌నాయుడు, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు వెంకటపతిరాజు, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ పాల్గొన్నారు.

మంత్రాలయం రూరల్‌లో

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని నోడల్ అధికారి బాలునాయక్, ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ పద్మనాభరావు అన్నారు. గురువారం మాధవరం, చెట్నహళ్లి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం బాలింతలకు బాలమృతం, కొత్తరేషన్‌కార్డులు, రుణపత్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, ఎంపీటీసీ అమరనాథ్‌రెడ్డి, ఈవోఆర్డీ మల్లికార్జున, ఎంఈవో ఈరన్న, ఇరిగేషన్ జేఈ చెన్నకేశవనాయక్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోసిగి రూరల్‌లో ..

గ్రామాల్లో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కుడా ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిక్కారెడ్డి అన్నారు. గురువారం వందగల్లు, అగసనూరు గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికే జన్మభూమి చేపట్టామని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు ఐదో విడత జన్మభూమి చేపట్టామన్నారు. గ్రామాల్లో పింఛన్లు, ఎన్టీఆర్ గృహాల మంజూరులో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. అభివృద్ధి చేసే పార్టీ .. ఏకైక పార్టీ టీడీపీయేనన్నారు. ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి, తహసీల్దార్ రజనీకాంత్‌రెడ్డి, ఈవోఆర్డీ అయ్యన్న, సర్పంచ్ ముత్తురెడ్డి, వక్రాని వెంకటేశ్వర్లు, పల్లెపాడు రామిరెడ్డి, రమాకాంతరెడ్డి, పెండ్యాల ఆదినారాయణశెట్టి, అధికారులు పాల్గొన్నారు.


మఠంలో స్వర్ణ పల్లకిని ఊరేగిస్తున్న దృశ్యం

రాఘవరాయడికి ప్రత్యేక పూజలు

మంత్రాలయం, జనవరి 4: రాఘవేంద్ర స్వామి మఠంలో గురువారం రాఘవరాయడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి నిర్మల్య విసర్జన, సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు చేసి స్వర్ణ కవచాలు, పట్టువస్త్రాలు, వివిధరకాల పుష్పాలతో విశేషంగా అలంకరించారు. ప్రహ్లద రాయలకు పాదపూజ, కనకా భిషేక వంటి విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా స్వర్ణ పల్లకిలో మృత్తిక బృందావనాన్ని ఉంచి ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. రాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రహ్లదరాయలను విశేషంగా అలంకరించారు. అనంతరం ఆయా రథాలపై ఆశీనులను చేసి అశేష భక్తుల నడుమ ఆలయ ప్రాకారం చుట్టూ ఊరేగించారు. అనంతరం ఊంజల సేవ చేసి మహామంగళ హారతులు నిర్వహించారు.

శ్రీ మఠంలో ప్రముఖులు

మంత్రాలయం, జనవరి 4: మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శనార్థం గురువారం త్రిపుర అడిషనల్ డీజీ నాగరాజు, కర్నూలు ఇంటెలిజెన్స్ డీఎస్పీ వంశీధర్, ఆర్ఎంఎస్ జిల్లా కో ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్ వచ్చారు. వీరికి మఠం అధికారులు, పోలీసులు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. వీరు వేర్వేరు సమయాల్లో మంత్రాలయానికి చేరుకున్నారు. ముందుగా గ్రామ దేవత మంచా లమ్మ దేవిని దర్శించుకొని కుంకుమార్చన, మహామంగళ హారతి పూజలను చేశారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాము, ఎస్ఐ శ్రీనివాసనాయక్, పోలీసులు పాల్గొన్నారు.


ప్రదక్షిణలు చేస్తున్న ఇంటెలిజెన్స్ డీఎస్పీ వంశీధర్

కౌతాళంలో బైక్ చోరీ

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 4: మండల కేంద్రమైన కౌతాళంలో గురువారం తెల్లవారుజామున దొంగలు బైకును చోరీ చేశారు. సమాచారం మేరకు.. స్థానిక పాత బస్టాండ్ ప్రధాన వీధులలో బైకుల చోరీకి ప్రయత్నించగా అంగడి ముందు పార్కింగ్ చేసిన ఏపీ 21 ఎన్ 1044 హోండా షైన్ వాహనాన్ని చోరీ చేశారు. సీసీ కెమెరాల్లో ముగ్గురు వ్యక్తులు బైకుల చోరీకి ప్రయత్నించినట్లు రికార్డు అయ్యింది. ఈ సంఘటనపై సమగ్రంగా విచారణ చేస్తున్నామని ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి తెలిపారు.


వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తున్న దృశ్యం

కూటి కోసం కోటి విద్యలు

మంత్రాలయం, జనవరి 4: మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాకు చెందిన 14 కుటుంబాలకు చెందిన 30 మంది చెట్నహళ్లి గ్రామానికి వలస వచ్చారు. జాతీయ రహదారి పక్కన వ్యవసాయ పనిముట్లు తయారు చేస్తూ, బతుకు బండి ఈడుస్తున్నారు. ఈ పని ద్వారా తమకు రోజుకు రూ.500 నుంచి రూ.600వరకూ లభిస్తున్నట్లు తెలిపారు. పిల్లలను కూడా తమతో తీసుకురావడంతో రాత్రి వేళల్లో చలికి గజగజా వణుకుతూ జీవిస్తున్నామని అన్నారు. రైతులు వారి కష్టాన్ని చూసి పనిముట్లు కొనుగోలు చేస్తూ సహకరిస్తుండడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్తం

చంద్రన్న కానుకలో నెయ్యి మాయం

మంత్రాలయం, జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేస్తున్న చంద్రన్న సంక్రాంతి కానుకకు డీలర్లు తూట్లు పొడుస్తున్నారు. కందిపప్పు, శనగపప్పు, బెల్లం, నెయ్యి, మంచినూనె, గోధుమపిండి ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. రామచంద్ర నగర్‌లోని ఓ డీలర్ గురువారం పంపిణీ చేసిన చంద్రన్న


చంద్రన్న కానుకలో కనిపించని నెయ్యి

కానుకల్లో నెయ్యి ఇవ్వలేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఎందుకు నెయ్యి ఇవ్వలేదని ప్రశ్నించగా తమకు రాలేదంటూ దురుసుగా సమాధానం ఇచ్చినట్లు లబ్ధిదారులు వాపోయారు. ఉన్నతాధికారులు సంక్రాంతి కానుకలను సక్రమంగా పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

'గెలుపు ఓటమిలను సమానంగా తీసుకోవాలి'


మాట్లాడుతున్న ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

ఎమ్మిగనూరు, జనవరి 4: క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా తీసుకోవాలని నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి సూచించారు. గురువారం జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మిగనూరు జాతర సందర్భంగా వైసీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. క్రీడలకు నిలయం ఎమ్మిగనూరు అని, ఈ ప్రాంతంలో ఎందరో క్రీడాకారులు ఉన్నారని, వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆడి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చారని అన్నారు. క్రీడాకారులు కూడా ప్రస్తుతం మంచి పేరు తీసుకరావాలన్నారు బసిరెడ్డి, బుట్టా రంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రియాజ్, ఇర్ఫాన్, రామిరెడ్డి పాల్గొన్నారు.

'నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు'

ఎమ్మిగనూరు (కౌతాళం), జనవరి 4: రహదారి నిబంధనలను అతిక్రమించే ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సుబ్రహ్మణ్యంరెడ్డి హెచ్చరించారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్ఐ మాటాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, సరుకు రవాణా చేసే వాహనాల్లో ఎట్టి పరిస్థితుల్లోను ప్రయాణికులను చేర్చరాదన్నారు. లైసెన్స్‌లను కలిగి ఉండాలని, రహదారి భద్రత నియమాల్లో తప్పనిసరిగా పాటించాలన్నారు

నందికొట్కూరు

వెంకటేశ్వరస్వామికి పుష్పార్చన

నందికొట్కూరురూరల్, జనవరి 4: పట్టణంలోని రాజవీధి వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా గురువారం హనుమాన్ సత్సంగ్ ఆధ్వర్యంలో వెంటేశ్వరస్వామికి పుష్పార్చన నిర్వహించారు. తెల్లవారుజామున స్వామికి పూజలు నిర్వహించారు. పురోహితులు వివిధ రకాల పూలతో పుష్పార్చన చేశారు. భక్తులు స్వామివార్లను దర్శించుకుని పూజలు చేశారు.



సంక్షిప్తం

'6వ తరగతికి దరఖాస్తులు'

జూపాడుబంగ్లా, జనవరి 4: జూపాడు బంగ్లా ఆదర్శ పాఠశాలలో 2018-19 విద్యా సంవత్సరానికి 10వ తేదీ నుంచి ఫిబ్రవరి 16వ తేదీలోగా 6వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ హుసేన్‌వలి తెలిపారు. ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ నెంబర్‌తో మీసేవ కేంద్రాలకు వెళ్లి ఏపీ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మీసేవ ద్వారా చేసుకున్న దరఖాస్తును ఆదర్శ పాఠశాలలో అందజేయాలన్నారు. ఏప్రిల్ 8వ తేదీ సామర్థ్య పరీక్ష నిర్వహిస్తామన్నారు.

'9న సీపీఎస్ రద్దుకు ధర్నా'

నందికొట్కూరు రూరల్, జనవరి 4: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం రద్దు చేయాలని 9వ తేదీ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో సంఘం తాలుకా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఎన్జీవో భవనంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పీఆర్సీ, అరియర్స్, డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు, పెన్షన్ ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు సత్యనారాయణ, మహబూబ్ బాషా, నరేష్, దర్గయ్య, రామక్రిష్ణ, పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

పగిడ్యాల, జనవరి 4: మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో కేసీ కాల్వ సమీపంలో నిర్మిస్తున్న శివాలయానికి గౌరు యువ సేన జిల్లా అధ్యక్షుడు సగినెల సన్నీ వినీల్ కుమార్ రూ. 30వేలు ఆలయ కమిటీ పెద్దలకు అందజేశారు. విరాళం ఇచ్చిన దాతలను కమిటీ సభ్యులు కృతజ్ఞలు తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు రమణారెడ్డి, శివానందరెడ్డి, కనకయ్య, ఆలయ కమిటీ పెద్దలు ఉన్నారు.

ముగ్గురికి గాయాలు

నందికొట్కూరు టౌన్, జనవరి 4: మున్సిపాలిటీ పరిధిలోని హాజీనగర్‌లో కుక్కల దాడిలో ముగ్గురు గాయపడ్డారు. గురువారం కాలనీలో వెళ్తున్న వ్యక్తులపై మూడు కుక్కలు వెంబడించి గాయపరిచినట్లు స్థానికులు తెలిపారు. ఈ దాడిలో హరికుమార్ అనే విద్యార్థికి తీవ్రంగా గాయాలయ్యాయి. దీంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాలనీలలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని మున్సిపాలిటీ అధికారులకు, కౌన్సిలర్లకు తెలిపినా పట్టించుకోవడంలేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.

సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి



నెహ్రూనగర్‌లో మాట్లాడుతున్న శివానందరెడ్డి



తర్తూరులో గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న సర్పంచ్, అధికారులు

నందికొట్కూరుటౌన్, జనవరి 4: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా సహకరించాలని టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో గురువా రం 7, 8, 9, 11వ వార్డులలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో వచ్చే ప్రజల వినతులను అధికారులు ఓపికగా పరిష్కరించాలన్నారు. వార్డులలో నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మిం చుకుంటే ప్రభుత్వం రూ. 15వేలు ఖాతాలలో జమచేస్తుందన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లను అందజేశారు. గర్భిణులకు ఐసీడీఎస్ అధికారులు సీమంతం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుబ్బమ్మ, వైస్‌చైర్మన్ మునాఫ్, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి, డీఈ నాగభూషణంరెడ్డి, కౌన్సిలర్లు ముర్తుజావలి, భాస్కర రెడ్డి, మగ్బుల్, దేశెట్టి శ్రీనివాసులు, పాల్గొన్నారు.



శాతనకోట జన్మభూమి సభలో పాల్గొన్న అధికారులు

'పథకాలు అర్హులకు అందేలా చూడాలి'

పగిడ్యాల జనవరి 4: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. జన్మభూమిలో భాగంగా మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో గురువారం సర్పంచ్ శేషన్న అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాండ్ర మట్లాడుతూ నియోజకవర్గంలో నీటి సమస్యను పరిష్కరించేందుకు రూ. 120కోట్లతో వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామన్నారు. నందికొట్కూరు మార్కెట్ యార్డులో కందులు, మినుములు కొనుగోలు కేం ద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. అనంతరం చంద్రన్న బీమా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పుల్యాల దివ్య, ఏడీఏ వీరారెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసీల్దార్ కుమారస్వామి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసనాయుడు, మాజీ జడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి, టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, రామస్వామి, విజయుడు తదితరులు పాల్గొన్నారు.

'పేదల సంక్షేమానికి కృషి'

జూపాడుబంగ్లా జనవరి 4: మండలంలోని తర్తూరు గ్రామంలో సర్పంచు లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి వెంకటరమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాల మంజూరు కోసం, సమస్యలపై జన్మభూమిలో దరఖాస్తు చేసుకుంచే ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. అనంతరం చిన్న పిల్లలకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి, తహసీల్దార్ జాకీర్‌హుసేన్, ఏపీడీ లక్ష్మన్న, ఎంఈవో శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ శ్రీనాథ్, విద్యుత్ శాఖ ఏఈ భగవాన్‌దాస్, ఈవోఆర్డీ మహమ్మద్ హనీఫ్, నాయకులు రమణారెడ్డి పాల్గొన్నారు.

'చంద్రన్న బాట కింద సీసీ రోడ్లు'

నందికొట్కూరు రూరల్ జనవరి 4: ప్రతి గ్రామంలో చంద్రన్న బాట కింద సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు ఎంపీపీ ప్రసాదరెడ్డి తెలిపారు. మండలంలోని శాతనకోట గ్రామంలో గురువారం జన్మభూమి మాఊరు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదికగా మారిందన్నారు. అర్హులైన వారందరికీ పింఛన్లు, పక్కాగృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ గృహాలను లబ్ధిదారులు గడువులోగా పూర్తి చేసుకోవాలన్నారు. ఎస్సీ కాలనీ నీటి సమస్య పరిష్కరించాలని కాలనీ వాసులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సుదర్శన్‌కుమార్, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి శశిధర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రత పాటించాలి'

నందికొట్కూరు టౌన్, జనవరి 4: మండల పరిధిలోని కొణిదేల గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులు స్వచ్ఛత సేవపై ర్యాలీ నిర్వహించారు. వీధులలో తిరుగుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొణిదేల గ్రామం స్వచ్ఛతలో మొదటి స్థానంలో ఉండేవిధంగా గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసాద్, ఖాజా, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనాథ్, గ్రామ పెద్దలు శివన్న, పాల్గొన్నారు.



కొణిదేలలో ర్యాలీగా వెళుతున్న విద్యార్థులు

పగిడ్యాలలో..

మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో స్వచ్ఛత సేవ కార్యక్రమంపై గురువారం విద్యార్థులు అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛభారత్ కింద ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి వీరారెడ్డి, తహసీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈవో సుభాన్, ఆరోగ్య సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



జూపాడుబంగ్లాలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జూపాడుబంగ్లాలో..

జూపాడుబంగ్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులచే గురువారం స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మీనాకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి ఓజోన్ పొరను రక్షించాలన్నారు. ఎవరైనా చెట్లను అనుమతి లేకుండా నరికి వేస్తుంటే తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకుంటే రోగాలు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

'చదువుల్లో రాణించాలి'

నందికొట్కూరుటౌన్, జనవరి 4: బాలికలు క్రీడలతో పాటు చదువుల్లో రాణించాలని సీఐ వెంకటరమణ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థినులకు గైడ్‌లు, టెస్ట్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, క్రీడాకారులకు పోలీసుశాఖ నుంచి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాలిక పాఠశాలను నందికొట్కూరు ఎస్ఐ లక్ష్మీనారాయణ దత్తత తీసుకున్నారని, సమస్యలు ఉంటే విద్యార్థినులు ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న సీఐ

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు గుడ్‌షెప్పర్డ్ విద్యార్థిని



నంద్యాల (ఎడ్యు కేషన్), జనవరి 4: జాతీయ స్థాయి ఫెన్సింగ్ స్కూల్ గేమ్స్ పోటీలకు నంద్యాల గుడ్‌షెప్పర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థిని జీవన సరస్వతీరెడ్డి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జెస్సీపాల్ తెలిపారు. గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన అండర్-14 రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీల్లో సరస్వతీరెడ్డి ఈపీ విభాగంలో ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర జట్టుకు ఎంపికైందన్నారు. జనవరి 9 నుంచి 13 వరకు నల్గొండలో జరిగే 63వ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొంటుందన్నారు.

స్వచ్ఛతపై జన్మభూమి

- గ్రామ గ్రామాన అవగాహన ర్యాలీలు
- స్వచ్ఛతపై చైతన్య కార్యక్రమాలు





నంద్యాల మండలం అయ్యలూరులో గ్రామ సభ, గడివేముల మండలం కొర్రపోలూరులో రేషన్ కార్డుల పంపిణీ, గోస్పాడు మండలం యాళ్లూరు సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

నంద్యాల రూరల్,టౌన్, జనవరి 4: జన్మభూమి -మాఊరు సందర్భంగా గ్రామాల్లో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీలు నిర్వహించారు. గురువారం మండలంలోని మునగాల గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అయ్యలూరు, చాబోలు గ్రామాల్లో తహసీల్దార్ జయరామిరెడ్డి, ఎంపీడీవో భాస్కర్, ఈవోఆర్డీ దౌలా బృందాలు జన్మభూమి సభలను నిర్వహించారు. మూడో రోజు స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ అనే అంశంపై చంద్రబాబు ప్రసంగాన్ని చదివి వినిపించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛాంధ్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించాయి. మునగాల, పోలూరు, పుసులూరు, చాపిరేవుల గ్రామాలలో విద్యార్థులచే స్వచ్ఛ భారత్ ర్యాలీని ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు రామలక్ష్మమ్మ, లక్ష్మీదేవి, జూపల్లె వాణి, స్థానిక నాయకులు, కార్యదర్శులు అక్బర్, నరేంద్ర, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహానంది తహసీల్దార్ సుబ్బరాయుడు అన్నారు. జన్మభూమి-మాఊరు భాగంగా యు.బొల్లవరంలో కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో స్వచ్ఛతపై విద్యార్థులు, గ్రామస్థులతో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన విధానాన్ని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలన్నారు. ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, తిమ్మాపురం ఆరోగ్యకేంద్రం వైద్యుడు చంద్రశేఖర్, ఎంఈవో రామ సుబ్బయ్య, హౌసింగ్ ఏఈ షఫీవుల్లా, గ్రామస్థులు పాల్గొన్నారు.

గడివేములలో..

గడివేముల మండల ప్రత్యేక అధికారి అంజద్ ఆలీ గురువారం కె. బొల్లవరం, కొర్రపోలూరు గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ రెండు గ్రామాల్లో 20 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేష్ నాయక్, ఏపీవో హరికృష్ణ, సర్పంచ్‌లు సుభద్రమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గోస్పాడులో..

గ్రామాల్లోని సమస్యలకు జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పరిష్కారం లభిస్తుందని మండల నోడల్ అధికారి నాగరాజు అన్నారు. గురువారం యాళ్లూరు గ్రామంలో సర్పంచ్ వరలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గర్భిణులకు సీమంతం చేశారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుగుణశ్రీ, తహసీల్దార్ సుధాకర్, ఎంఈవో అబ్దుల్ కరీం, ఏఈలు అశోక్‌కుమార్, సుగాలన్న, భాస్కర్, ఏవో సుధాకర్, ఏపీఎం ఎల్లయ్య, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పాణ్యంలో..

సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి కార్యక్రమమని పాణ్యం తహసీల్దార్ అనురాధ అన్నారు. ఐదో విడత జన్మభూమి మండలంలోని గగ్గటూరు, సుబ్బరాయుని కొత్తూరు గ్రామాల్లో గురువారం జరిగాయి. గగ్గటూరులోని గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారానికి కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా నేరుగా ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చిందన్నారు. కొత్తూరులో గ్రామసభలో ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి కుటుంబం నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఫిరోజ్‌ఖాన్, సర్పంచ్‌లు శిరీష, ఈవోఆర్డీ రమణ, వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

బండిఆత్మకూరులో..

గ్రామాల్లో ప్రజలు బహిరంగ మలవిసర్జన వెంటనే మానుకోవాలని జన్మభూమి-మాఊరు శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు, డీఐజీ గోపాలరావు సూచించారు. గురువారం 5వ విడత జన్మభూమి మండలంలోని పెద్దదేవళాపురం, భోజనం గ్రామాల్లో సర్పంచ్‌లు శంకరమ్మ, మల్లేశ్వరరెడ్డి అధ్యక్షతన జన్మభూమి సభలను అధికారులు నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా స్కాలర్‌షిప్, వడ్డీ లేని రుణ మంజూరు పత్రాలు, స్ప్రేయర్లు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బమ్మ, తహసీల్దార్ సుధాకర్, ఏఈలు వాసుదేవుడు, సుబ్రహ్మణ్యం, వెంకటరెడ్డి, ఏవో నాగేశ్వరరెడ్డి, ఎంఈవో వెంకటరమణ, డాక్టర్లు రూపేంద్రనాథ్ రెడ్డి, యశోధర, ఏపీఎం సుందరం, ఏపీవో శ్రీకళ, ఏఈ జ్ఞానసూర్యుడు, దేవాదాయఅధికారి స్వర్ణముఖి, కార్యదర్శి మొహిద్దీన్, వీఆర్వో ఏసుపాదం పాల్గొన్నారు.




మహానంది మండలం బొల్లవరంలో అధికారుల ర్యాలీ, బండిఆత్మకూరు మండలం పెద్దదేవళాపురంలో గర్భిణులకు సీమంతం చేస్తున్న డీఐజీ గోపాలరావు

అంధులకు ఆరాధ్యుడు బ్రెయిలీ: ఎమ్మెల్యే

నంద్యాల రూరల్, జనవరి 4: అంధులకు ఆరాధ్యుడు లూయిస్ బ్రెయిలీ అని నంద్యాల ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం స్థానిక సెయింట్ లూయిస్ అంధుల పాఠశాలలో జరిగిన బ్రెయిలీ 209వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు స్వతంత్రంగా జీవనం సాగిస్తున్నారంటే లూయిస్ బ్రెయిలీ చేసిన కృషితోనే అని అన్నారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలైన అంధ విద్యార్థులకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్, హాస్టల్ ఇన్‌చార్జి చర్చిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుగాలిమెట్టలో..

సుగాలిమెట్టలోని చైతన్య వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో లూయిస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ మర్రెడ్డి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీని స్మరించుకోవడం మహాభాగ్యమని అన్నారు. అంధ, మూగ పిల్లల కోసం కంప్యూటర్ శిక్షణ కోసం కంప్యూటర్లను ఆయన అందజేశారు.

సంఘమిత్రలో..

అంధులకు లిపి సృష్టించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని సంఘమిత్ర ఆశ్రమ నిర్వాహకుడు డాక్టర్ ఉదయ శంకర్ అన్నారు. ఈ ఆశ్రమ పాఠశాలకు ప్రభుత్వం, ప్రజలు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



కేక్‌ను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల మున్సిపల్ కమిషనర్‌గా రమణారెడ్డి

అమరావతి, జనవరి 4 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో అదనపు కమిషనర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న జి.రమణారెడ్డిని నంద్యాల మున్సిపాలిటీకి కమిషనర్‌గా నియమిస్తూ మున్సిపల్‌శాఖ ఉత్తర్వులు జారీచేసింది.

వేధింపుల కేసు నమోదు

గడివేముల, జనవరి 4: ఆళ్లగడ్డ మండలం బాచేపల్లె గ్రామానికి చెందిన కోటేనాయక్, అతని తల్లి, సోదరిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామాంజనేయరెడ్డి తెలిపారు. గడివేముల మండలం ఎల్‌కే తండా గ్రామానికి చెందిన రుక్మిణి బాయి కోటేనాయక్‌కు పెద్దల సమక్షంలో వివాహమైంది. ప్రస్తుతం రూ.లక్ష అదనపు కట్నం తెమ్మని రుక్మిణి బాయిని మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారన్న బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఏ కోడూరులో ఉచిత వినికిడి వైద్య శిబిరం



విద్యార్థులకు వినికిడి పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

బండిఆత్మకూరు, జనవరి 4: మండలంలోని ఏ కోడూరు గ్రామంలోని ఎంపీయూపీ స్కూల్ లో శాంతిరామ్ జనరల్ ఆసుపత్రి ఆధ్వ ర్యంలో ఉచిత వినికిడి పరీక్షల వైద్య శిబిరం జరిగింది. గురువారం నేషనల్ ప్రోగ్రామ్ ఫర్ ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డెఫ్‌నెస్ వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు సౌమ్య, రవిబాబులు 65 మంది విద్యార్థులకు వినికిడి పరీక్షలు జరపగా ఇందులో నలుగురికి వినికిడి సమస్య ఉన్నట్లు గుర్తించి వినికిడి యంత్రాలు అందజేశారు. హెచ్‌ఎం విజయభాస్కర్, నరసయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

జన్మభూమిపై విద్యార్థినుల ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

నంద్యాల (కల్చరల్), జనవరి 4: నంద్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జన్మభూమి- మాఊరుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

పత్తికొండ

నేడు ఉపముఖ్యమంత్రి రాక

తుగ్గలి, జనవరి 4: ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి శుక్రవారం తుగ్గలి మండలంలో జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రత్యేక అధికారి చిన్నయ్య, తహసీల్దార్ గోపాల్‌రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో అమృతరాజ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రాంపల్లిలో పలు అభివృద్ధి పథకాల ప్రారంభంతో పాటు జన్మభూమి కార్యక్రమం, బొందిమడుగులలో పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ సెంటర్, సీసీ రోడ్ల శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొనాలని సూచించారు.

రైతు ఆత్మహత్యాయత్నం

పత్తికొండ, జనవరి 4: పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామానికి చెందిన రైతు బలరాం గురువారం ఇంట్లో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయనను పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపకార వేతనాల మంజూరు

మద్దికెర, జనవరి 4: మండలంలోని 2015-16 విద్యాసంవత్సరంలో 9వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు చంద్రన్న పథకం కింద ఉపకారవేతనాలు మంజూరైనట్లు వెలుగు ఇన్‌చార్జి ఏపీఎం మస్తాన్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 1,214 మందికి ఉపకార వేతనాలు మంజూరయ్యాయని తెలిపారు. పాఠశాలలో ఇచ్చిన ఆధార్‌కార్డు అనుసంధానంతో ఉపకార వేతనాలు మంజూరు చేస్తామన్నారు.

'పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం'

పత్తికొండటౌన్, జనవరి 4: పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్న నాడే ప్రతి ఒక్కరి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యశోద గార్డెన్ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం యశోద గార్డెన్ స్కూల్‌లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కింద చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

దేవనకొండ, జనవరి 4: ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కళాశాల డెవలప్‌మెంట్ చైర్మన్ శివప్రసాద్ అన్నారు. గురువారం కళాశాల జన్మభూమి సమన్వయకర్త ఎం.గోవిందరాజులు ఆధ్వర్యంలో బహిరంగ మలవిసర్జన నిషేధంపై కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చి 31లోగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రుక్మిణి, కృష్ణమూర్తి, పరమేష్, శ్రీధర్, సులోచనమ్మ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

మద్దికెర, జనవరి 4: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంబుల నాగిరెడ్డి (76) మృతి చెందాడు. గురువారం తెల్లవారుజామున అస్వస్థతకు గురి కావడంతో చికిత్స నిమిత్తం గుంతకల్లుకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ధనుంజయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి రాజన్నయాదవ్, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళి అర్పించారు.

సేవ చేయడానికే వచ్చా.. ఆశీర్వదించండి

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు


డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

పత్తికొండ టౌన్, జనవరి 4: పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించేందుకు రాజకీయ ప్రవేశం చేశానని, నన్ను ఆదరించి ఆశీర్వదించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా నలకదొడ్డిలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి ఆశీస్సులతో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల సౌకర్యాలు, తాగునీటి సౌకర్యం, ప్రత్యేక స్కూళ్ల నిర్మించామన్నారు. ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సర్పంచ్ లోక్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, బీసీ సెల్ జిల్లా నాయకులు రామానాయుడు, ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ సుకన్య, మాజీ ఎంపీపీ రాజునాయక్, టీడీపీ మండల కన్వీనర్ చెన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, శ్రీనివాసులుగౌడ్, సర్పంచ్‌లు తిప్పన్న, వాకిటి శీను, వెంకోబ, చంద్ర, నరసింహచౌదరి, అంజినయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం

జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు నలకదొడ్డి గ్రామానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబులకు సర్పంచ్ లోక్‌నాథ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామశివారులో ఉన్న నల్లవాగు బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎంకు అటునుంచి గ్రామానికి చెందిన యువకులు మోటర్‌బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు పెద్దఎత్తున ప్రజలు ఎదురు వచ్చి మేళతాళాలతో స్వాగతించారు. అనంతరం జన్మభూమి సభలో 2017 సంవత్సరంలో విద్యుత్‌షాక్‌తో మరణించి పింజరి ఖాజావలి కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందించారు. అలాగే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. గ్రామానికి మంజూరైన నూతన రేషన్‌కార్డులను, రైతులకు ట్రాక్టర్లను అందించారు. వరద ముంపునకు గురైన చిన్నహుల్తి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు డిప్యూటీ కేఈ.కృష్ణమూర్తి చొరవ చూపడంతో ఆ గ్రామస్థులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు హరివర్ధన్, చంద్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.

'సమస్యలు పట్టించుకునే వారు కరువయ్యాడు'

మద్దికెర, జనవరి 4: గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గ్రామస్థులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని బురుజుల గ్రామంలో సర్పంచ్ చంద్రమ్మ అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. గ్రామంలో గుక్కెడు నీరు దొరకక అల్లాడుతున్నామని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. సమస్యలు పరిష్కరించనప్పుడు జన్మభూమి నిర్వహించడం దండగ అని ఎద్దేవా చేశారు. గ్రామంలో వీధి దీపాలు కూడా వేయడం లేదన్నారు. స్పందించిన నోడల్ అధికారి నారాయణ నాయక్, తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ వారం రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నీటి పైపులైన్‌ను వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రాజు, ఏఈలు వెంకటేశ్వర్లు, శివరామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, కార్యదర్శి నాగభూషణం, ఎంఈవో రంగస్వామి, వీఆర్వోలు, పాల్గొన్నారు.

తుగ్గలిలో..:

జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని జడ్పీటీసీ వరలక్ష్మి, ప్రత్యేక అధికారి చిన్నయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంకొండ, సునుసరాళ్ల గ్రామాల్లో సర్పంచ్‌లు రాజేష్, లక్ష్మీనారాయణ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంకొండ గ్రామ ప్రజలు తాగునీరు, ఉపాధి హామీ బిల్లులు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశాల్లో డిప్యూటీ తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఆర్‌ఐ మధుభూషణ్‌రావు, ఏఈలు ఇంతియాజ్‌రాజ్, నాగరాజు, పశువైద్యాధికారి ధనుంజయ, ఏపీఎం కృష్ణమూర్తి, ఏపీవో మాధవశంకర్, ఎంఈవో రామవెంకటేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజునాయక్, వీఆర్వోలు వెంకటరాముడు, రాజు పాల్గొన్నారు.

దేవనకొండలో..:

గ్రామ సమస్యలు జన్మభూమి ద్వారానే పరిష్కారం అవుతాయని నోడల్ అధికారి పార్వతీదేవి, ఎంపీపీ రామచంద్రానాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కరివేముల, ఐరన్‌బండ బీ-సెంటర్‌లో ఆయా గ్రామాల సర్పంచులు హసేన్‌బీ, రామాంజినేయులు అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ బాషా, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని అడ్డుకున్న గ్రామస్థులు

తమ గ్రామానికి రోడ్డు సక్రమంగా లేదని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని గత జన్మభూమి కార్యక్రమంలోనే విన్నవించి నా సమస్య పరిష్కారం కాలేదని, సమస్య పరిష్కారం కాని జన్మభూమి మాకు వద్దంటూ ఐరన్‌బండ గ్రామస్థులు జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. దీంతో అధికారులు కేవలం రేషన్‌కార్డులు మాత్రమే పంపిణీ చేశారు.

వైద్యసేవలపై నిర్లక్ష్యం వద్దు..

డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి


వైద్యులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

పత్తికొండటౌన్, జనవరి4: వైద్యసేవలపై నిర్లక్ష్యం వహించవద్దని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి వైద్య సిబ్బందిని హెచ్చరించారు. గురువారం పత్తికొండ ప్రభుత్వాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలు సక్రమంగా అందడం లేదని, చిన్నపాటి రోగానికి కూడా రెఫర్ టు కర్నూలు అంటున్నారని రోగులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వైద్యులతో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఏవైన పరికరాలు అవసరం అనుకుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, వైద్యులు భాస్కర్ నాయక్, సర్పంచ్‌లు తిప్పన్న, శీను, మండల కన్వీనర్ చెన్నంనాయుడు, సురేంద్ర పాల్గొన్నారు.

నామమాత్రం.. ప్రమాదకరం

చెన్నంపల్లి కోటలో 23వ రోజు కొనసాగిన తవ్వకాలు


ప్రమాదకర రాళ్ల నడుమ పనులు చేస్తున్న కూలీలు

పత్తికొండ/తుగ్గలి, జనవరి4: చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం చేపట్టిన తవ్వకాలు 23వరోజు గురువారం కొనసాగాయి. 10 మంది కూలీలు బురుజు తవ్వకాల్లో రాళ్లు ఎత్తివేశారు. అయితే పురాతన కట్టడమైన బురుజులో ఇప్పటికే 10 అడుగుల మేర కూలీలు తవ్వకాలు చేపట్టి మట్టిని, రాళ్లను ఎత్తిపోశారు. కాగా బురుజు కోట నిర్మాణం కూడా కేవలం రాతిపై రాయి పేర్చి ఉండడం, పురాతన కట్టడం కావడంతో గోడ కూలి ప్రమాదం జరిగే పరిస్థితి కూడా కనిపిస్తోంది. అయితే ప్రభుత్వం మాత్రం తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో కూలీలకు ఎలాంటి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దీనికి తోడు అధికారులు అందించిన హెల్మెట్లు ధరించకుండా కూలీలు పనుల్లో పాల్గొంటున్నారు.

పర్యవేక్షణ లోపంతో జరుగుతున్న తవ్వకాల్లో ఏదైన ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

దుండగుల దాడిలో వ్యక్తికి కత్తిపోట్లు


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెట్టెప్ప

పత్తికొండ, జనవరి 4: పత్తికొండ మండలం హోసూరు సమీపంలో హంద్రీనీవా కాలువ సమీపంలో గుర్తుతెలియని దుండగుల దాడిలో నెట్టెప్ప అనే వ్యక్తి కత్తిపోటుకు గురయ్యాడు. బాధితుడి కథనం మేరకు పత్తికొండ పట్టణంలో నివసిస్తున్న నెట్టెప్ప గురువారం గుంతకల్ వెళ్లి సాయంత్రం పత్తికొండకు బస్సులో తిరిగి వస్తున్నాడు. కడుపులో ఇబ్బందిగా ఉండడంతో హోసూరులో బస్సు దిగి బహిర్భూమికి వెళ్లాడు. తిరిగి పత్తికొండకు వెళ్లేందుకు ఆటో కోసం ఎదురు చూస్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించి బైక్‌పై ఎక్కించుకుని హంద్రీనీవా కాలువ సమీపంలో తనవద్ద ఉన్న రూ.300 లాక్కొని కత్తితో పొడిచి పరారయ్యారని పోలీసులకు తెలిపాడు. బంధువులు వెళ్లి హుటాహుటిన నెట్టెప్పను పత్తికొండ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. పత్తికొండ సీఐ విక్రంసింహ, ఎస్ఐ మధుసూదన్ బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

'శనగ పంట ఎండిపోతోంది.. ఆదుకోండి..'

మద్దికెర, జనవరి 4: అప్పోసప్పో చేసి పంటను సాగు చేశామని తీరా పంట చేతికి వచ్చే సమయంలో శనగ పంట ఎండిపోతోందని, ఆదుకోవాలని రైతులు అధికారులను కోరారు. గురువారం మండల పరిధిలోని బురుజుల గ్రామానికి చెందిన రైతులు ఏడీఏ నారాయణనాయక్, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, తహసీల్దార్ వేణుగోపాల్‌కు ఎండిపోయిన శనగపంటను చూపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎకరాకు రూ.20వేలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేశామని, తీరా చేతికి వచ్చే సమయంలో చచ్చిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది ఏదో ఒక రకంగా దెబ్బ తింటూనే ఉన్నామన్నారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

పత్తికొండ

నేడు ఉపముఖ్యమంత్రి రాక

తుగ్గలి, జనవరి 4: ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి శుక్రవారం తుగ్గలి మండలంలో జరిగే జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ప్రత్యేక అధికారి చిన్నయ్య, తహసీల్దార్ గోపాల్ రావు, ఇన్‌చార్జి ఎంపీడీవో అమృతరాజ్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ మండల పరిధిలోని రాంపల్లిలో పలు అభివృద్ధి పథకాల ప్రారంభంతో పాటు జన్మభూమి కార్యక్రమం, బొందిమడుగులలో పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ సెంటర్, సీసీ రోడ్డు శంకుస్థాపన వంటి అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు అందరూ పాల్గొనాలని సూచించారు.

సేవ చేయడానికే వచ్చా.. ఆశీర్వదించండి

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు



డిప్యూటీ సీఎంకు మనస్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

పత్తికొండ టౌన్, జనవరి 4: పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించేందుకు రాజకీయ ప్రవేశం చేశానని, నన్ను ఆదరించి ఆశీర్వదించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు పేర్కొన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా నలకదొడ్డిలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించామన్నారు. డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి ఆశీస్సులతో ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యాలు, తాగునీటి సౌకర్యం, ప్రత్యేక స్కూళ్లు నిర్మించామన్నారు. ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సర్పంచ్ లోక్‌నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ శ్రీనివాసులు, బీసీ సెల్ జిల్లా నాయకులు రామానాయుడు, ఎంపీపీ రాజేశ్వరి, జడ్పీటీసీ సుకన్య, మాజీ ఎంపీపీ రాజునాయక్, టీడీపీ మండల కన్వీనర్ చెన్నంనాయుడు, ప్రధాన కార్యదర్శి సురేంద్ర, శ్రీనివాసులుగౌడ్, సర్పంచ్‌లు తిప్పన్న, వాకిటి శీను, వెంకోబ, చంద్ర, నరసింహాచౌదరి, అంజినయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఘనస్వాగతం

జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు నలకదొడ్డి గ్రామానికి విచ్చేసిన డిప్యూటీ సీఎం కేఈ.కృష్ణమూర్తి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబులకు సర్పంచ్ లోక్‌నాథ్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ముందుగా గ్రామశివారులో ఉన్న నల్లవాగు బ్రిడ్జికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎంకు అటునుంచి గ్రామానికి చెందిన యువకులు మోటర్‌బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు పెద్దఎత్తున ప్రజలు ఎదురు వచ్చి మేళతాళాలతో స్వాగతించారు. అనంతరం జన్మభూమి సభలో 2017 సంవత్సరంలో విద్యుత్‌షాక్‌తో మరణించి పింజరి ఖాజావలి కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును డిప్యూటీ సీఎం అందించారు. అలాగే గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. గ్రామానికి మంజూరైన నూతన రేషన్‌కార్డులను, రైతులకు ట్రాక్టర్లను అందించారు. వరద ముంపునకు గురైన చిన్నహుల్తి బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు డిప్యూటీ కేఈ.కృష్ణమూర్తి చొరవ చూపడంతో ఆ గ్రామస్థులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు హరివర్ధన్, చంద్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.

'సమస్యలు పట్టించుకునే వారు కరువయ్యాడు'

మద్దికెర, జనవరి 4: గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్నా పట్టించుకునే నాదుడే కరువయ్యాడని గ్రామస్థులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని బురుజుల గ్రామంలో సర్పంచ్ చంద్రమ్మ అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం జరిగింది. గ్రామంలో గుక్కెడు నీరు దొరకక అల్లాడుతున్నామని ప్రజలు అధికారుల దృష్టికి తీసుకవచ్చారు. సమస్యలు పరిష్కరించనప్పుడు జన్మభూమి నిర్వహించడం దండగ అని ఎద్దేవా చేశారు. గ్రామంలో వీధి దీపాలు కూడా వేయడం లేదన్నారు. స్పందించిన నోడల్ అధికారి నారాయణ నాయక్, తహసీల్దార్ వేణుగోపాల్ మాట్లాడుతూ వారం రోజుల్లో నీటి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నీటి పైపులైన్‌ను వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్‌రాజు, ఏఈలు వెంకటేశ్వర్లు, శివరామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, కార్యదర్శి నాగభూషణం, ఎంఈవో రంగస్వామి, వీఆర్వోలు, పాల్గొన్నారు.

తుగ్గలిలో..:

జన్మభూమి మా ఊరు కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారం కోసమేనని జడ్పీటీసీ వరలక్ష్మి, ప్రత్యేక అధికారి చిన్నయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంకొండ, నునుసరాళ్ల గ్రామాల్లో సర్పంచ్‌లు రాజేష్, లక్ష్మీనారాయణ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంకొండ గ్రామ ప్రజలు తాగునీరు, ఉపాధి హామీ బిల్లులు అందడం లేదని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశాల్లో డిప్యూటీ తహసీల్దార్ వెంకటలక్ష్మి, ఆర్‌ఐ మధుభూషణ్‌రావు, ఏఈలు ఇంతియాజ్‌రాజ్, నాగరాజు, పశువైద్యాధికారి ధనుంజయ, ఏపీఎం కృష్ణమూర్తి, ఏపీవో మాదవశంకర్, ఎంఈవో రామవెంకటేష్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజునాయక్, వీఆర్వోలు వెంకటరాముడు, రాజు పాల్గొన్నారు.

దేవనకొండలో..:

గ్రామ సమస్యలు జన్మభూమి ద్వారానే పరిష్కారం అవుతాయని నోడల్ అధికారి పార్వతిదేవి, ఎంపీపీ రామచంద్రనాయుడు, టీడీపీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కరివేముల, ఐరన్‌బండ బీ-సెంటర్‌లో ఆయా గ్రామాల సర్పంచులు హుసేన్‌బీ, రామాంజనేయులు అధ్యక్షతన జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో మహబూబ్ బాషా, మండల వ్యవసాయాధికారి అల్తాఫ్ అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని అడ్డుకున్న గ్రామస్థులు

తమ గ్రామానికి రోడ్డు సక్రమంగా లేదని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని గత జన్మభూమి కార్యక్రమంలోనే విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని, సమస్య పరిష్కారం కాని జన్మభూమి మాకు వద్దంటూ ఐరన్‌బండ గ్రామస్థులు జన్మభూమి కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. దీంతో అధికారులు కేవలం రేషన్‌కార్డులు మాత్రమే పంపిణీ చేశారు.

వైద్యసేవలపై నిర్లక్ష్యం వద్దు..

డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి



వైద్యులతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం

పత్తికొండటౌన్, జనవరి4: వైద్యసేవలపై నిర్లక్ష్యం వహించవద్దని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి వైద్య సిబ్బందిని హెచ్చరించారు. గురువారం పత్తికొండ ప్రభుత్వాస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యసేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవలు సక్రమంగా అందడం లేదని, చిన్నపాటి రోగానికి కూడా రెఫర్ టు కర్నూలు అంటున్నారని రోగులు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వైద్యులతో ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పత్తికొండ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఆస్పత్రికి సంబంధించి ఏవైన పరికరాలు అవసరం అనుకుంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, వైద్యులు భాస్కర్ నాయక్, సర్పంచ్‌లు తిప్పన్న, శీను, మండల కన్వీనర్ చెన్నంనాయుడు, సురేంద్ర పాల్గొన్నారు.

నామమాత్రం.. ప్రమాదకరం

చెన్నంపల్లి కోటలో 23వ రోజు కొనసాగిన తవ్వకాలు



ప్రమాదకర రాళ్ల నడుమ పనులు చేస్తున్న కూలీలు

పత్తికొండ/తగ్గలి, జనవరి4: చెన్నంపల్లి కోటలో ప్రభుత్వం చేపట్టిన తవ్వకాలు 23వరోజు గురువారం కొనసాగాయి. 10 మంది కూలీలు బురుజు తవ్వకాల్లో రాళ్లు ఎత్తివేశారు. అయితే పురాతన కట్టడమైన బురుజులో ఇప్పటికే 10 అడుగుల మేర కూలీలు తవ్వకాలు చేపట్టి మట్టిని, రాళ్లను ఎత్తిపోశారు. కాగా బురుజు కోట నిర్మాణం కూడా కేవలం రాతిపై రాయి పేర్చి ఉండడం, పురాతన కట్టడం కావడంతో గోడ కూలి ప్రమాదం జరిగే పరిస్థితి కూడా కనిపిస్తోంది. అయితే ప్రభుత్వం మాత్రం తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో కూలీలకు ఎలాంటి రక్షణ కల్పించే దిశగా చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దీనికి తోడు అధికారులు అందించిన హెల్మెట్లు ధరించకుండా కూలీలు పనుల్లో పాల్గొంటున్నారు. పర్యవేక్షణ లోపంతో జరుగుతున్న తవ్వకాల్లో ఏదైన ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరని నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

దుండగుల దాడిలో వ్యక్తికి కత్తిపోట్లు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెట్టెప్ప

పత్తికొండ, జనవరి 4: పత్తికొండ మండలం హోసూరు సమీపంలో హంద్రీనీవా కాలువ సమీపంలో గుర్తుతెలియని దుండగుల దాడిలో నెట్టెప్ప అనే వ్యక్తి కత్తిపోటుకు గురయ్యాడు. బాధితుడి కథనం మేరకు పత్తికొండ పట్టణంలో నివసిస్తున్న నెట్టెప్ప గురువారం గుంతకల్ వెళ్లి సాయంత్రం పత్తికొండకు బస్సులో తిరిగి వస్తున్నాడు. కడుపులో ఇబ్బందిగా ఉండడంతో హోసూరులో బస్సు దిగి బహిర్భూమికి వెళ్లాడు. తిరిగి పత్తికొండకు వెళ్లేందుకు ఆటో కోసం ఎదురు చూస్తుండగా మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు కత్తితో బెదిరించి బైక్‌పై ఎక్కించుకుని హంద్రీనీవా కాలువ సమీపంలో తనవద్ద ఉన్న రూ.300 లాక్కొని కత్తితో పొడిచి వెళ్లినట్లు పోలీసులకు తెలిపాడు. బంధువులు హుటాహుటిన నెట్టెప్పను పత్తికొండ ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ చేశారు. పత్తికొండ సీఐ విక్రంసింహ, ఎస్ఐ మధుసూదన్ బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

'శనగ పంట ఎండిపోతోంది.. ఆదుకోండి..'

మద్దికెర, జనవరి 4: అప్పోసప్పో చేసి పంటను సాగు చేశామని తీరా పంట చేతికి వచ్చే సమయంలో శనగ పంట ఎండిపోతోందని, ఆదుకోవాలని రైతులు అధికారులను కోరారు. గురువారం మండల పరిధిలోని బురుజుల గ్రామానికి చెందిన రైతులు ఏడీఏ నారాయణనాయక్, వ్యవసాయ శాఖాధికారి కిరణ్‌కుమార్, తహసీల్దార్ వేణుగోపాల్‌కు ఎండిపోయిన శనగపంటను చూపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎకరాకు రూ.20వేలు పెట్టుబడి పెట్టి పంటలు సాగుచేశామని, తీరా చేతికి వచ్చే సమయంలో చచ్చిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది ఏదో ఒక రకంగా దెబ్బ తింటూనే ఉన్నామన్నారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

రైతు ఆత్మహత్యాయత్నం

పత్తికొండ, జనవరి 4: పత్తికొండ మండలం కోతిరాళ్ల గ్రామానికి చెందిన రైతు బలరాం గురువారం ఇంట్లో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆయనను పత్తికొండ ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపకార వేతనాల మంజూరు

మద్దికెర, జనవరి 4: మండలంలోని 2015-16 విద్యాసంవత్సరంలో 9వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు చంద్రన్న పథకం కింద ఉపకారవేతనాలు మంజూరైనట్లు వెలుగు ఇన్‌చార్జి ఏపీఎం మస్తాన్ తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మొత్తం 1,214 మందికి ఉపకార వేతనాలు మంజూరయ్యాయని తెలిపారు. పాఠశాలలో ఇచ్చిన ఆధార్‌కార్డు అనుసంధానంతో ఉపకార వేతనాలు మంజూరు చేస్తామన్నారు.

'పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం'

పత్తికొండటౌన్, జనవరి 4: పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకున్న నాడే ప్రతి ఒక్కరి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని యశోద గార్డెన్ స్కూల్ కరస్పాండెంట్ వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. గురువారం యశోద గార్డెన్ స్కూల్‌లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కింద చేతుల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

దేవనకొండ, జనవరి 4: ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్, కళాశాల డెవలప్‌మెంట్ చైర్మన్ శివప్రసాద్ అన్నారు. గురువారం కళాశాల జన్మభూమి సమన్వయకర్త ఎం.గోవిందురాజులు ఆధ్వర్యంలో బహిరంగ మలవిసర్జన నిషేధంపై కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌ను ఓడీఎఫ్ రాష్ట్రంగా మార్చి 31లోగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు రుక్మిణి, కృష్ణమూర్తి, పరమేష్, శ్రీధర్, సులోచనమ్మ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

మద్దికెర, జనవరి 4: మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జంబుల నాగిరెడ్డి (76) మృతి చెందాడు. గురువారం తెల్లవారుజామున అస్వస్థతకు గురి కావడంతో చికిత్స నిమిత్తం గుంతకల్లుకు తరలించగా కోలుకోలేక మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఈ.శ్యాంబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, కేడీసీసీ బ్యాంక్ మాజీ వైస్‌చైర్మన్ ఎస్.రామచంద్రారెడ్డి, జడ్పీటీసీ పురుషోత్తంచౌదరి, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు ధనుంజయుడు, టీడీపీ జిల్లా కార్యదర్శి రాజన్నయాదవ్, టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణ, వైసీపీ మండల అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఎమ్మిగనూరు



ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే

క్రికెట్ విజేత ఆదోని

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 4: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన బీవీ స్మారక క్రికెట్ పోటీల్లో ఆదోని సచిన్ లెవెన్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఆదోని సచిన్ లెవెన్, ఎమ్మిగనూరు బుల్స్ బుల్లెట్ తలపడ్డాయి. విజేతకు రూ. 1,00,016 రన్నరప్‌కు రూ. 50,016 ఎమ్మెల్యే బీవీ అందజేశారు.

సంక్షిప్తం

అకట్టుకున్న కోలాటం..



కోలాటం అడుతున్న భక్తులు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి4: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా గురువారం జానపద కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కళాకారులు అలరించారు.

జన్మభూమిలో సీపీఎం నాయకుల ఆందోళన

నందవరం, జనవరి 4: గురువారం రాయచోటి గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో సీపీఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. నాయకుడు దేవపుత్ర సమస్యలు పరిష్కరిచడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాయచోటి గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్లు వేయలేదని, గురుజాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేక మహిళలు బహి ర్భూమికి వెళ్తున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ స్తంబాలకు సిమెంట్ పెచ్చులూడి కడ్డీలు తేలాయని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.

పార్కు అభివృద్ధి : ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, జనవరి 4: పట్టణంలోని గాంధీనగర్ తారకరామ పార్కును రూ. 20లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బీ.వీ. తెలిపారు. గురువారం ఈ మేరకు ఎమ్మెల్యే పార్కు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు మొక్కలు, టీవీ, వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, నాయకులు కోండయ్య, దాదా, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరుడికి పూజలు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 4: నీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నీలకంఠేశ్వర స్వామి మూలవిరాట్‌కు అర్చకులు పూజలు నిర్వహించారు. అభిషేకం, విభూతి దారణ, అలంకరణ, ఆకుపూజ, మహా మంగళహారతి వంటి పూజలు చేశారు. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సాయసరస్వతి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డిలు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు రాకతో ఆలయం కిటకిటలాడింది.

'స్వచ్ఛ ఎమ్మిగనూరుకు కృషి'

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 4: స్వచ్ఛ ఎమ్మిగనూరుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి - మా ఊరు లో భాగంగా గురువారం జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అలక్ష్యం

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ప్రతి మండలానికి లక్ష్యాన్ని విధించింది. అయితే నందవరం అధికారులకు మాత్రం ఇదేమీ పట్టడం లేదు. ప్రజలు నిర్మించుకుంటామన్నా నిరాకరిస్తున్నారు. స్వయంగా కలెక్టర్ హెచ్చరించినా కూడా తీరు మారలేదు మరి.

- **లక్ష్యానికి దూరంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం**
- **ప్రజలు అడుగుతున్నా పట్టించుకోని అధికారులు**
- **స్వయంగా కలెక్టర్ హెచ్చరించినా అంతే తీరు..**

నందవరం, జనవరి 4: ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి అధికారులపై ఒత్తిడి తెస్తున్నా ఫలితం ఉండడం లేదు. నందవరం మండలానికి 700 మరుగుదొడ్లు నిర్మించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకూ 975 మాత్రమే పూర్తయ యాయి. మండలం వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యానికి దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.

గతంలో నిర్మించుకోకున్నా బిల్లులు..

గత ప్రభుత్వం 2003లో మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు రెండు క్వింటాళ్ల బియ్యంతో పాటు రూ. 2వేలు నగదు అందించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపంతో మరుగుదొడ్లు నిర్మించుకోకుండానే నిధులు స్వాహా అయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై బాత్‌రూంలకే బిల్లులు మంజూరు చేసినట్లు సమాచారం.

ప్రజలు ఆసక్తి చూపుతున్నా పట్టించుకోని అధికారులు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు మాత్రం జాబితాలో మీ పేరు లేదంటూ నిరాకరిస్తున్నారు. దీంతో ప్రజలు మూడు నెలలుగా గుంతలు తవ్వుకొని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సిద్ధమైన అధికారులనుంచి సహకారం తెలుస్తోంది.

కలెక్టర్ ఆదేశాల బేఖతార్..

లబ్దిదారులు అడిగిన వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, స్థానిక అధికారులు బేఖాతర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రజలు కాళ్లరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బహిర్భూమికి పోవాల్సి వస్తోందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అడిగిన వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది.



మరుగుదొడ్ల కోసం తవ్విన గుంతలు

స్వయంగా కలెక్టర్ హెచ్చరించినా..

ఆరు రోజుల క్రితం నందవరం మండలం మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడటంపై కలెక్టర్ సత్యనారాయణ తనిఖీ చేసి నందవరం, ముగతి గ్రామాలను పరిశీలించారు. ఎంపీడీవో వేణుగోపాల్ నాయుడు, అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పని తీరు ఇలాగే ఉంటే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే బీవీ సైతం హెచ్చరించారు.

మూడు నెలలుగా తిరుగుతున్నా..



మరుగుదొడ్డి నిర్మాణం కోసం మూడు నెలలుగా ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ఇచ్చి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మంజూరు కాలేదు. జాబితాలో పేరు లేదన్నారు. **- నాగరాజు, ధర్మాపురం**

గుంత తవ్వి వదిలేశా



వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అధికారులు చెప్పడంతో ఇంటి పక్కనే గుంతను తవ్వుకున్నా. రెండు నెలలైనా నిర్మాణం చేపట్టలేదు. అధికారులను అడిగితే పేరు లేదంటున్నారు. గుంతను పూడ్చుకున్నా. **- రంజాన్‌బీ, ముగతి**

కూరగాయలు సాగు చేయాలి

- **కలెక్టర్ సత్యనారాయణ**



గోనెగండ్లలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గోనెగండ్ల, జనవరి 4: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ వద్ద అధికారులు కూరగాయలు సాగు చేయాలని కలెక్టర్ సత్యనారాయణ కోరారు. గురువారం ఆయన గోనెగండ్లకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ కూరగాయాలు సాగుచేసి వాటిని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో మరు గుదొడ్డి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, మీ ఇళ్లలో మరుగుదొడ్డి ఉందా.. లేదా అని ప్రశ్నించారు. లేని కుటుంబాలకు మరుగుదొడ్డి మంజూరు చేయాలని అధికారులను అదేశించారు. నేరుడుప్పల గ్రామంలో రక్తహీనత ఉన్న ఇద్దరు పిల్లల సమస్యను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకరాగా, సీఎం రీలిఫ్ ఫండ్‌కు నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మురళీకృష్ణ, ఎంపీడీవో నాగరాజు, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, జూనియర్ అసిస్టెంట్ సతీష్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మలాన్ బాషా, అనీల్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'



పార్లపల్లిలో కళాజాతా ప్రదర్శన

గోనెగండ్ల/ ఎమ్మిగనూరు రూరల్, జనవరి 4: సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని ఎంపీడీవో నాగరాజు, డీటీ ఉమారాణి అన్నారు. గురువారం గోనెగండ్ల మండలం నేరు డుప్పల, ఒంటెడుదిన్నె గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హమీ ఇచ్చారు. పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, మల్లికార్జున, శివయ్య పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మండలంలో..

పార్లపల్లి, పెసలదిన్నె గ్రామాల్లో గురువారం అధికారులు జన్మభూమి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం పార్లపల్లిలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పెసలదిన్నెలో ఎంపీడీవో రమణమూర్తి ఆధ్వర్యంలో ఆయాశాఖల అధికారులు లబ్ధిదారులు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను కళాజాత బృందం పాటల రూపంలో తెలియజేశారు. ప్రత్యేక అధికారి సెల్వం, ఈవోఆర్డీ వెంకటరమణ, వెలుగు సీసీ షబీనాగేబం, ఆర్‌డబ్ల్యూఎస్ మధుకృష్ణ, వాటర్‌షెడ్ పీవో మాలిక్, ఏటీ సుబ్బయ్య, ఈసీ నరేష్, అనిమేష్, ఆర్ఐలు రామయ్య, నాగేష్, ఏపీఎం శ్రీనివాసులు, వైద్యాధికారి శ్రవంతి పాల్గొన్నారు.



జాతరలో పాల్గొన్న రుద్రగౌడ్



మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



డిప్యూటీ సీఎంతో ఎమ్మెల్యే బీవీ, తిక్కారెడ్డి, ఎంపీ బుట్టా.

క్రికెట్ విజేత ఆదోని

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 4: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన బీవీ స్మారక క్రికెట్ పోటీల్లో ఆదోని సచిన్ లెవెన్ జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఆదోని సచిన్ లెవెన్, ఎమ్మిగనూరు బుల్స్ బుల్లెట్ తలపడ్డాయి. విజేతకు రూ. 1,00,016 రన్నరప్‌కు రూ. 50,016 ఎమ్మెల్యే బీవీ అందజేశారు.


ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే

వ్యక్తిగత మరుగుదొడ్లపై అలక్ష్యం

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం ప్రతి మండలానికి లక్ష్యాన్ని విధించింది. అయితే నందవరం అధికారులకు మాత్రం ఇదేమీ పట్టడం లేదు. ప్రజలు నిర్మించుకుంటామన్నా నిరాకరిస్తున్నారు. స్వయంగా కలెక్టర్ హెచ్చరించినా కూడా తీరు మారలేదు మరి.

- **లక్ష్యానికి దూరంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం**
- **ప్రజలు అడుగుతున్నా పట్టించుకోని అధికారులు**
- **స్వయంగా కలెక్టర్ హెచ్చరించినా అంతే తీరు..**

నందవరం, జనవరి 4: ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మించుకోవాలని కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి అధికారులపై ఒత్తిడి తెస్తున్నా ఫలితం ఉండడం లేదు. నందవరం మండలానికి 700 మరుగుదొడ్లు నిర్మించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకూ 975 మాత్రమే పూర్తయ యాయి. మండలం వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యానికి దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది.

గతంలో నిర్మించుకోకున్నా బిల్లులు..

గత ప్రభుత్వం 2003లో మరుగుదొడ్డి నిర్మించుకున్న లబ్ధిదారులకు రెండు క్వింటాళ్ల బియ్యంతో పాటు రూ. 2వేలు నగదు అందించారు. అయితే అధికారుల పర్యవేక్షణ లోపంతో మరుగుదొడ్లు నిర్మించుకోకుండానే నిధులు స్వాహా అయినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై బాత్‌రూంలకే బిల్లులు మంజూరు చేసినట్లు సమాచారం.

ప్రజలు ఆసక్తి చూపుతున్నా పట్టించుకోని అధికారులు

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అయితే అధికారులు మాత్రం జాబితాలో మీ పేరు లేదంటూ నిరాకరిస్తున్నారు. దీంతో ప్రజలు మూడు నెలలుగా గుంతలు తవ్వుకొని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి సిద్ధమైన అధికారులనుంచి సహకారం తెలుస్తోంది.

కలెక్టర్ ఆదేశాల బేఖతార్..

లబ్దిదారులు అడిగిన వెంటనే వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, స్థానిక అధికారులు బేఖాతర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మరుగుదొడ్ల నిర్మాణం కోసం ప్రజలు కాళ్లరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బహిర్భూమికి పోవాల్సి వస్తోందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అడిగిన వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది.


మరుగుదొడ్ల కోసం తవ్విన గుంతలు

స్వయంగా కలెక్టర్ హెచ్చరించినా..

ఆరు రోజుల క్రితం నందవరం మండలం మరుగుదొడ్ల నిర్మాణంలో వెనుకబడటంపై కలెక్టర్ సత్యనారాయణ తనిఖీ చేసి నందవరం, ముగతి గ్రామాలను పరిశీలించారు. ఎంపీడీవో వేణుగోపాల్ నాయుడు, అధికారుల పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పని తీరు ఇలాగే ఉంటే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఎమ్మెల్యే బీవీ సైతం హెచ్చరించారు.

మూడు నెలలుగా తిరుగుతున్నా..



మరుగుదొడ్డి నిర్మాణం కోసం మూడు నెలలుగా ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ఇచ్చి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మంజూరు కాలేదు. జాబితాలో పేరు లేదన్నారు. **- నాగరాజు, ధర్యాపురం**

గుంత తవ్వి వదిలేశా



వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని అధికారులు చెప్పడంతో ఇంటి పక్కనే గుంతను తవ్వుకున్నా. రెండు నెలలైనా నిర్మాణం చేపట్టలేదు. అధికారులను అడిగితే పేరు లేదంటున్నారు. గుంతను పూడ్చుకున్నా. **- రంజాన్‌బీ, ముగతి**

కూరగాయలు సాగు చేయాలి

- **కలెక్టర్ సత్యనారాయణ**


గోనెగండ్లలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గోనెగండ్ల, జనవరి 4: తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ వద్ద అధికారులు కూరగాయలు సాగు చేయాలని కలెక్టర్ సత్యనారాయణ కోరారు. గురువారం ఆయన గోనెగండ్లకు వచ్చారు. ఆయన మాట్లాడుతూ కూరగాయాలు సాగుచేసి వాటిని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ప్రతి అంగన్‌వాడి కేంద్రంలో మరు గుదొడ్డి ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి, మీ ఇళ్లలో మరుగుదొడ్డి ఉందా.. లేదా అని ప్రశ్నించారు. లేని కుటుంబాలకు మరుగుదొడ్డి మంజూరు చేయాలని అధికారులను అదేశించారు. నేరుడుప్పల గ్రామంలో రక్తహీనత ఉన్న ఇద్దరు పిల్లల సమస్యను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకరాగా, సీఎం రీలిఫ్ ఫండ్‌కు నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మురళీకృష్ణ, ఎంపీడీవో నాగరాజు, పీఆర్ ఏఈ వెంక టేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, జూనియర్ అసిస్టెంట్ సతీష్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మలాన్ బాషా, అనీల్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికే జన్మభూమి'


పార్లపల్లిలో కళాజాతా ప్రదర్శన

గోనెగండ్ల/ ఎమ్మిగనూరు రూరల్, జనవరి 4: సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి నిర్వహిస్తోందని ఎంపీడీవో నాగరాజు, డీటీ ఉమారాణి అన్నారు. గురువారం గోనెగండ్ల మండలం నేరు డుప్పల, ఒంటెడుదిన్నె గ్రామాల్లో జన్మభూమి నిర్వహించారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మునెయ్య, మల్లికార్జున, శివయ్య పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు మండలంలో..

పార్లపల్లి, పెసలదిన్నె గ్రామాల్లో గురువారం అధికారులు జన్మభూమి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం పార్లపల్లిలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పెసలదిన్నెలో ఎంపీడీవో రమణమూర్తి ఆధ్వర్యంలో ఆయాశాఖల అధికారులు లబ్ధిదారులు పింఛన్లు, రేషన్ కార్డులు అందజేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను కళాజాత బృందం పాటల రూపంలో తెలియజేశారు. ప్రత్యేక అధికారి సెల్వం, ఈవోఆర్డీ వెంకటరమణ, వెలుగు సీసీ షబీనాగేబం, ఆర్‌డబ్ల్యూఎస్ మధుకృష్ణ, వాటర్‌షెడ్ పీవో మాలిక్, ఏటీ సుబ్బయ్య, ఈసీ నరేష్, అనిమేష్, ఆర్‌ఐలు రామయ్య, నాగేష్, ఏపీఎం శ్రీనివాసులు, వైద్యాధికారి శ్రవంతి పాల్గొన్నారు.


జాతరలో పాల్గొన్న రుద్రగౌడ్


మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


డిప్యూటీ సీఎంతో ఎమ్మెల్యే బీవీ, తిక్కారెడ్డి, ఎంపీ బుట్టా..

సంక్షిప్తం

అకట్టుకున్న కోలాటం..


కోలాటం అడుతున్న భక్తులు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి4: నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా గురువారం జానపద కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కళాకారులు అలరించారు.

జన్మభూమిలో సీపీఎం నాయకుల ఆందోళన

నందవరం, జనవరి 4: గురువారం రాయచోటి గ్రామంలో నిర్వహిచిన జన్మభూమిలో సీపీఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. నాయకుడు దేవపుత్ర సమస్యలు పరిష్కరిచడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాయచోటి గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్లు వేయలేదని, గురుజాలలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేక మహిళలు బహిర్భూమికి వెళ్తున్నారని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. విద్యుత్ స్తంబాలకు సిమెంట్ పెచ్చులూడి కడ్డీలు తేలాయని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు.

పార్కు అభివృద్ధి : ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, జనవరి 4: పట్టణంలోని గాంధీనగర్ తారకరామ పార్కును రూ. 20లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే బీ.వీ. తెలిపారు. గురువారం ఈ మేరకు ఎమ్మెల్యే పార్కు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పచ్చదనం పెంపొందించడంతో పాటు మొక్కలు, టీవీ, వాటర్ ఫౌంటేన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, డీఈ వెంకటేశ్వర్లు, నాయకులు కోండయ్య, దాదా, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరుడికి పూజలు

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 4: నీలకంఠేశ్వర స్వామి రథోత్సవాన్ని పురసక్కరించుకుని గురువారం నీలకంఠేశ్వర స్వామి మూలవిరాట్‌కు అర్చకులు పూజలు నిర్వహించారు. అభిషేకం, విభూతి దారణ, అలంకరణ, ఆకుపూజ, మహా మంగళహారతి వంటి పూజలు చేశారు. డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సాయసరస్వతి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డిలు స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు రాకతో ఆలయం కిటకిటలాడింది.

'స్వచ్ఛ ఎమ్మిగనూరుకు కృషి'

ఎమ్మిగనూరు టౌన్, జనవరి 4: స్వచ్ఛ ఎమ్మిగనూరుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. జన్మభూమి - మా ఊరు లో భాగంగా గురువారం జూనియర్ కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.

ఆదోని టౌన్

ఉద్యోగ క్రీడాకారుల ప్రతిభ

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: ఎమ్మిగనూరు నీలకంఠేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆదోని ఉద్యోగ క్రీడాకారులు సత్తా చాటారు. ఎమ్మిగనూరుకు చెందిన సహ్రాన్, ప్రవీణ్‌ల జట్టుపై ఆదోనికి చెందిన టీచర్ నాగరాజు, కానిస్టేబుల్ ఎలిషా గెలుపొందారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఆదోని ఇండోర్ స్టేడియం ప్లేయర్స్ రాము, ఖలీల్, అంజి అభినందనలు తెలిపారు.



బహుమతి అందుకుంటున్న దృశ్యం

సంక్షిప్తం

సీపీఐ కార్యదర్శిగా భూపేష్



ఆలూరు, జనవరి 4: ఆలూరు మండల సీపీఐ కార్యదర్శిగా కె.భూపేష్ నియామకమయ్యారు. గురువారం ఆస్పరిలో జరిగిన సీపీఐ తాలుకా మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలూరు మండల కమిటీని ఎంపిక చేశారు. సహాయ కార్యదర్శిగా బాషాతో పాటు మరో 19 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన భూపేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. అవకాశం కల్పించిన జిల్లా కమిటీకి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రామాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఉపాధ్యాయులను మినహాయించాలి'



మాట్లాడుతున్న ఉరుకుందప్ప

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమం నుంచి ఉపాధ్యాయులను, విద్యార్థులను మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందప్ప అన్నారు. గురువారం పురపాలక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమానికి కొంత మంది ఉపాధ్యాయులను నోడల్ అధికారులుగా, విద్యార్థులను గ్రామ సభలలో భాగస్వామ్యం చేయడం తగదన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, దీని వల్ల పాఠ్యాంశాలు పూర్తి చేసే పరిస్థితి లేదన్నారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు ప్రసాద్, నాగరాజు, సుధాకర్, సతీష్ పాల్గొన్నారు.

'బ్రెస్ట్ క్యాన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి'



కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆదోని టౌన్, జనవరి 4: మహిళలు తమ వయస్సు 35 సంవత్సరాలు దాటిన అనంతరం బ్రెస్ట్ క్యాన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అవసరమని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణా ఆస్పత్రిలో మహిళలకు ఉచిత స్ర్కీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ అధికంగా సోకుతుందని, ఈ టెస్ట్ ద్వారా ప్రారంభ దశలోనే గుర్తించి నయం చేసుకోవచ్చన్నారు. 60 మంది మహిళలకు స్ర్కీనింగ్ పరీక్షలను నిర్వహించడానికి నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జోనల్ చైర్మన్ ప్రసాదరావు, డా.ఉషారావు, డా.మాయా, డా.శివరామకృష్ణ పాల్గొన్నారు.

నిరుపేదలు అభివృద్ధి చెందాలి

జన్మభూమిలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



ఆరేకల్లులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



ఆదోనిలో బాలికల మ్యూజికల్ చైర్స్ పోటీలు

ఆదోని, జనవరి 4: నిరుపేదలు అభివృద్ధి చెందితేనే దేశం పడుతుందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. గురువారం ఆరేకల్లు గ్రామంలో సర్పంచ్ భూలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడు తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు చేరవేసి వారి అభివృద్ధికి పాటుపడేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో పాటు అర్హులైన వారికి పింఛన్లు అందించామన్నారు. అనంతరం సీడీపీవో శాంతి దుర్గ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రసాదాన్ని మీనాక్షినాయుడు తినిపించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, నోడల్ అధికారి రమణయ్య, హౌసింగ్ ఏఈ వర్మ, పంచాయతీరాజ్ డీఈ శివన్న, ఎంపీడీవో క్రిష్టియానమ్మ, సీహెచ్‌వో తులసమ్మ, ఏఈ రామచంద్ర, నాయకులు ఎల్ఐసీ రామకృష్ణ, దేవేంద్రప్ప, రామస్వామి, భాస్కర్‌రెడ్డి, గుడిసె శ్రీరాములు, ఫకృద్దీన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల కోసం ఎదురు చూపు

ఆదోని టౌన్, జనవరి 4: జన్మభూమిలో అధికారులు ప్రజల దరఖాస్తుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత జన్మభూమి కార్యక్రమాలలో వందల లో దరఖాస్తులు రాగా గురువారం జరిగిన జన్మభూమిలో దరఖాస్తుల సంఖ్య రెండంకెలు దాటకపోవడం విశేషం. సంతపేటలో 3, పాతపోస్టాఫీసు ప్రాంతంలో 5, నారాయణగుంత ప్రాంతంలో కేవలం 2 దరఖాస్తులు మాత్రమే అందాయి. మరారిగేరి, పింజరిగేరి ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలలో 70 దాక దరఖాస్తులు అందాయి. మహిళలకు పౌష్టికాహారం ఆవశ్యకత, జీప్లస్3 గృహ నిర్మాణాల నాణ్యత, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుకు సంబంధించిన అధికారులు ఇచ్చిన ఉపన్యాసాలతో కార్యక్రమాలు ముగిసాయి. గర్భిణులకు సీమంతం, బాలింతలకు పౌష్టికాహారం అందిం చే కార్యక్రమాలను ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు. పింజారిగేరి, రెడ్డీస్ కల్యాణ మండపంలలో మహిళలకు ముగ్గుల పోటీలు, బాలికలకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించి విజేతలకు అధికారులు బహుమతులను అందజేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంఈ విశ్వనాథ్, డీఈలు రామమూర్తి, సత్యనారాయణ, మెప్మా అధికారి శేకన్న, టీపీవో రంగస్వామి, హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, తెలుగుదేశం నాయకులు వైజీ బాలాజీ, జయరామ్, నల్లన్న, హుసేని పాల్గొన్నారు.

'అర్హులకే సంక్షేమ పథకాలు'

హొళగుంద(ఆలూరు రూరల్) జనవరి 4: అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి అన్నారు. గురువారం గజ్జహళ్లి, వందవాగిలి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తుందన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, మరమ్మతు చేయాలని గ్రామస్థులు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఉపాధి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గర్భిణుల కు సీమంతం నిర్వహించి, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈలు బాలచంద్రాచారి, నాగరాజు, ఆదినారాయణ, మాణిక్యరావు, ఏపీఎం ఆంజనేయులు, ఎంఈవో మహబూబ్‌జాన్, ఎంపీటీసీ లు కెంచె ప్ప, రామలింగయ్యస్వామి, సర్పంచ్ అంబుజాక్షమ్మ, టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, మాబుసాబ్ పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి'

ఆలూరు రూరల్, జనవరి 4: సీఎం చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ రాంభీంనాయుడు, వైస్ ఎంపీపీ కురువ పార్వతి, నోడల్ ఆఫీసర్ రాజశేఖర్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దహోతూరు, మరకట్టు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. పెద్దహోతూరులో పంట నష్టపరిహారం రాలేదంటూ రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. విద్యుత్ సమస్య కూడా వేధిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సబ్ ఇంజినీర్‌ను గ్రామస్థులు నిలదీశారు. మరకట్టులో ఉపాధి వేతనాలు వచ్చే వరకు పనులకు వెళ్లమని తెగేసి చెప్పారు. రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, రుణ అర్హత పత్రాలను అందజేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి పౌష్టికాహార స్టాల్స్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీ లోకేశ్వర్, సర్పంచ్‌లు కురువ కామాక్షమ్మ, జె.గంగమ్మ, ఏఈలు చౌడారెడ్డి, వెంకటేశ్వర్లు, ఏవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో చక్రవర్తి, ఎల్లప్ప, డా.రంగనాయకులు, టీడీపీ నాయకులు వెంకటేష్, రాజశేఖర్, హుసేని, రవికుమార్‌చౌదరి, మనేకుర్తి ఎంపీటీసీ నాగరాజు, లక్ష్మన్న, హనుమంతు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం'

చిప్పగిరి, జనవరి 4: సమస్యలను పరిష్కరించడమే టీడీపీ ధ్యేయమని ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్ ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని నేమకల్లు, సంగాల గ్రామాలలో సర్పంచ్ మహాలింగమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, పీఆర్ ఏఈ అన్వర్‌హుసేన్, ఈవోఆర్‌డీ భాస్కర్‌రావు, ఎంఈవో నారాయణస్వామి, ఏవో రాజేంద్రకుమార్, ఏపీవో రవీంద్ర, ఏపీఎం నాగార్జున, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వెటర్నరీ డా.జ్యోతి, పంచాయతీ కార్యదర్శి బాలన్న, వీఆర్‌వో మల్లికార్జున, టీడీపీ సీనియర్ నాయకులు సన్నప్ప, వీరభద్ర, రమేష్ పాల్గొన్నారు.

'పేదల అభివృద్ధికే సంక్షేమ పథకాలు'

హాలహర్వి, జనవరి 4: పేదల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని టీడీపీ తాలుకా ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. గురువారం అర్ధగేరి గ్రామంలో జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడారు. పేదలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి చంద్రబాబునాయుడు బీమా పథకం ప్రవేశపెట్టాడన్నారు. సంక్షేమ పథకాలను లబ్ధి చేకూరేలా అధికారులు ప్రతి వారం పల్లెబాట పడుతున్నారని డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో అక్బర్‌బాషా, తహసీల్దార్ హుసేన్‌సాబ్, వ్యవసాయాధికారి షేక్షావలి, సర్పంచ్ తిప్పారెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ పాల్గొన్నారు.



మరకట్టులో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు



చిప్పగిరిలోలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి



హాలహర్విలో బాలికకు చెక్ పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

ఆస్పరి(ఆదోని), జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ సభ్యురాలు పి.సుశీలమ్మ అన్నారు. గురువారం మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, ఎంపీడీవో సలీంబాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏఈలు ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ రామకృష్ణ, సోమలింగ, సుదర్శన్ పాల్గొన్నారు.

దళిత నాయకుడు సుదర్శనం మృతి



సుదర్శనం(ఫైల్)

ఆలూరు, జనవరి 4: మండలంలోని మొళగవల్లి కొట్టాలకు చెందిన ఆర్.సుదర్శనం (85) బుధవారం రాత్రి మృతి చెందాడు. దళితుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి పరిష్కారం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా పని చేశారు. గురువారం గ్రామానికి చేరుకొని ఆయన మృతి పట్ల ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తి రామాంజనేయులు, ఆనందరాజు, పాస్టర్లు చిన్నబాబు, భాస్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎల్లప్ప, అంత్యక్రియలకు హాజరై నివాళి అర్పించారు.

ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం

ఆలూరు, జనవరి 4: బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా గురువారం కర్నూలులో ఆలూరు బాలుర హైస్కూల్ హెచ్ఎం పుష్పరాజ్‌ను ఎమ్మెల్సీ కేఈ ప్రభాకర్ శాలువ, పూలమాలలతో సన్మానించారు. అంధుడిగా ఉన్నా చదువుకోవాలనే లక్ష్యంతో ముందుకెళ్లి నేడు ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలలో పుష్పరాజ్ అవార్డులు అందుకోవడం హర్షణీయమన్నారు.


పుష్పరాజ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ కేఈ

‘పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి’


పెసలబండ గ్రామంలో విద్యార్థుల ర్యాలీ


సంతెకుడ్లూరు గ్రామంలో..


నాగనాథనహల్లిలో విద్యార్థులు మాబడి ఆకారంలో మానవహారం

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటామని ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జోనాధన్ విక్లీఫ్ అన్నారు. గురువారం పెసలబండ గ్రామంలో జన్మభూమి-మా ఊరు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓడీఎఫ్‌పై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దుకొని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహులు, పాఠశాల హెచ్ఎం రామాంజనేయమ్మదేవి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు షాబిర్, ఉమా, గోవిందు పాల్గొన్నారు.

నాగనాథనహల్లి గ్రామంలో..

మండల పరిధిలోని నాగనాథనహల్లి ఎంపీయూపీ పాఠశాల విద్యార్థులు జన్మభూమి-మా ఊరులో భాగంగా గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద మరుగుదొడ్డిని నిర్మించుకుందామన్నారు. చెంబులను పాడెకట్టి ఊరేగించారు. అందులో భాగంగా విద్యార్థులకు ఆటలపోటీలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఆనంద రాజు, ఉపాధ్యాయులు హసీనాబీ, రామాంజనేయులు, శశికళ, వీఆర్వో కల్యాణి పాల్గొన్నారు.

సంతెకుడ్లూరు గ్రామంలో..

మండలంలోని సంతెకుడ్లూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఓడీఎఫ్‌పై ర్యాలీ చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను చైతన్యపరిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి, ఉపాధ్యాయులు మల్లికార్జున, గోపాల్, రుద్రముని, శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

పెద్దతుంబళం గ్రామంలో..

పెద్దతుంబళం గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని కోరారు.

ఆలూరులో..

బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామంగా చేసేందుకు ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించేందుకు ముందుకొస్తుందని ఆలూరు నోడల్ అధికారి రాజశేఖర్, ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. గురువారం ఆలూరు పట్టణంలో 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా చెంబు శవయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన అనాగరికమని అన్నారు. కార్యక్రమంలో ఈవో శ్రీహరి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఆలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నోడల్ అధికారి రాజశేఖర్

రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తే సహించం: ఎమ్మెల్యే

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: మార్కెట్ యార్డులో రైతుల నుంచి కమీషన్ ఏజెంట్లు వడ్డీ వసూలు చేస్తే సహించేదిలేదని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆయన యార్డులో పర్యటించి రైతులతో మాట్లాడారు. గుంతకల్లుకు చెందిన సుంకన్న అనే రైతు వేరుశనగ 30 బస్తాలు తీసుకొస్తే చింతాలు ఖర్చుతో పాటు రూ.1600 వరకు వడ్డీ పట్టుకున్నారని ఆవేదనతో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆగ్రహించిన ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి యార్డు కార్యదర్శి లావణ్యను సదరు కమీషన్ ఏజెంట్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కేడీసీఎంఎస్ గోదాము దగ్గర ఆయిల్‌ఫెడ్‌కు విక్రయించేందుకు వచ్చిన రైతులు పది రోజులుగా పడిగాపులు కాస్తుండడంతో వారితో మాట్లాడారు. ఎప్పటికప్పుడు తూకాలు వేసిన వెంటనే రైతులందరిని గ్రామాలకు పంపించాలన్నారు. లారీలు, గోదాముల సమస్యలను రైతులకు ముడిపెట్టవద్దని అన్నారు. ఆయిల్‌ఫెడ్ జిల్లా మేనేజర్ అంకిరెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. రేపటి నుంచి లారీలు ఎప్పటికప్పుడు బస్తాలను లోడ్ చేసి రైతులను తమ గ్రామాలకు పంపించాలని సూచించారు. యార్డులో కమీషన్ ఏజెంట్లు, వ్యాపారుల కోసం నిర్మిస్తున్న దుకాణాలను ఓపెన్ టెండర్లను నిర్వహించాలని కార్యదర్శికి తెలిపారు. కార్యక్రమంలో యార్డు కార్యదర్శి లావణ్య, సహాయ కార్యదర్శి సుబ్బారెడ్డి, వైసీపీ పట్టణ కన్వీనర్ చంద్రకాంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మునిస్వామి, లక్ష్మన్న, చిన్నఈరన్న, లింగన్న, కేడీసీఎంఎస్ మేనేజర్ శంకర్ పాల్గొన్నారు.

‘ఎత్తిపోతల పథకాలను నిర్మించాలి’

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: మండలంలో ఎత్తిపోతల పథకాలు నిర్మించి మెట్టభూములు కలిగిన రైతులకు సాగునీరు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె.వెంకటేశులు అన్నారు. గురువారం రైతు సంఘం కార్యాలయంలో డైరీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది కరువు కాటకాలతో రైతాంగమంతా పంట నష్టపోయి తీవ్రంగా అప్పులపాలయ్యారన్నారు. 2016-17 ఏడాది పెండింగ్‌లో ఉన్న పంట నష్టపరిహారాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రైతుల భూములు ఆన్‌లైన్, ఈ పాస్ పుస్తకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాల్నారు. తుంగభద్ర దిగువ కాల్వకు మార్చి ఆఖరి వరకు నీరిచ్చి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి శేఖర్, నాయకులు వీరారెడ్డి, గిడ్డయ్య, రామదాసు, నర్సింహులు, విరుపాక్షి పాల్గొన్నారు.

‘పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్తే చర్యలు’

ఆదోని, జనవరి 4: డివిజనల్‌లోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం వాహనాల తనిఖీల్లో భాగంగా పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లే వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ అంకినీడు ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిల్లో స్టాప్ అండ్ వాష్ కార్యక్రమం బుధవారం రోజు చేపట్టిన తనిఖీల్లో భాగంగా సుమారు 150 వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలు, నివారణపై అవగాహన కల్పించామన్నారు. మోటార్ వాహనాల యాక్ట్ సెక్షన్ల ప్రకారం 547 వాహనాలను సీజ్ చేసి రూ.2,89,310 అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. గురువారం రెండో రోజు తనిఖీల్లో భాగంగా 57 వాహనాలను సీజ్ చేసి 30,530 జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలను నడిపితే మాత్రం చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు.

ఆలూరులో..

ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తామని సీఐ అబ్దుల్‌గౌస్ హెచ్చరించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

చిప్పగిరిలో..

నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ మస్తాన్‌వలి హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. వాహనాలు తనిఖీ చేసి రూ.20,820 జరిమానా విధించామన్నారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ కృష్ణమూర్తి, రాజు, చంద్ర, మస్తాన్ పాల్గొన్నారు.

‘దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి’

ఆదోని టౌన్, జనవరి 4: చారిత్రాత్మకమైన ఆలయాల అభివృద్ధికి వీహెచ్‌పీ కృషి చేస్తుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు బసవన్నగౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని వెంగలాపురం ఆంజనేయస్వామి దేవాలయాన్ని ప్రస్తుత ఆలయ కమిటీ రాఘవేంద్రస్వామి మఠంకు అప్పగించడానికి జరుగుతున్న ప్రయత్నాలను తాము ఖండిస్తున్నామన్నారు. విశ్వహిందూ పరిషత్ కు అప్పగిస్తే ఆధ్యాత్మికంగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో బాలకొండప్ప, దేవేంద్రప్ప, దేశాయి చంద్రన్న, గోవిందరాజులుగౌడ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

చిప్పగిరి, జనవరి 4: అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతి అన్నారు. నేమకల్లు గ్రామంలో బాలరంగమ్మ అంగన్‌వాడీ సెంటర్‌లో పౌష్టికాహారాన్ని పరిశీలించారు. గర్భిణులు, చిన్నారులు పిండి, గుడ్లు, పాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు వన్నూర్‌బీ, పార్వతి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 4: కొత్తపేట గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నారాయణ కుటుంబానికి గురువారం జనసేన కార్యకర్తలు చంద్ర, వీరేష్, రాజు, మహేష్, గోవిందు రూ.5వేలు నారాయణ కుమారుడికి అందజేశారు. ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం


ధ్వంసమైన గాదిలింగప్ప తాత విగ్రహం

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 4: ఎల్లార్తి గ్రామంలో బుధవారం రాత్రి గాదిలింగప్ప తాత విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో కురువ సంఘం నాయకులు, గాదిలింగప్ప తాత భక్తులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కురువ సంఘం నాయకులు కాలిక ప్రసాద్, దర్గన్న, జడ్పీటీసీ కురువ గంగమ్మ, అయ్యాలప్ప, బొజ్జన్న, గాదిలింగప్ప తదితరులు డిమాండ్ చేశారు. విగ్రహాన్ని ధ్వంసం చేయడం బాధాకరమని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ తెలిపారు. కాలింగప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మారుతి విలేఖరులకు తెలిపారు.

కొత్తపేటలో విషాద ఛాయలు


నిర్మానుషంగా కొత్తపేట

హొళగుంద(ఆలూరు రూరల్), జనవరి 4: కొత్తపేట గ్రామానికి చెందిన ఏడుగురు కూలీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. బుధవారం రాత్రి ఆరుగురికి అంత్యక్రియలు నిర్వహించగా, మంగమ్మ అనే మహిళ మృతదేహానికి గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. ఏడుగురు మృతి చెందడం ఆ గ్రామంలో విషాదాన్ని నింపింది. అంత్యక్రియలకు ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.



ఆదోని టౌన్

ఆదోని - ఆలూరు - హొళగుంద - ఆస్పరి
హాలహర్వి - చిప్పగిరి

ఉద్యోగ క్రీడాకారుల ప్రతిభ

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: ఎమ్మిగనూరు నీలకంఠేశ్వరస్వామి జాతరను పురస్కరించుకొని డివిజన్ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఆదోని ఉద్యోగ క్రీడా కారులు సత్తా చాటారు. ఎమ్మిగనూరుకు చెందిన సప్నాన్, ప్రవీణ్‌ల జట్టుపై ఆదోనికి చెందిన టీచర్ నాగరాజు, కానిస్టేబుల్ ఎలిషా గెలుపొందారు. ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఆదోని ఇండోర్ స్టేడియం ప్లేయర్స్ రాము, ఖలీల్, అంజి అభినందనలు తెలిపారు.


బహుమతి అందుకుంటున్న దృశ్యం

సంక్షిప్తం

సీపీఐ కార్యదర్శిగా భూపేష్



ఆలూరు, జనవరి 4: ఆలూరు మండల సీపీఐ కార్యదర్శిగా కె.భూపేష్ నియామకమయ్యారు. గురువారం ఆస్పరిలో జరిగిన సీపీఐ తాలుకా మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఆలూరు మండల కమిటీని ఎంపిక చేశారు. సహాయ కార్యదర్శిగా బాషాతో పాటు మరో 19 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన భూపేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం సాగిస్తామన్నారు. అవకాశం కల్పించిన జిల్లా కమిటీకి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి రామాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు.

'ఉపాధ్యాయులను మినహాయించాలి'


మాట్లాడుతున్న ఉరుకుందప్ప

ఆదోని(అగ్రికల్చర్), జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమం నుంచి ఉపాధ్యాయులను, విద్యార్థులను మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉరుకుందప్ప అన్నారు. గురువారం పురపాలక పాఠశాలలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమానికి కొంత మంది ఉపాధ్యాయులను నోడల్ అధికారులుగా, విద్యార్థులను గ్రామ సభలలో భాగస్వామ్యం చేయడం తగదన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, దీని వల్ల పాఠ్యాంశాలు పూర్తి చేసే పరిస్థితి లేదన్నారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు ప్రసాద్, నాగరాజు, సుధాకర్, సతీష్ పాల్గొన్నారు.

'బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి'


కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఆదోని టౌన్, జనవరి 4: మహిళలు తమ వయస్సు 35 సంవత్సరాలు దాటిన అనంతరం బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అవసరమని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డా.గోపినాథ్ అన్నారు. గురువారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కృష్ణా ఆస్పత్రిలో మహిళలకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ అధికంగా సోకుతుందని, ఈ టెస్ట్ ద్వారా ప్రారంభ దశలోనే గుర్తించి నయం చేసుకోవచ్చన్నారు. 60 మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించడానికి నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జునగౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, జోనల్ చైర్మన్ ప్రసాదరావు, డా.ఉషారావు, డా.మాయా, డా.శివరామకృష్ణ పాల్గొన్నారు.

నిరుపేదలు అభివృద్ధి చెందాలి

జన్మభూమిలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు


ఆరేకల్లులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు


ఆదోనిలో బాలికల మ్యూజికల్ చైర్స్ పోటీలు

ఆదోని, జనవరి 4: నిరుపేదలు అభివృద్ధి చెందితేనే దేశం పడుతుందని మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పేర్కొన్నారు. గురువారం ఆరేకల్లు గ్రామంలో సర్పంచ్ భూలక్ష్మి అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడు తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలకు చేరవేసి వారి అభివృద్ధికి పాటుపడేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో పాటు అర్హులైన వారికి పింఛన్లు అందించామన్నారు. అనంతరం సీడీపీవో శాంతి దుర్గ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. చిన్నారులకు అన్నప్రసాదాన్ని మీనాక్షినాయుడు తినిపించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గుడిసె కృష్ణమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు, నోడల్ అధికారి రమణయ్య, హౌసింగ్ ఏఈ వర్మ, పంచాయతీరాజ్ డీఈ శివన్న, ఎంపీడీవో క్రిష్టియానమ్మ, సీహెచ్‌వో తులసమ్మ, ఏఈ రామచంద్ర, నాయకులు ఎల్ఐసీ రామకృష్ణ, దేవేంద్రప్ప, రామస్వామి, భాస్కర్‌రెడ్డి, గుడిసె శ్రీరాములు, ఫకృద్దీన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దరఖాస్తుల కోసం ఎదురు చూపు

ఆదోని టౌన్, జనవరి 4: జన్మభూమిలో అధికారులు ప్రజల దరఖాస్తుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత జన్మభూమి కార్యక్రమాలలో వందల లో దరఖాస్తులు రాగా గురువారం జరిగిన జన్మభూమిలో దరఖాస్తుల సంఖ్య రెండంకెలు దాటకపోవడం విశేషం. సంతపేటలో 3, పాతపోస్టాఫీసు ప్రాంతంలో 5, నారాయణగుంత ప్రాంతంలో కేవలం 2 దరఖాస్తులు మాత్రమే అందాయి. మరాఠిగేరి, పింజరిగేరి ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాలలో 70 దాక దరఖాస్తులు అందాయి. మహిళలకు పౌష్టికాహారం ఆవశ్యకత, జీప్లస్3 గృహ నిర్మాణాల నాణ్యత, అంగన్‌వాడీ కేంద్రాల పనితీరుకు సంబంధించిన అధికారులు ఇచ్చిన ఉపన్యాసాలతో కార్యక్రమాలు ముగిసాయి. గర్భిణులకు సీమంతం, బాలింతలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమాలను ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు. పింజారిగేరి, రెడ్డీస్ కల్యాణ మండపంలలో మహిళలకు ముగ్గుల పోటీలు, బాలికలకు మ్యూజికల్ చైర్స్ పోటీలను నిర్వహించి విజేతలకు అధికారులు బహుమతులను అందజేశారు. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్, ఎంఈ విశ్వనాథ్, డీఈలు రామమూర్తి, సత్యనారాయణ, మెప్మా అధికారి శేకన్న, టీపీవో రంగస్వామి, హౌసింగ్ డీఈ కృష్ణారెడ్డి, తెలుగుదేశం నాయకులు వైజీ బాలాజీ, జయరామ్, నల్లన్న, హుసేని పాల్గొన్నారు.

'అర్హులకే సంక్షేమ పథకాలు'

హొళగుంద(ఆలూరు రూరల్) జనవరి 4: అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని నోడల్ అధికారి లక్ష్మీప్రసాద్, తహసీల్దార్ సతీష్, ఎంపీడీవో దాసరి మేరి అన్నారు. గురువారం గజ్జహల్లి, వందవాగిలి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మభూమి ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తుందన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, మరమ్మతు చేయాలని గ్రామస్థులు అధికారులకు మొరపెట్టుకున్నారు. ఉపాధి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి, పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈలు బాలచంద్రాచారి, నాగరాజు, ఆదినారాయణ, మాణిక్యరావు, ఏపీఎం ఆంజనేయులు, ఎంఈవో మహబూబ్‌జాన్, ఎంపీటీసీ లు కెంచెప్ప, రామలింగయ్యస్వామి, సర్పంచ్ అంబుజాక్షమ్మ, టీడీపీ నాయకులు సత్యనారాయణరెడ్డి, మాబుసాబ్ పాల్గొన్నారు.

'చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి'

ఆలూరు రూరల్, జనవరి 4: సీఎం చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ రాంభీంనాయుడు, వైస్ ఎంపీపీ కురువ పార్వతి, నోడల్ ఆఫీసర్ రాజశేఖర్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, ఎంపీడీవో విజయభాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని పెద్దహోతూరు, మరకట్టు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లోటుబడ్జెట్ ఉన్నప్పటికీ అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. పెద్దహోతూరులో పంట నష్టపరిహారం రాలేదంటూ రైతులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. విద్యుత్ సమస్య కూడా వేధిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని సబ్ ఇంజినీర్‌ను గ్రామస్థులు నిలదీశారు. మరకట్టులో ఉపాధి వేతనాలు వచ్చే వరకు పనులకు వెళ్లమని తెగేసి చెప్పారు. రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు, రుణ అర్హత పత్రాలను అందజేశారు. గర్భిణులకు సీమంతం నిర్వహించి పౌష్టికాహార స్టాల్స్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీడీ లోకేశ్వర్, సర్పంచ్‌లు కురువ కామాక్షమ్మ, జె.గం గమ్మ, ఏఈలు చౌడారెడ్డి, వెంకటేశ్వర్లు, ఏవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో చక్రవర్తి, ఎల్లప్ప, డా.రంగనాయకులు, టీడీపీ నాయకులు వెంకటేష్, రాజశేఖర్, హుసేని, రవికుమార్‌చౌదరి, మనేకుర్తి ఎంపీటీసీ నాగరాజు, లక్ష్మన్న, హనుమంతు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవిజయమ్మ పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించడమే ధ్యేయం'

చిప్పగిరి, జనవరి 4: సమస్యలను పరిష్కరించడమే టీడీపీ ధ్యేయమని ఎంపీపీ పద్మావతి, సొసైటీ అధ్యక్షుడు నిరంజన్ ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని నేమకల్లు, సంగాల గ్రామాలలో సర్పంచ్ మహాలింగమ్మ ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పింఛన్లు, రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్పెషల్ అధికారి రామచంద్రారెడ్డి, తహసీల్దార్ వలిబాషా, ఎంపీడీవో అల్లాబకాష్, పీఆర్ ఏఈ అన్వర్‌హుసేన్, ఈవోఆర్‌డీ భాస్కర్‌రావు, ఎంఈవో నారాయణస్వామి, ఏవో రాజేంద్రకుమార్, ఏపీవో రవీంద్ర, ఏపీఎం నాగార్జున, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, వెటర్నరీ డా.జ్యోతి, పంచాయతీ కార్యదర్శి బాలన్న, వీఆర్‌వో మల్లికార్జున, టీడీపీ సీనియర్ నాయకులు సన్నప్ప, వీరభద్ర, రమేష్ పాల్గొన్నారు.

'పేదల అభివృద్ధికే సంక్షేమ పథకాలు'

హాలహర్వి, జనవరి 4: పేదల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని టీడీపీ తాలుకా ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర అన్నారు. గురువారం అర్ధగేరి గ్రామంలో జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడారు. పేదలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి చంద్రబాబునాయుడు బీమా పథకం ప్రవేశపెట్టాడన్నారు. సంక్షేమ పథకాలను లబ్ధి చేకూరేలా అధికారులు ప్రతి వారం పల్లెబాట పడుతున్నారని డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీడీవో అక్బర్‌బాషా, తహసీల్దార్ హుసేన్‌సాబ్, వ్యవసాయాధికారి షేక్షావలి, సర్పంచ్ తిప్పారెడ్డి, మండల కన్వీనర్ సుధాకర్ పాల్గొన్నారు.


మరకట్టులో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు


చిప్పగిరిలోలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మావతి


హాలహర్విలో బాలికకు చెక్ పంపిణీ చేస్తున్న టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

'చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి'

ఆస్పరి(ఆదోని), జనవరి 4: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ సభ్యురాలు పి.సుశీలమ్మ అన్నారు. గురువారం మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, సొసైటీ డైరెక్టర్ కృష్ణాయాదవ్, ఎంపీడీవో సలీంబాషా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి, ఏఈలు ఖాదర్‌బాషా, విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీ రామకృష్ణ, సోమలింగ, సుదర్శన్ పాల్గొన్నారు.

దళిత నాయకుడు సుదర్శనం మృతి


సుదర్శనం(ఫైల్)

ఆలూరు, జనవరి 4: మండలంలోని మొళగవల్లి కొట్టాలకు చెందిన ఆర్.సుదర్శనం (85) బుధవారం రాత్రి మృతి చెందాడు. దళితుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి పరిష్కారం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా పని చేశారు. గురువారం గ్రామానికి చేరుకొని ఆయన మృతి పట్ల ఇండియన్ క్రిస్టియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తి రామాంజనేయులు, ఆనందరాజు, పాస్టర్లు చిన్నబాబు, భాస్కర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎల్లప్ప, అంత్యక్రియలకు హాజరై నివాళి అర్పించారు.

'పరిసరాల శుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి'

వెలుగోడు, జనవరి 4: పరిసరాల పరిశుభ్రతతోనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమని జన్మభూమి-మాఊరు పర్యవేక్షణాధికారి, గుంటూరు రేంజ్ డీఐజీ గోపాల్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బోయరేవుల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ఆయన హాజరై స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రసంగించారు. అనంతరం పథకాల అమలు గురించి ఎంపీపీ అన్నారపు సీత మ్మ వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి లాలాలజపతిరావు, ఎంపీడీవో శివనాగప్రసాద్, సర్పంచ్ వెంకటేశ్వర్లు, డీటీ శ్రీనివాసగౌడ్ పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు ముమ్మరం

» పనులను పర్యవేక్షించిన జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఆత్మకూరురూరల్, జనవరి 4: సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు ఈనెల 7న వస్తున్న సీఎం చంద్రబాబు పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. గురువారం జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, శ్రీశైలం ఐటీడీఏ పీవో రామశేషు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, జలవనరులశాఖ సీఈ నారాయణరెడ్డి పనులను పరిశీలించారు. ముందుగా సిద్ధాపురం ఎత్తిపోతల పథకంలో భాగంగా స్టేజ్-2 పంప్ హౌస్‌ను, చెరువులోకి నీరు చేరే ప్రదేశాన్ని సందర్శించి శిలాఫలకాన్ని ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంపై చర్చించారు. సభా స్థలి, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ సదుపాయాలు, భోజనాలు, తాగునీరు, ఎగ్జిబిషన్ స్టాల్స్, సభాస్థలికి చేరుకునే నాలుగు రహదారుల నిర్మాణ పనులను పర్యవేక్షించారు. స్టేజ్-2 పంప్‌హౌస్ వద్దకు సీఎంను తీసుకెళ్లాలని ఎమ్మెల్యే అధికారులను కోరగా నల్లమల అటవీ ప్రాంతంలో ఉండటం వల్ల అక్కడికి తీసుకెళ్లడం వద్దని వారు సూచించారు. సిద్ధాపురం ఎత్తిపోతల పథకం పూర్తయిన సందర్భంగా రైతులతో ముఖాముఖి చర్చ జరిపేలా, విన్నపాలు తెలియపర్చేలా అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. వీరి వెంట ఆర్డీవో హుసేన్‌సాహేబ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ జే.హరిబాబు, ఐటీడీఏ ఏపీవో మురళీధర్, తెలుగుగంగ ఎస్ఈ శ్రీనివాసులురెడ్డి, ఈఈ మురళీకృష్ణ, హౌసింగ్ పీడీ వెంకటేశ్వరరెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్బరాయుడు, ఈఈ సుబ్బారెడ్డి, డీఎస్పీ మాధవరెడ్డి, ఏఆర్ డీఎస్పీ ఇలాస్‌బాషా, సీఐ కృష్ణయ్య, తహసీల్దార్ రాజశేఖరబాబు ఉన్నారు.



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జేసీ, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డితో చర్చిస్తున్న జేసీ

'రైతుల పోరాట ఫలితమే సిద్ధాపురం ఎత్తిపోతల పథకం పూర్తి'

ఆత్మకూరు, జనవరి4: రైతుల పోరాట ఫలితంతోనే సిద్ధాపురం ఎత్తిపోతల పథకం పూర్తయినట్లు సీపీఎం నాయకులు రాజశేఖర్, ఏసురత్నం, రణధీర్ పేర్కొన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. 1983 నుంచే ఆత్మకూరు ప్రాంతంలో 9 ఎత్తిపోతల పథకాల ద్వా రా బీడు భూములకు సాగునీరందించాలని సీపీఎం నాయకులు హనుమన్న, రామకృష్ణ ఉద్యమాలకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, వైఎస్సార్, కోట్ల భాస్కరరెడ్డి లాంటి నాయకులకు, అనాడు రెవెన్యూశాఖ మంత్రిగా పనిచేసిన చంద్రబాబు దృష్టికి ఎత్తిపోతల పథకాలను వివరించినట్లు వెల్లడించారు. సీపీఎం చేసిన అనేక ఉద్యమాల వల్లనే నేడు సిద్ధాపురం ఎత్తిపోతల పథకం పూర్తి కానుందని పేర్కొన్నారు.

స్వచ్ఛభారత్‌లో భాగం కండి: ఎమ్మెల్యే బుడ్డా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

ఆత్మకూరు, జనవరి 4: స్వచ్ఛభారత్‌లో ప్రజలంతా భాగస్వాములు కావాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మున్సిపాలిటీలోని 5వ వార్డులో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. అంతకుముందు ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వార్డులోని ప్రాథమిక ఉర్దూ పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ శివపురం నూర్‌మహ్మద్, కమిషనర్ రమేష్‌బాబు, డిప్యూటీ తహసీల్దార్ లోకేష్, సీడీపీవో లావణ్య, టీడీపీ పట్టణాధ్యక్షుడు వరాల మాలిక్, నాయకులు తబ్రేష్, ఇస్మాయిల్‌జబివుల్లా, తిరుపమయ్య, రామ్మూర్తి, నబిరసూల్, రమణ, తాజుద్దీన్ పాల్గొన్నారు.

కళాశాల బస్సు కోసం ధర్నా



ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఆత్మకూరు, జనవరి 4: పట్టణ శివార్లలో వున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బస్సు సదుపాయం కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్, దినేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ డిపో ఎదుట ఆ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణానికి దూరంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కళాశాలకు బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. అనంతరం ఆర్టీసీ సీఐ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు విజయ్, సురేష్, మోహన్, శ్రీరామ, గంగాధర్, శివ పాల్గొన్నారు.

రుణమాఫీ అమలులో ప్రభుత్వం విఫలం

» నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య



ఇస్కాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐజయ్య

పాములపాడు, జనవరి 4: రుణమాఫీ అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని నందికొట్కూరు ఎమ్మెల్యే ఐజయ్య విమర్శించారు. గురువారం ఇస్కాలలో జరిగిన జన్మభూమి - మాఊరు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం లేదని విమర్శించారు. జన్మభూమి కార్యక్రమంలో గ్రామానికి చెందిన రెండో తరగతి చదువుతున్న హర్షిత రామాయణం ప ఠించి అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎంపీడీవో దశరథరామయ్య, తహసీల్దార్ నాగేంద్రరావు, ఎంఈవో బాలాజీనాయక్, సర్పంచ్ రంగన్న, ఎంపీటీసీ రంగమ్మ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు: మాండ్ర

అర్హులైన నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అన్నారు. గురువారం ఎర్రగూడూరు గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ దుశ్యంత్ రెడ్డి, టీడీపీ నాయకులు వెంకటేశ్వరరావు, తిమ్మారెడ్డి, హరినాథరెడ్డి, జయసింహారెడ్డి, బాలీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి: ఆర్డీవో

ఆత్మకూరురూరల్, జనవరి 4: ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని కర్నూలు ఆర్డీవో హుసేన్‌సాహేబ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి స్వీకరించిన వినతులను ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా శ్రీపతిరావుపేట గ్రామంలో మండల ప్రత్యేక అధికారి సత్యరాజ్ ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులను, పింఛన్లు వారు పంపిణీ చేశారు. ఎంపీపీ సౌజన్య, జడ్పీటీసీ వెంకటరాముడు, సర్పంచ్‌లు రమాదేవీ, కళావతమ్మ, తహసీల్దార్ రాజశేఖరబాబు, ఎంపీడీవో శశికళ పాల్గొన్నారు.



కృష్ణాపురం జన్మభూమి-మాఊరులో పాల్గొన్న ఆర్డీవో

సీఎం పర్యటనకు భారీగా జనం తరలిరావాలి: ఎమ్మెల్యే

ఆత్మకూరు, జనవరి 4: సిద్ధాపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించేందుకు ఈనెల 7న ఆత్మకూరుకు విచ్చేయుచున్న సీఎం చంద్రబాబు పర్యటనకు భారీగా జనం తరలివచ్చేలా టీడీపీ శ్రేణులు బాధ్యత వహించాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాల కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరే ప్రాజెక్ట్‌కు లేని కీర్తి సిద్ధాపురం చెరువుకు వుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల శివరామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జెడ్.శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల, పట్టణాధ్యక్షులు కృష్ణగౌడ్, వరాల మాలిక్, నాయకులు తిరుపమయ్య, అబ్దుల్లాపురం బాషా, నాగార్జునరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థినులకు రోటరీ క్లబ్ చేయూత

వెలుగోడు, జనవరి 4: మండలంలోని వేల్పనూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నంద్యాల రోటరీ క్లబ్ వారు స్పోర్ట్ డ్రెస్ అందించారు. పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు గురువారం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు రమేష్ ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు హరినాథ్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలను అన్ని వేళలా అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తపల్లి, జనవరి 4: పట్టణంలోని మార్కెట్‌యార్డులో గురువారం గౌడసంఘం-2018 క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగశేషన్న గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గీతా కార్మికులు, గౌడకులస్థుల సంక్షేమ పథకాల అమలు కోసం తోడ్పాటునందించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖాజన్నగౌడ్, డబ్బి వెంకటస్వామిగౌడ్, భాస్కరగౌడ్, రామయ్యగౌడ్, శ్రీనివాసులుగౌడ్, రాములుగౌడ్, ఓబన్నగౌడ్, నరసింహాగౌడ్, గాలిగౌడ్, రాజేష్‌గౌడ్ పాల్గొన్నారు.

శ్రీశైలం

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: శుక్రవారం ఉదయం 4.30 గంటలకు మంగళవాయిద్యాలు, 5గంటలకు సుప్రభాతం, 5.30గంటలకు మహామంగళహారతి, తదుపరి 6గంటల నుంచి స్వామివారి దర్శనాలు, ఆర్జితసేవలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 6గంటలకు మహామంగళహారతి 6.30గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి వెండి పల్లకీ సేవ జరుగుతుంది.

- శ్రీశైలం, జనవరి 4

శ్రీశైలంలో పెరిగిన భక్తుల రద్దీ

శ్రీశైలం, జనవరి 4: శ్రీశైల క్షేత్రంలో గురువారం భక్తుల రద్దీ స్వల్పంగా పెరిగింది. ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. దీంతో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఉభయదేవాలయ పరిధిలోని ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. దర్శనాలు, ఆర్జిత సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఉభయ దేవాలయాలను నిర్వహించారు. సామూహిక అభిషేకాది పూజలు నిర్వహించుకున్న ఆర్జితసేవా భక్తులకు, బ్రేక్‌దర్శన భక్తులకు సమయానుకూలతను బట్టి స్వామివారి దర్శనానికి అనుమతించి ఉచిత, శీఘ్ర దర్శన క్యూలైన్లను నిర్వహించారు. గురువారం సుమారు 25వేల మంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అధికారుల అంచనా.





వీరశిరో మండపంలో స్వామివారి దర్శనార్థం వేచిఉన్న భక్తులు, ఆలయ ప్రధాన ద్వారం వద్ద భక్తుల రద్దీ

సున్నిపెంటలో ప్రధాన రోడ్లు నిర్మించాలి: బీజేపీ

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 4: సున్నిపెంట పట్టణంలో మరమ్మతులకు గురైన ప్రధాన రోడ్లను కొత్తగా నిర్మించాలని భారతీయ జనతా పార్టీ శ్రీశైలం మండలాధ్యక్షుడు సోమిశెట్టి సత్య మల్లికార్జున డిమాండ్ చేశారు. గురువారం సోమిశెట్టి మాట్లాడుతూ కాలనీలో ప్రధాన రోడ్లు 13 సంవత్సరాల క్రితం నిర్మించినవని, ఇప్పటివరకు ఎటువంటి మరమ్మతులకు నోచుకోకపోవడంతో రహదారులన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయనన్నారు. కాలనీలో అంబేద్కర్ సెంటర్, బస్టాండ్, రింగ్‌పార్క్ వరకు ఉన్న రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయని అన్నా రు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమం ద్వారానైనా రహదారులను నిర్మించాలని కోరారు.

వాయిదాపడ్డ ఆత్మకూరు జోనల్ క్రీడలు

పాములపాడు, జనవరి 4: జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 5వ తేదీ నుంచి 7 వరకు జరిగే ఆత్మకూరు జోనల్ స్థాయి క్రీడాపోటీలను వాయిదా వేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయ దుదేవానంద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి-మా ఊరు కార్యక్రమం వల్ల అధికారుల ఆదేశాల మేరకు పోటీలను వాయిదా వేసినట్లు తెలిపారు. జోనల్ నిర్వహించే తేదీలోనే త్వరలోనే ప్రకటిస్తామన్నారు.

'శిక్షణ పూర్తిచేసుకున్న వారికి ఉపాధి అవకాశాలు'

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 4: శ్రీశైలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సీడ్యాప్ రిటైల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా శిక్షణ పూర్తిచేసుకున్న యువతీ, యువకులకు హైదరాబాద్‌లో ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ప్రాజెక్టు అధికారి కే.రామశేషు తెలిపారు. గురువారం పీవో మాట్లాడుతూ శ్రీశైలం ఐటీడీఏ, ఉపాధి కల్పన మిషన్(సీడ్యాప్) సంయుక్తంగా గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు 75 రోజుల పాటు శిక్షణ ఇచ్చిందన్నారు. వారికి ఉపాధి కల్పించేందుకు హైదరాబాద్‌లోని రెడ్‌క్రాస్ పనిషింగ్ స్కూల్‌కు పంపుతున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ పథకాలు అందించడమే ధ్యేయం'

కొత్తపల్లి, జనవరి 4: ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే టీడీపీ ధ్యేయమని నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తపల్లి మండలంలోని పెద్దగుమ్మడాపురం, శివపురం గ్రామాల్లో 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. శివపురం గ్రామంలో నిర్వహించిన జన్మభూమిలో ఆయన మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీ చే శారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సుబ్బారావు, తహసీల్దార్ రామకృష్ణుడు, ఎంపీడీవో కమలాకర్, జడ్పీటీసీ పురుషోత్తం రెడ్డి, సర్పంచ్ సంతోషమ్మ పాల్గొన్నారు.

'మందకృష్ణ అరెస్టు అమానుషం'

పాములపాడు, జనవరి 4: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను తెలంగాణ ప్రభుత్వం అరెస్టు చేయడం అమానుషమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు స్వాములు, నాగరాజు అన్నారు. గురువారం అరెస్టుకు నిరసనగా పాములపాడులోని కేజీ రోడ్డుపై ఎమ్మార్పీఎస్ నాయకులు రాస్తారోకో చేశారు.

ముగిసిన భజన శిక్షణ తరగతులు



శిక్షణ పొందిన భజన గురువులను సత్కరించిన దేవస్థానం

శ్రీశైలం, జనవరి 4: శ్రీశైల దేవస్థానం వివిధ జిల్లాలకు చెందిన భజన గురువులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ తరగతులు గురువారం ముగిశాయి. హిందూ ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం డిసెంబరు 20 నుంచి నిర్వహించిన భజన శిక్షణ కార్యక్రమం 15రోజుల పాటు కొనసాగింది. దేవస్థానం ఏర్పా టు చేసిన భజన శిక్షణలో కర్నూలు, ప్రకాశం జిల్లాల్లోని ఆయా మండలాలకు చెందిన 15మంది భజన గురువులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి: డీఎస్‌డీవో

ఆత్మకూరురూరల్, జనవరి 4: విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జగన్నాథరెడ్డి పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఆయన పరిశీలించారు. హెచ్.ఎం సక్రూనాయక్, పీఈటీ ప్రభాకర్, వాలీబాల్ అసోసియేషన్ నాయకులు పస్పీల్ మున్నా పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై అవగాహన ర్యాలీ : వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని రాయలసీమ యూనివర్సిటీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ డీన్ ప్రొఫెసర్ సంజీవరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బాశెట్టి లత పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాలను పురస్కరించుకుని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి సమన్వయకర్త అనిల్ కుమార్, అధ్యాపకులు ఉన్నారు.

'జన్మభూమితోనే సమస్యల పరిష్కారం'

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 4: జన్మభూమితోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ కేవీ శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండలంలోని లింగాలగట్టు గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ బి.రాజేంద్రసింగ్ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ సోమశేఖరయ్య మాట్లాడుతూ ఆరోగ్యం గురించి వివరించారు. ఏఎంవో ఉసేనమ్మ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. లింగాలగట్టు మాజీ అధ్యక్షుడు సీహెచ్.మల్లికార్జున మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా బాండ్లు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఐటీడీఏ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ లక్ష్మానాయక్, ఆయుర్వేద వైద్యురాలు లావణ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, టూటౌన్ ఎస్‌ఐ హెచ్.ఓబులేసు, ఏఎంవో ఇ.హుసేనమ్మ, ఇరిగేషన్ ఏఈలు తంగరాజు, భరత్, వీఆర్వోలు పాల్గొన్నారు.



రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేస్తున్న అధికారులు

శ్రీశైలంలో 139 టీఎంసీల నీటి నిల్వలు

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 4: శ్రీశైల జలాశయ నీటి నిల్వలు గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి 139.9705టీఎంసీలుగా డ్యాం నీటిమట్టం 869.60 అడుగులుగా నమోదయ్యాయి. ఇదే సమయానికి శ్రీశైలం కుడిగట్టు విద్యుత్ కేంద్రంలో, ఎడమగట్టు భూగర్భజల విద్యుత్ కేంద్రంలో ఎటువంటి విద్యుదుత్పత్తి చేయడంలేదు. జలాశయ బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 2,000 క్యూసెక్కులు, తెలంగాణ ప్రాంతంలోని మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు 1,600 క్యూసెక్కుల నీటిని, హంద్రీ-నీవా సుజల స్రవంతికి 2,363 క్యూసెక్కుల నీరు, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి 440 క్యూసెక్కుల నీటిని మొత్తం జలాశయం నుంచి ఔట్‌ఫ్లోగా 6,403 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. గడిచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు విద్యుత్ కేంద్రం నుంచి పంప్‌మోడ్ పద్ధతిలో 0.167 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశారు. ఈ ఉత్పాదనకుగాను 257 క్యూసెక్కుల నీటిని వినియోగించుకుని అనంతరం జలాశయంలోకి చేరవేశారు. గడిచిన 24గంటల వ్యవధిలో ఎడమగట్టు నుంచి స్వల్పంగా 0.196మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేసి గ్రిడ్‌కు అందించారు. ఈ ఉత్పాదనకుగాను జలాశయం నుంచి 359 క్యూసెక్కుల నీటి ని వినియోగించుకుని అనంతరం ఆ నీటిని దిగువకు విడుదల చేశారు.

'బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయరాదు'

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 4: బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన చేయరాదని గురుకులం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా శ్రీశైలం ఐటీడీఏ పర్యవేక్షణలో నడు స్తున్న ప్రతిభా పాఠశాల, గురుకుల పాఠశాల, గురుకుల కళాశాల విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల తహసీల్దార్ కేవీ శ్రీనివాసులు, డిప్యూటీ తహసీల్దార్ బి.రాజేంద్రసింగ్, ఎస్టీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చంద్రశేఖరశర్మ, అధ్యాపకులు జాన్‌మెషయ్య, శౌరీరాజు, గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సున్నిపెంట గ్రామాభివృద్ధి సేవా సంఘం కార్యవర్గం ఎన్నిక

శ్రీశైలంప్రాజెక్టు జనవరి 4: సున్నిపెంటలోని కృష్ణవేణి కళ్యాణ మండపంలో గురువారం సున్నిపెంట గ్రామాభివృద్ధి సేవా సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సున్నిపెంట గ్రామాభివృద్ధి సేవా సంఘం గౌరవాధ్యక్షుడిగా జి.సోమశేఖరరెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా కత్తుల కోటేశ్వరరావు, అధ్యక్షుడిగా పడమటి కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.వీరాస్వామి, ప్రధాన కార్యదర్శిగా కోట జాకబ్, కోశాధికారిగా బి.దేవసహాయం, లీగల్ అడ్వయిజర్‌గా మోహన్, ఉపాధ్యక్షుడిగా ఇస్మాయిల్, చంద్రయ్య, కార్యదర్శులుగా రామయోగయ్య, ఆశీర్వాదం, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎస్.జీవరత్నం, జాయింట్ సెక్రెటరీలుగా శివప్రసాద్, క్రాంతికుమార్‌తోపాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎన్నుకున్నారు.



సమావేశమైన గ్రామాభివృద్ధి సేవా సంఘం సభ్యులు

బనగానపల్లె టౌన్

'ధర్నాను విజయవంతం చేయండి'

బనగానపల్లె, జనవరి 4: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు బనగానపల్లె, అవుకు మండలాల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు 9వ తేదీ తహసీల్దారు కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని జేఏసీ ఛైర్మన్‌సుబ్బారెడ్డి, కన్వీనర్ వెంకటేశ్వర్లు కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీగా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

బనగానపల్లె, జనవరి 4: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని యనకండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాటలు, సాంస్కృతిక పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం సత్యప్రకాష్ ఆధ్వర్యంలో జన్మభూమి- విజయాలు అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు విజయ, శ్రీదేవి, విద్యావలంటీర్ లక్ష్మి పాల్గొన్నారు.

'అందరి బాధ్యత'



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కోవెలకుంట్ల, జనవరి 4: రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ పేర్కొన్నారు. కళాశాల దత్తత గ్రామమైన సౌదరదిన్నెలో విద్యార్థులు జన్మభూమి- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఓడీఎఫ్ గ్రామంగా తీర్చిదిద్దాలని శశికళ సూచించారు. కార్యక్రమంలో సర్పంచు వెంకట రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శివారెడ్డి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

చంద్రన్న సంక్రాంతి కిట్ల పంపిణీ



కిట్లు అందుకుంటున్న లబ్ధిదారులు

అవుకు, జనవరి 4: మండలంలో రేషన్‌కార్డుదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేస్తున్నట్లు తహసీల్దారు సంజీవయ్య గురువారం తెలిపారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో 16,392 మంది రేషన్‌కార్డులు ఉన్నాయన్నారు. వీరందరికి ప్రభుత్వం సంక్రాంతి కానుకగా చౌకదుకాణాల ద్వారా కిలో గోధుమపిండి, అర కిలో కందిబేడలు, శనగపప్పు, బెల్లం, పామాయిల్ 500 ఎంఎల్, నెయ్యి 100 గ్రాములు అందిస్తున్నట్లు తెలిపారు. వేలిముద్రలు పడని వారు ఐరీస్ ద్వారా చంద్రన్న కానుకలను పొందవచ్చునన్నారు.

వారు సూర్య చంద్రులు: ఎమ్మెల్యే



బుడ్డా వెంగళరెడ్డి ప్రతిమ



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహం

కోవెలకుంట్ల, జనవరి 3: ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, బుడ్డా వెంగళరెడ్డి సూర్య, చంద్రుల్లాంటి వారని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి కొనియాడారు. గురువారం పట్టణ శివారు కుందూ నది వంతెన సమీపంలో నరసింహారెడ్డిని ఉరి తీసిన ప్రదేశానికి సమీపంలో వారి విగ్రహాల ఏర్పాటుకు గురువారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22న నరసింహారెడ్డి వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఆవిష్కరిస్తామన్నారు. విగ్రహాల ఏర్పాటుకు 20 సెంట్ల స్థలం ఇచ్చిన భీమునిపాడు మునిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కుందూ పోరాట సమితి కన్వీనర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి సీతారామరాజు, భగత్‌సింగ్ కంటే ముందే ఆంగ్లేయులపై నరసింహారెడ్డి పోరాడారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కర్రా హర్షవర్దన్ రెడ్డి, రూపనగుడి నరసింహారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ నాగేశ్వర రెడ్డి, ఎంపీపీ చెన్నకృష్ణమ్మ, రామసుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిలేటి, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మురళి, ఉపాధ్యక్షుడు డాబా రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర రైతు ప్రధాన కార్యదర్శి రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బీసీ

'ముగ్గులు, ఆటల పోటీలు'

బనగానపల్లె, జనవరి 4: పట్టణంలోని ఉన్నతపాఠశాల మైదానంలో 7వ తేదీ టీడీపీ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, ఆటలు, మెహందీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి భార్య ఇందిరమ్మ తెలిపారు. మహిళలు, బాలికలు, ఉపాధ్యాయినులకు ఈ పోటీలు నిర్వహిన్నామని, ముగ్గుల పోటీలో పాల్గొనే వారు మార్కెట్‌యార్డు ఛైర్మన్ నాగరాజుయాదవ్‌ను (99898 82529), మెహందీ పోటీలో పాల్గొనే వారు వెల్‌కం ఫొటో స్టూడియో అల్తాఫ్‌ను (9885477669), పోటీల్లో పాల్గొనే ఉపాధ్యాయినులు ఉపాధ్యాయిని కృష్ణవేణి (8985127032) వద్ద పేర్లు నమోదు చేయించాలని కోరారు.

'మహాసభను జయప్రదం చేయండి'

బనగానపల్లె, జనవరి 4: బనగానపల్లె 12వ తేదీ నిర్వహించే పట్టణ, మండల మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ పట్టణ ఇన్‌చార్జి సుంకయ్య, కార్యదర్శి సుబ్బారెడ్డి, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి బాలకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ కొలిమిగుండ్లలో సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, దాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకుడు సంజీవుడు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఓబయ్య, చిరువ్యాపారుల సంఘం నాయకులు హబీబుల్లా, కాశీం, మహ్మద్, శివనాయక్ పాల్గొన్నారు.

విజేత భానుముక్కల ఎద్దులు

సంజామల, జనవరి 4: మండలంలోని ఆల్వకొండలో దస్తగిరి స్వామి ఉరుసులో భాగంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి రాతిదూలం లాగుడు పోటీల్లో సంజామల మండలం ఆల్వకొండకు చెందిన విష్ణుశేఖరరెడ్డి ఎద్దులు ప్రథమ స్థానంలో, బనగానపల్లె మండలం భానుముక్కల గ్రామం రాజేశ్వరమ్మ ఎద్దులు ద్వితీయ స్థానంలో, ఉయ్యాలవాడ మండలం అల్లూరు గ్రామం ప్రతాప్‌రెడ్డి ఎద్దులు తృతీయ స్థానంలో, రుద్రవరం గ్రామానికి చెందిన నర్సయ్య ఎద్దులు నాలుగో స్థానంలో, కడప జిల్లా జమ్మలమడుగు మండలం చిన్నకొమెర్లకు చెందిన జయరామిరెడ్డి ఎద్దులు ఐదో స్థానంలో, అవుకు మండలం కోనాపురానికి చెందిన బొజ్జన్న ఎద్దులు ఆరో స్థానంలో, దొర్నిపాడు మండలం అర్జునాపురం గ్రామానికి చెం దిన వెంకటరామిరెడ్డి ఎద్దులు ఏడో స్థానంలో, అనంతపురం జిల్లా పుట్లూరు మండలం రామలింగారెడ్డిపురం గ్రామానికి చెందిన ఉమేష్ చౌదరి ఎద్దులు 8వ స్థానంలో నిలిచాయి. ప్రథమ విజేతకు టీడీపీ మండల కన్వీనర్ మద్దిలేటి రూ.25వేలు, మిగతా విజేతలకు వరుసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.8 వేలు, రూ.5వేలు, రూ.3వేలు, రూ.2వేలు అందజేశారు.

చంద్రన్న బీమా పేదలకు వరం



రామతులశమ్మకు నగదును అందజేస్తున్న బీమా మిత్ర రోషిణి

అవుకు, జనవరి 4: చంద్రన్న బీమా పేదలకు వరంలాంటిదని ఐకేపీ సీసీ నాగరాజు గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శింగనపల్లె గ్రామానికి చెందిన గౌరుగారి రామిరెడ్డి గత నెల 23వ తేదీన మోటారుసైకిల్‌పై అవుకుకు వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయన చంద్రన్న బీమాదారుడు కావడంతో భార్య రామతులశమ్మకు తక్షణ ఆర్థికసాయంగా రూ.5వేలు అందజేశామని, మిగతా రూ.4.95 లక్షలను త్వరలో అందచేస్తామన్నారు. కార్యక్రమంలో బీమా మిత్ర రోషిణి, గ్రామ టీడీపీ నాయకులు ఎల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, శివారెడ్డి, రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా దస్తగిరి స్వామి ఉరుసు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

సంజామల, జనవరి 4: మండలంలోని ఆల్వకొండ గ్రామంలో 3వ తేదీ నుంచి ప్రారంభమైన దస్తగిరి స్వామి ఉరుసు వేడుకలు గురువారం వైభవంగా ముగిశాయి. 3న గంధం, 4న ఉరుసు నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజామున వరకు గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఉరుసులో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఎద్దుల రాతిదూలం లాగు పోటీలను బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. పోటీలను తిలకించేందుకు అవుకు, సంజామల, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల మండలాల నుంచి భారీగా రైతులు తరలివచ్చారు.

'వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'

బనగానపల్లె, జనవరి 4: అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని హెచ్‌ఎం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, నందవరం ఎస్సీ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహులు, కాశిరెడ్డి, నారాయణ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

నేడు వేములపాడుకు ఎమ్మెల్యే బీసీ

అవుకు, జనవరి 4: మండలంలోని వేములపాడు గ్రామంలో శుక్రవారం నిర్వహిస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి హాజరవుతున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు రామిరెడ్డి గురువారం తెలిపారు. గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించే సీసీ రోడ్లకు భూమి పూజ నిర్వహిస్తారన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షిస్తారని తెలిపారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే బీసీ


గ్రామ సభలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బీసీ

బనగానపల్లె, జనవరి 4: ప్రజా సమస్యల పరిష్కారమే టీడీపీ ధ్యేయమని ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాతపాడులో ఆయన మాట్లాడారు. రూ.2 కోట్లతో నిర్మించిన పాతపాడు, యాగంటిపల్లె డబుల్‌రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పాతపాడు, మజరా గ్రామాల్లో వందశాతం సీసీ రోడ్ల పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు నూకరాజు, ఎంపీడీవో వెంకటరెడ్డి, మండల ఇంజనీర్ నాగశ్రీనివాసులు, ఎంపీటీసీ హుస్సేని పాల్గొన్నారు.

బనగానపల్లె మండలంలో..


మీరాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బనగానపల్లె రూరల్, జనవరి 4: పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు వర్తింపజేస్తామని స్పెషల్ ఆఫీసర్ సోమశేఖర రెడ్డి, ఎంపీడీవో వెంకటరెడ్డి, తహసీల్దారు నూకరాజు పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో ఆధ్వర్యంలో యాగంటిపల్లె, మీరాపురం గ్రామాల్లో, తహసీల్దారు ఆధ్వర్యంలో పాతపాడులో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. డాక్టర్ సుబ్బయ్య ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ చేశారు. ఇళ్ల,పింఛన్లు, గృహాలు, రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలకు ఆయా గ్రామాల్లో మొత్తం 331 దరఖాస్తులు వచ్చాయి. మీరాపురంలో మరుగుదొడ్ల నిర్మాణంపై మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు, ఎంఈవో స్వరూప, పశువైద్యాధికారి బ్రహ్మానందరెడ్డి, ఏఈవో నరసింహులు పాల్గొన్నారు.

బేతంచెర్ల మండలంలో..


గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి

బేతంచెర్ల, జనవరి 4: మండల పరిధిలోని హెచ్‌కొట్టాల, రహీమాన్‌పురం గ్రామాల్లో జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. హెచ్ కొట్టాలలో ఎమ్మెల్సీ శమంతకమణి మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం పేదలకు వరంలాంటిదన్నారు. గామాన్ని అభివృద్ధి చేసిన సర్పంచు జయలక్ష్మి, భర్త రఘుకులోత్తమరావు అభినందించారు. ప్రజలు గ్రామాలను మలవిసర్జన రహిత గ్రా మాలుగా తీర్చిద్దాలని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం 18 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ పత్రాలు, రైతు రథం కింద మంజూరైన ట్రాక్టర్లను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దారు దేవసహాయం, బేతంచెర్ల సీఐ కంబగిరి రాముడు, టీడీపీ మండల కన్వీనర్ అశోక్‌కుమార్; జడ్పీటీసీ పద్మావతి, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి వినతి

పెండింగ్ వేతనాలను చెల్లించి బీమా సౌకర్యం కల్పించాలంటూ జన్మభూమి ఎమ్మెల్సీ శమంతకమణి, నోడల్ అధికారి వెంటరమణలకు ఆశావర్కర్ల డివిజన్ కన్వీనర్ వెంకటలక్ష్మి, కార్యకర్తలు వినతిపత్రాన్ని అందచేశారు. హెచ్ కొట్టాల గ్రామంలో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి హాజరైన శమంతకమణికి సమస్యలను వివరించారు.

అవుకు మండలంలో..

అవుకు, జనవరి 4: తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బనగానపల్లె ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మంగంపేట గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో రూ.7.60 లక్షలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల అదనపు గది, రూ.24 లక్షలతో నిర్మించిన తాగునీటి పైపులైన్, ఓవర్‌హెడ్ ట్యాంకును ప్రారంభించారు. మత్రికుంట తాండలో కేవలం 400 మంది జనాభా ఉన్నా ఓవర్‌హెడ్ ట్యాంకు , పైపులైన్ నిర్మాణం కోసం రూ.27 లక్షలు మంజూరు చేశామని, త్వరలో రూ.40లక్షలతో సీసీ రోడ్ల వేయిస్తామన్నారు. మంగంపేట ఎస్సీ కాలనీకి ప్రత్యేక పైపులైన్ వేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. జడ్పీ ఉన్నత పాఠశాలకు జిరాక్స్ మిషన్ కావాలని ఉపాధ్యాయులు కోరగా వెంటనే రూ.12వేలు మంజూరు చేశారు. పింఛన్ల కోసం 1, గృహాల కోసం 2, రేషన్‌కార్డుల కోసం 4, భూమి సర్వే కోసం 1 దరఖాస్తు వచ్చాయి. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ విశ్వనాథ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పద్మజ, ఎంపీడీవో వెంకటేశ్వర రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు సుభద్ర, ఈవోపీఆర్డీ వెంకటరంగ నాయక్, పంచాయతీ రాజ్ ఏఈ మహబూబ్ బాషా, వ్యవసాయాధికారి శ్రీకృష్ణ, బనగానపల్లె మార్కెట్‌యార్డు చైర్మన్ నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.


ఓవర్‌హెడ్ ట్యాంకు శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీసీ

కోవెలకుంట్ల మండలంలో..

కోవెలకుంట్ల, జనవరి 4: అర్హులందరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని మండల స్పెషల్ ఆఫీసర్ కొండారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పెద్దకొప్పెర్ల, చిన్నకప్పెర్ల గ్రామాల్లో జన్మభూమి- మాఊరు గ్రామసభలు నిర్వహించారు. పెద్దకొప్పెర్లలో 7, చిన్నకొప్పెర్లలో 2 రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. నూతన కార్డులకు చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. రేషన్‌కార్డులు, పింఛన్లు, ఎన్టీఆర్ గృహాలు, మరుగుదొడ్లకు దరఖాస్తులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రమాదేవి, సర్పంచు రాజేశ్వరీ, అన్ని శాఖలాధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి కొండారెడ్డి

కొలిమిగుండ్ల మండలంలో..


సంక్రాంతి కిట్టును పంపిణీ చేస్తున్న నోడల్ ఆఫీసర్ పుల్లయ్య

కొలిమిగుండ్ల, జనవరి 4: మండలంలోని చింతలాయిపల్లె గ్రామంలో ఎంపీడీవో శోభారాణి, అంకిరెడ్డిపల్లె గ్రామంలో తహసీల్దారు ఆంజనేయులు గురువారం గ్రామసభలు నిర్వహించారు. అంకిరెడ్డిపల్లె సభకు నోడల్ ఆఫీసర్ పుల్లయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నపిల్లలకు అన్నప్రాసన చేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాల మంజూరు పత్రాలు, లబ్ధిదారులకు రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి నంద్యాల రామేశ్వర రెడ్డి, ఎంపీటీసీ చెన్నమ్మ, డిప్యూటీ తహసీల్దారు ఫకూర్‌అహ్మద్, ఈవోఆర్డీ విజయరాజు, ఏఎస్‌వో భాస్కర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ వాసుదేవరెడ్డి, ఆర్ఐ శివరామారావు పాల్గొన్నారు.

నేడు పెట్నికోట, గొర్విమానుపల్లె గ్రామాల్లో జన్మభూమి

కొలిమిగుండ్ల, జనవరి 4: మండల పరిధిలోని పెట్నికోట, గొర్విమానుపల్లె గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శోభారాణి, తహసీల్దారు ఆంజనేయులు తెలిపారు. ప్రజలు, ఆయా శాఖలాధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

బనగానపల్లె, జనవరి 4: పట్టణంలోని భవిత కార్యాలయంలో లూయీ బ్రెయిలీ జయంతిని కోఆర్డినేటర్ శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అంధులకు ప్రత్యేక లిపిని కనిపెట్టిన గొప్ప వ్యక్తి బ్రెయిలీ అని కొనియాడారు. కార్యక్రమంలో అంధ విద్యార్థులు పాల్గొన్నారు.


బ్రెయిలీకి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

మట్కా బీటర్ల అరెస్టు
రూ.4,850 స్వాధీనం

బేతంచెర్ల, జనవరి 4: మండల పరిధిలోని ఆర్‌ఎస్ రంగాపురం గ్రామంలోని మద్దిలేటి స్వామి ముఖద్వారం సమీపంలో మట్కా రాస్తున్న ముగ్గురు మట్కా బీటర్లను అరెస్టు చేసి వారి నుంచి రూ.4,850 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జీఎండీ బాషా గురువారం తెలిపారు. మట్కా రాస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ సిబ్బందితో దాడులు చేయగా రంగాపురానికి చెందిన అరిగెల రాంకుమార్, పఠాన్‌బాషా, ఆర్ బుక్కాపురానికి చెందిన నాగేశ్వర రావును అదుపులోకి తీసుకున్నామన్నారు. మట్కా చీటీలు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేశామని తెలిపారు.

'మరుగుదొడ్లు నిర్మించుకోవాలి'



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ యాజమాన్య సిబ్బంది

బనగానపల్లె, జనవరి 4 : అందరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ యాజమాన్య సిబ్బంది గురువారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. బీసీ గుర్రెడ్డి కాంప్లెక్స్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆస్థానం, ఖాజివాడ, విద్యాధికారి కార్యాలయం మీదుగా పంచమపేట వరకు సాగింది. కార్యక్రమంలో ప్రైవేటు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, సెక్రటరీ హరికృష్ణారెడ్డి, ట్రెజరర్ కమల్‌తేజారెడ్డి, కేసర్లింగ్, ప్రసాద్,కొండారెడ్డి, తిమ్మారెడ్డి, సయ్యద్ గౌడ్, అబ్బాస్ హుస్సేన్, బేగ్, జిలానీ, రమణ, శ్రీనివాసులు, శివుడు యాదవ్ పాల్గొన్నారు.

'బీజేపీని బలోపేతం చేస్తాం'


మాట్లాడుతూ కపిలేశ్వరయ్య

కోవెలకుంట్ల, జనవరి 4: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర ఉపఅధ్యక్షుడు కపిలేశ్వరయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని నరసింహారెడ్డి స్మారక కమిటీ హాల్‌లో రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ లింగన్న అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్ని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరసింహారావు, న్యాయవాది వెంకటకుళ్లాయి, కోవెలకుంట్ల, సంజామల మండలాల అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, వెంకటకృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, అధికసంఖ్యలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక

క్రిష్ణగిరి, జనవరి 4: మండలంలోని పోతుగల్లు గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు గురువారం మాజీ జడ్పీటీసీ సభ్యుడు కేఈ జయన్న సమక్షంలో టీడీపీలో చేరారు. గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వీరాంజనేయులు, రంగన్న, వెంకటేష్, రామచంద్ర, మాదులు, రంగన్న తోపాటు మరో 60మంది కార్యకర్తలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కేఈ జయన్న మాట్లాడారు.



సంతృప్తికరమైన పాలనే లక్ష్యం

▸ జన్మభూమిలో ఎమ్మెల్సీ శమంతకమణి

డోన్, జనవరి 4: ప్రజలకు సంతృప్తికరమైన పాలన అందించడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ శమంతకమణి అన్నారు. గురువారం పట్టణంలోని 4, 5వవార్డులలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శమంతకమణి మాట్లాడుతూ చంద్రబాబు ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడుతున్నారన్నారు. మహిళలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగుల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కోట్రికె గాయత్రిదేవి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా డోన్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, కౌన్సిలర్లు కోట్రికె ఫణిరాజ్, భారతి, జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు సీఎం శ్రీనివాసులు, విజయభట్టు, సతీష్ పాల్గొన్నారు.





సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శమంతకమణి, జలదుర్గంలో చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

దేశానికి ఆదర్శం చంద్రన్న బీమా పథకం: ఎంపీపీ

డోన్(రూరల్), జనవరి 4: సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకం దేశానికే ఆదర్శమని డోన్ ఎంపీపీ టీఈ లక్ష్మీదేవి అన్నారు. గురువారం మండలంలోని గోసానిపల్లె, కొచ్చెర్వు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టీఈ లక్ష్మీదేవి మాట్లాడుతూ సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. కొచ్చెర్వులో జరిగిన గ్రామ సభలో చెరువులకు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కల్లూరి వెంకటేష్, ధనలక్ష్మీనాయక్ ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. గోసానిపల్లెలో జరిగిన గ్రామ సభలో సహజ మరణం చెందిన శ్రీనివాసులు భార్య దేవికి చంద్రన్న బీమా కింద రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో క్యాథరిన్, తహసీల్దార్ మునిక్రిష్ణయ్య, నోడల్ ఆఫీసర్ రాఘవరెడ్డి, ఏఈ నారాయణ, వ్యవసాయాధికారి బాలవర్ధిరాజు, ఈవోఆర్డీ మణిమంజరి, కొచ్చెర్వు సర్పంచ్ భారతిలక్ష్మీదేవి, గోసానిపల్లె సర్పంచ్ శ్రీరాములు, ఆర్ఐ రవికుమార్, కొచ్చెర్వు అంజి, అశోక్ పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ ఫలాలు : కేఈ జయన్న

క్రిష్ణగిరి, జనవరి 4: ప్రతి పేద వాడికి సంక్షేమ ఫలాలు అందేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న అన్నారు. గురువారం మండలంలోని లక్కసాగరం, చుంచు ఎర్రగుడి గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేఈ జయన్న మాట్లాడుతూ పందిర్లపల్లెలో తాగునీటి ట్యాంక్‌ను నిర్మించామన్నారు. చుంచు ఎర్రగుడి గ్రామంలో రూ.80 లక్షలతో సీసీరోడ్లు నిర్మించామన్నారు. ప్రమాదంలో మృతిచెందిన కుటుంబానికి రూ.4.95లక్షల చంద్రన్న బీమా సొమ్మును అందజేశారు. కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్క్రీనింగ్ కమిటీ మండల సభ్యుడు ఆలంకొండ నబిసాహెబ్, సర్పంచ్ రామాంజనేయులు, వాటర్‌షెడ్ శేఖర్‌గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసులుగౌడ్, రంగస్వామి, రామక్రిష్ణ, నోడల్ ఆఫీసర్ రఘునాథరెడ్డి, ఎంపీడీవో మురళీమోహనమూర్తి, తహసీల్దార్ రామసుబ్బయ్య పాల్గొన్నారు.

'పేదల జీవితాల్లో ఆనందం చూడాలి'

ప్యాపిలి, జనవరి 4: పేదల జీవితాల్లో ఆనందం చూడాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయమని జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఊటకొండ, జలదుర్గం, మాధవరం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావుయాదవ్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. చంద్రన్న బీమా పథకం పేదలకు వరం లాంటిదన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ ఉమామహేశ్వరి, తహసీల్దార్ గోవిందసిం గ్, మాజీ ఎంపీపీలు ఆర్ఈ రాఘవేంద్ర, టి.శ్రీనివాసులు, ఆర్ఈ నాగరాజు, వీ ఆర్వో మల్లారెడ్డి, సుధాకర్, సర్పంచ్‌లు రాజశేఖర్‌రెడ్డి, సరోజమ్మ, రమణగౌడ్, ఎం పీటీసీ శివ, నబిరసూల్, మాధవరంస్వామి, నాగరాజు, మద్దయ్య, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

'జన్మభూమి-మాఊరు'తో ప్రజలకు ఎంతో మేలు'

వెల్దుర్తి, జనవరి 4: జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని అబ్జార్వర్ యశోధబాయి అన్నారు. గురువారం మండలంలోని బోయినపల్లి, నర్సాపురం, సర్పరాజాపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా ప్రజలకు వద్దకే అధికారులు వచ్చి వారి సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఎంపీపీ శైలజా సుబ్బారాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలు అర్హులందరికీ అందజేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నోడల్ ఆఫీసర్ జుబేదాబేగం, ఎంపీడీవో అబ్దుల్‌వహీద్, తహసీల్దార్ రామాంజులునాయక్, బోయినపల్లి కాంతారెడ్డి, టీడీపీ నాయకులు సుబ్బరాయుడు, నర్సాపురం రాజేశ్వరరెడ్డి, రాముడు, వైస్ ఎంపీపీ సావిత్రిమ్మ పాల్గొన్నారు.

మూగబోయిన 'జన్మభూమి'

ప్యాపిలి, జనవరి 4: మండలంలోని ఊటకొండ గ్రామంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమం సభ మూగబోయింది. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. అయితే సభలో కనీసం మైకు కూడా లేకపోవడం విచారకరం. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రసంగాలు ఏ మాత్రం ప్రజలకు వినపడని దుస్థితి. దీంతో ప్రజలు ఏం మాట్లాడుతున్నారో సభ గందరగోళంగా మారింది. ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున జన్మభూమిని నిర్వహిస్తుంటే కనీసం మైకు కూడా ఏర్పాటు చేయకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు తూ.తూ మంత్రంగా సభల నిర్వహించి వెళ్లిపోతున్నారంటూ గ్రామస్థులు విమర్శిస్తున్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న అధికారులు

సాయిబాబా ఆలయానికి రూ.50వేల విరాళం



సాయికమిటీ సభ్యులకు చెక్కు అందజేస్తున్న పురుషోత్తం

డోన్, జనవరి 4: పట్టణంలోని హైవే పక్కన నిర్మిస్తున్న సాయిబాబా ఆలయానికి రిటైర్డ్ హిందీ పండిట్ పురుషోత్తం రూ.50వేలు విరాళం ప్రకటించారు. గురువారం పట్టణంలోని తన ఇంట్లో సాయికమిటీ ప్రధాన కార్యదర్శి భాష్యం రమణగౌడ్, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి, సీఎం. శ్రీనివాసులు, విజయభట్టులకు ఆయన చెక్కు ను అందజేశారు. కార్యక్రమంలో సాయి కమిటీ సభ్యులు కొండా సురేష్, లింగయ్య, ఆలా రామక్రిష్ణ, శ్రీరాములు పాల్గొన్నారు.

అంధుల ఆరాధ్యుడు లూయి బ్రెయిలీ

డోన్(రూరల్), జనవరి 4: అంధుల ఆరాధ్యుడు లూయి బ్రెయిలీ అని డోన్ సమగ్ర వినియోగదారుల సంక్షేమ సంస్థ అధ్యక్షుడు రామక్రిష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని అంధుల కాలనీలో లూయి బ్రెయిలీ 204వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధుల కోసం ఓ లిపిని కనిపెట్టడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో హరీష్, శ్రీను, కాశీ పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్య

డోన్, జనవరి 4: పట్టణంలోని సుందర్ సింగ్ కాలనీలో నివాసముంటున్న వెంకటస్వామి అనే విద్యార్థి (15) గురువారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌కేపీ ఉన్నత పాఠశాలలో వెంకటస్వామి పదో తరగతి చదువుతున్నాడు. పాఠశాలకు వెళ్లి వచ్చిన తర్వాత ఇంటిలో ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విద్యార్థి తల్లిదండ్రులు ఈశ్వరయ్య, లక్ష్మిదేవీ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది.

బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా చెంబు శవయాత్ర



చెంబు శవయాత్రను నిర్వహిస్తున్న విద్యార్థులు

డోన్(రూరల్), జనవరి 4: మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా విద్యార్థులతో చెంబు శవయాత్రను చేపట్టారు. అలాగే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా అబ్బిరెడ్డిపల్లె గ్రా మంలో వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ లక్ష్మీనారాయణ, వీఆర్వో రామక్రిష్ణారెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షుడు గోవిందు, ఉపాధి హామీ పథకం సీనియర్ మేటీ పాల్గొన్నారు.

'ఉత్పత్తిదారుల సంఘాలతో రైతులకు ప్రయోజనం'

క్రిష్ణగిరి, జనవరి 4: రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో రైతులకు మేలు జరుగుతుందని డీపీఎం నాగరాజు, డీపీవో హరిప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని గూడెంపాడు గ్రామంలో రైతుఉత్పత్తిదారుల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతోపాటు పాడి పరిశ్రమ, పశుగ్రాసం క్షేత్రాలు ఏర్పాటు చేసుకోవడంపై ఆసక్తి చూపాలన్నారు. వీటి ఏర్పాటుకు ముందుకు వచ్చే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. గొర్రెలు, పెరటి కోళ్ల పెంపకంతోనూ రైతులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. ఈసమావేశంలో బీఏఐఎఫ్ అధికారి సయ్యద్, పశువైద్యాధికారి ధనుంజయ, ఏరియా కో-ఆర్డినేటర్ నాహర్, రైతు మిత్రలు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు

డోన్, జనవరి 4: డోన్ కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో పనిచేసే ఇద్దరు ఉపాధ్యాయినీలకు ఉత్తమ అవార్డులు లభించాయి. సావిత్రిభాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఇచ్చిన ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలు అవార్డులకు డోన్ కేజీబీవీలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు జ్ఞానప్రసునాంబ, గణితం ఉపాధ్యాయురాలు జి.లక్ష్మిలు ఎంపికయ్యారు. ఆ మేరకు విశాఖపట్నంలోని ఆంధ్రాయూనివర్సిటీలో మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా వారు అవార్డులను అందుకున్నారు.

స్థల దాతకు సన్మానం

డోన్(రూరల్), జనవరి 4: పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ఏర్పాటు కోసం స్థలం ఇచ్చిన దాత ఆర్యవైశ్య సంఘం డోన్ అధ్యక్షుడు కోట్రికె వెంకటేశ్వర్లును గురువారం వినియోగదారుల రక్షణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. సావిత్రిబాయి పూలే జయంతి వారోత్సవాలను పురస్కరించుకొని ఈ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఏఈ నాగరాజు మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం, మాదాసి కురువ సంఘం నాయకులు సోమన్న గౌడ్, మహమ్మద్‌రఫి, వెంకటప్ప పాల్గొన్నారు.



కోట్రికె వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాగరాజు

టీడీపీతో ఒరిగిందేమీ లేదు: వైసీపీ

వెల్దుర్తి, జనవరి 4: టీడీపీ ప్రభుత్వంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని పత్తికొండ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి చెరుకులపాడు కంగాటి శ్రీదేవి అన్నారు. గురువారం సాయంత్రం వెల్దుర్తి పట్టణంలోని మారెమ్మ దేవాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వైసీపీ మండల కన్వీనర్ రవిరెడ్డి, సర్పంచ్ ఆవుల భారతి, పెద్దిరెడ్డి, అగస్టీన్, పట్టణ వైసీపీ కన్వీనర్ వెంకటనాయుడు పాల్గొన్నారు.